ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

24-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 113 పేజీలు: 16 వెల: 6.50

హింసను వీడుతున్న ఈశాన్యం: ప్రధాని మోడీ

రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్

5లో

# అమరావతిని నోటిఫై చేయండి

## కేంద్రాన్ని కోరిన సిఎం చంద్రబాబు

- ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్ జోషి, సిఆర్ పాటిల్‌తో భేటీ
- పునర్విభజన చట్టం హామీలు అమలు చేయాలి
- నిధుల బకాయిలు పూర్తిగా ఇవ్వాలి
- ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు

కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్‌జోషి, సిఆర్ పాటిల్‌తో శుక్రవారం సిఎం చంద్రబాబు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, కేంద్రం నుంచి లభించవలసిన సాయంపై వారితో క్షుణ్ణంగా చర్చించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 2019-24 మధ్య ఎపిలో భారీగా విధ్వంసం జరిగింది. వైకాంగ్రెస్‌పార్టీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్లు పడుతుంది. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నాం. సూర్యఘర్ కింద 35 లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈపథకంకింద ప్రతి నియో >>2

# రూ. 2,065 కోట్లతో ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

## మౌలిక సదుపాయాలతో పాటు 'వాక్ టు వర్క్' విధానం

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓర్వకల్లు,కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లను రూ.2,065 కోట్లతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(నిక్‌డిట్) ఆమోదించింది. సంబందిత సమాచారాన్ని మీడియాకు విడుదల చేసింది.ఓర్వకల్లు నోడ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.1,120.81 కోట్లు,కొప్పర్తిలో రూ.944.30 కోట్లను ఖర్చు చేయనుంది. ప్రాజెక్ట్ మొదటి దశలో సర్వే, డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్,రోడ్లు,డ్రెయిన్లు, కల్వర్టులు,వంతెలను,పార్కులోని పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా పనులు,మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, విద్యుత్ సరఫరా పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. మల్టీ ప్రొడక్ట్ ఇండస్ట్రియల్ క్లస్టర్లుగా నోడ్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పాటు వాక్ టు వర్క్ విధానానికి ప్రాధాన్యం కల్పించేలా నోడ్‌ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనుల నిర్వహణకు గుత్తేదారుల ఎంపిక కోసం ఎపిఐఐసి ఇపిసి విధానంలో టెండర్లు పిలిచింది. బిడ్‌ల దాఖలుకు జూన్ 12 తుది గడువుగా నిర్ధేశించింది. అదే రోజు సాంకేతిక బిడ్‌ల పరిశీలన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. పనులు దక్కించుకున్న గుత్తేదారుకు 30 రోజుల్లో లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్‌వోఏ) అందిస్తామని పేర్కొన్నారు. రెండు నోడ్‌లు అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు,ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది.ఓర్వకల్లు నోడ్ హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్(హెచ్‌బిఐసి)లోభాగంగా కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు దగ్గర సుమారు >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# లారీ, కారు ఢీ: ఆరుగురు దుర్మరణం

## ప్రకాశం జిల్లాలో ఘోర ప్రమాదం

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. మృతులుబాపట్ల మండలం >>2



# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

## ఎఐతో సామాన్యభక్తులకు అందుబాటులోకి

## గూగుల్, టిసిఎస్ సహాకారంపై టిటిడి అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజులు...గంటల తరబడి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి నిరీక్షణ లేకుండా సకాలంలో వీలైనంత త్వరగా భక్తులకు దేవుని వీక్షణభాగ్యం కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తు చేస్తున్నారు.కొండకు వస్తే నాలుగుగంటల్లోనే ఆ దేవుని దర్శనభాగ్యం చేయించాలనే ప్రణాళికలు ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కృత్రిమమేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)సహకారం గూగుల్, టిసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకునేలా అధ్యయనం చేస్తున్నారు. ఇప్పటికే టిటిడి అధికారులు టెండర్లు కూడా ఆహ్వానించింది. తిరుమలలో భక్తులు వేచివుండే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్ల వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ సేవలకోసం ప్రతి భక్తుడికి >>2

# కొవిడ్‌పై ఆందోళన వద్దు

## జాగ్రత్తలు అవసరం: మంత్రి సత్యకుమార్ యాదవ్




శుక్రవారం కొవిడ్ వ్యాప్తిపై సమీక్ష జరుపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తరుణ వ్యాధులను నియంత్రించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి అధికారుల్ని ఆదేశించారు. కొవిడ్ సంక్రమణలు,తరుణ వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సమీక్షను ఆయన శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు, కొన్ని చోట్ల వెల్లడవుతున్న దృష్ట్యా ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం డ్రోన్లు, మస్కటీర్ వంటి యాప్‌లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలి తాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యా నించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనా లను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

సమిష్టి పోరాటం అవసరం అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు.

గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు. >>2

### కడపలో కరోనా పాజిటివ్ కేసు

**కడప, మే 23:** దేశవ్యాప్తంగా కరోనా వ్యాప్తి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ కోవలోనే నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి తీవ్ర జ్వరంతో కడప రిమ్స్‌లో చేరారు. ఆయనకు కరోనా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు.

# కొడాలి నానిపై త్వరలో లుకవుట్ నోటీసులు?

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి,వైఎస్సార్సీ నేత కొడాలి నానిపై త్వరలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యే అవకాశముంది. నాని అక్రమాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తప్పుడు చిరునామాతో పాస్‌పోర్టు సృష్టించి విదేశాలకు వెళ్లే అవకాశమున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సిఐడి అదనపు డిఐజి కృష్ణా జిల్లా ఎస్‌పీ ఆర్.గంగాధరరావు లేఖ రాశారు. దీంతో ఈ అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నారు. తెలంగాణ చిరునామాతో కొడాలి నాని పాస్‌పోర్టు సృష్టించుకొని విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు గుర్తించి >>2

# 2 రోజుల పోలీసు కస్టడీకి వల్లభనేని

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఇళ్ళ పట్టాల కేసులో వైకాపా నేత గన్నవరం మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీని రెండు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిమిత్తం వంశీని ఏడు రోజులు కస్టడీకివ్వాలని హనుమాన్‌జంక్షన్ పోలీసులు ఈ నెల 19న పిటీషన దాఖలు చేశారు. దీనిపై నూజివీడు సెకండ్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 20న వాదనలు వినిపించారు. తుది విచారణ అనంతరం వంశీని రెండు రోజులు కస్టడీకిస్తూ, న్యాయాధికారి శ్రావణి గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్ర,శనివారాల్లో పోలీసులు ఆయన్ను విచారించను >>2

# ఆర్డిటిపై కేంద్రంలో కదలిక

## కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఎ కింద దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం ఆదేశం, రంగంలోకి దిగిన మంత్రి నారాలోకేష్

## కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎంపిల బృందం భేటీ



**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో :** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్ఏ) కింద విదేశీ నిధులు వచ్చేందుకు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్య అధికారులు ఆదేశించడం, ఆమేరకు ఆర్డిటి తాజాగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపోయినట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. టిడిపి రాష్ట్ర యువనేత, మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో ఆర్డిటిపై కేంద్ర స్థాయిలో కదలిక వచ్చినట్లు సమాచారం. తాజాపరిణామాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆర్డిటి వర్గాలు భావిస్తున్నాయి. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు ఆగిపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్పందించి రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఎంపిల బృందానికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అందులో భాగంగా రాష్ట్రంలో ముఖ్య హోదాల్లో ఉన్న ఎంపిల బృందం మంత్రి నారాలోకేష్ చొరవ మేరకు ఢిల్లీకి వెళ్లి ఎఫ్‌సిఆర్ఏ ఉన్నతాధికారులతో సమావేశమై ఆర్డిటి చేస్తున్న ఎన్నో ఏళ్లుగా చేస్తున్న సేవ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సందేహాలను నివృత్తి చేసినట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా ఢిల్లీలోని ఎఫ్‌సిఆర్ఏ ఉన్నతాధికారులు కూలంకుశంగా చర్చించిన తర్వాత పాత యాక్టును కొనసాగించడం వీలుకాదని, కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిల బృందానికి చెప్పడంతో ఆర్డిటి తగు రీతిలో స్పందించినట్లు సమాచారం. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ నేతృత్వంలో సంబంధిత ఆర్డిటి డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సమావేశమై ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చే విధంగా సంబంధిత నిబంధనల ప్రకారం తాజాగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు వచ్చేందుకు కొత్త దరఖాస్తుకు అనుమతించేందుకు రాష్ట్రంలోని చంద్రబాబు సర్కార్ గట్టి ప్రయత్నం చేయడం, ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ >>2



# దేశవ్యాప్తంగా 50 కొత్త ఎయిర్‌పోర్టులు

## వచ్చే ఐదేళ్లలో నిర్మిస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహననాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలో జరిగిన పార్లమెంట్ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత చిన్న వయస్సులో కేంద్ర మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారు. నేను ఎలా పనిచేస్తున్నానని ప్రధాని మోడీ తూకం వేస్తుంటే.. రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తూకం వేస్తున్నారు. అందుకే ఐదేళ్ళలో 50 విమానాశ్రయాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే కొన్ని ప్రారంభం కాగా,మరికొన్నింటికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

రాష్ట్రంలో శ్రీకాకుళం, నెల్లూరు, కుప్పం, అమరావతిల్లో విమానాశ్రయాలను త్వరలో ప్రారంభిస్తాం. వీటితో పాటు మరో మూడు చోట్ల ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నాం. అమరావతికి రూ.48 వేల కోట్లు,పోలవరానికి రూ.12 వేల కోట్లు,విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,500 కోట్లు తెచ్చుకోగలిగాం. రైల్వే జోన్‌కు శంకు >>2

# మరో ఐదుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

- గడ్చిరోలిలో నలుగురు, సుక్మాజిల్లాలో ఒకరు
- మూడు రోజుల్లో 32 మంది హతం

**చర్ల, మే 23 ( ప్రభాతవార్త ):** టార్గెట్ 2026 మార్చి 31 ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రదాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి.తాజా గా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పులలో ఒక మావోయిస్టు ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు.

మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆద్వర్యంలో సి 60కు >>2

# సజ్జల భార్గవ రెడ్డికి 'సుప్రీం'లో చుక్కెదురు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్థు బెయిలు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుండి 2వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఆ లోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సజ్జల భార్గవరెడ్డిపై జస్టిస్ పంకజ్ మిత్తల్,జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా?ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే.ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిలు వస్తుందనుకోవద్దు.అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ ఇష్టారీతిన వ్యవహరిస్తారు అని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

**రాజ్ కెసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

ఎపి మద్యం కుంభకోణం కేసులో రాజ్ కెసిరెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ >>2




శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# అంతరిక్ష రంగంలో ముందుకు..

## కేంద్ర మంత్రులు, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, సిఆర్ పాటిల్, ప్రహ్లాద్ జ్యోషితో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం చంద్రబాబు శుక్రవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్‌రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సిఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలికసదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్స హించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించ దానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశరక్షణ,ఉగ్రవాద శక్తుల అణచివేత తదితరంశాల్లో ఎపి కేంద్రానికి పరిపూర్ణ మద్దతును ఇస్తుందని తెలిపారు.

**నిర్మలా సీతారామన్‌తో..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు ఢిల్లీ బేటీ అయ్యారు. రాష్ట్రానికి కేంద్రబడ్జెట్‌లోను,విడిగా కేటాయించిన నిధుల విడుదల తదితరంశాపై సిఎం ఆమె చర్చించారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఆరంభమయ్యాయని,ఈ దిశలో రాష్ట్రానికి కేటాయించిన నిధుల సకాలంలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.రూ.30వేల కోట్ల మేరకు వివిధ రూపాల్లో రాష్ట్రానికి ఇచ్చే దిశలో కేంద్రపరంగా అందుతున్న సహకారం పట్ల చంద్రబాబు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ పురోగతి,ఆ ప్రాజెక్ట్ లింక్ ప్రాజెక్టు బనకచర్లకు సహకరించాలని కోరారు.

**జితేంద్రసింగ్‌తో..**

అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఇవ్వాలని సిఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌ను కోరారు.ఈ మేరకు ఆయనకు ఒక సమగ్ర ప్రతిపాదనను సిఎం సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు.

**'పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించండి'**

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను ఢిల్లీలో సిఎం చంద్రబాబు కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన రాష్ట్రమంతటా సాగు,మంచినీటి సమస్య ఉండదని తెలిపారు.గోదావరి వరద నీటిని ఎపిలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యమన్నారు.

# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

>> శాశ్వత ఐడి కేటాయించనున్నారు. దేవదేవుని దర్శనాలకోసం టిటిడి ప్రస్తుతం రోజువారీగా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో, సిఫార్సులేఖల ద్వారా, ప్రత్యేక దర్శనాలు ఇలా 70వేలవరకు భక్తులకు జారీచేస్తున్నారు. ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు వచ్చినా క్యూకాంప్లెక్స్‌ల వెలుపల అదనపు క్యూలైన్లలోగానీ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో కిలోమీటర్లు, గంటలు తరబడి నిరీక్షణకు చెక్‌ఫెట్టనున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించాలని నిర్ణయించారు.

**భక్తుల ఆధార్, ముఖగుర్తింపుతో టోకెన్:**

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తుండటం, తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి.ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 450మంది భక్తులు. వచ్చిన వారిలో గంటకు 4,700మంది వరకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నా రోజులో సరాసరి 80వేలమందికి మించి దర్శనభాగ్యమ్ కల్పించలేకపోతున్నారు. దర్శనాల్లో గంటలతరబడి నిరీక్షణకు చెక్‌పెట్టాలనేది టిటిడి అధికారుల ఆలోచన. ఇందుకోసం ప్రయోగాత్మకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనానికి తిరుమలకు చేరుకున్న భక్తులకు వారి ఆధార్‌కార్డు నంబర్, ముఖగుర్తింపు ఆధారంగా చేసుకుని టోకెన్ జారీచేయనున్నారు. ఇందులో భక్తులకు దర్శనసమయం కేటాయించబడుతుంది. టోకెన్ పొందిన భక్తులు వారికి కేటాయించిన సమయానికి వైకుంఠమ్ క్యూలైన్లోకి ప్రవేశిస్తే అక్కడ కూడా భక్తుల ముఖగుర్తింపు స్కాన్‌చేసి ఆ తరువాత దర్శనానికి అనుమతినిస్తారు. అక్కడ ప్రవేశించిన భక్తుడు గంట,గంటన్నర సమయంలోనే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవం ఏడుకొండలవాడిని సంతోషంగా దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చే అవకాశం త్వరలోనే కలగనుంది.

# మావోయిస్టులు ఎన్‌కౌంటర్

>> చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమేటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

# ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

>> 9,305 ఎకరాల్లో అభివృద్ధి చేసేలా ప్రతిపాదించారు. మొత్తంగా 8 ప్రాంతాల్లో నోడ్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కొప్పర్తినోడ్‌లో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్(విసిఐసి)లో భాగంగా వైఎస్సార్ కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌ను 2,595.74 ఎకరాల్లో అభివృద్ధిచేయనుంది. మొదటి దశలో డిజైన్లు,కన్‌స్ట్రక్షన్,టెస్టింగ్,కమీషనింగ్ పనులను నిర్వహించనుంది. విశాఖపట్నం,చెన్నై మధ్యలో పారిశ్రామిక నోడ్ ఉండటం కలిసొస్తుంది. ఈ పనుల పర్యవేక్షణ కోసం ఎపి ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట ప్రత్యేక ప్రణాళిక నైఔకని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## మద్యం కేసు నిందితుల కస్టడీ పిటిషన్ల విచారణ వాయిదా

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల అరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 26 కి వాయిదా వేసింది. మద్యం కుంభకోణం కేసులఅరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 26కి వాయిదా వేసింది. ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కూడా అదే రోజుకు వాయిదాపడింది. ధనుంజయరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ, రాజ్ కెసిరెడ్డిలు విచారణకు సహకరించలేదని వారిని కస్టడీకి ఇవ్వాలని సిట్ తరపు న్యాయవాదుల కోరారు.

## 'సుప్రీం'లో చుక్కెదురు

>> తగిలింది. కెసిరెడ్డి ఉపేంద్రరెడ్డి,రాజ్ కెసిరెడ్డి పిటీషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇప్పటికే కస్టడీలో ఉన్నందున బెయిలు కోసం సంబంధిత కోర్టును ఆశ్రయించాలని సూచించింది. తన కుమారుడి అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించలేదని ఉపేంద్రరెడ్డి పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. మరోవైపు తన అరెస్ట్ అక్రమమని రాజ్ కెసిరెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. పక్క రాష్ట్రంలో ఉంటే అరెస్ట్ చేసే అధికారి ఏపీ సీఐడీకి లేదని అందులో పేర్కొన్నారు.

# కేంద్రంలో కదలిక

>> స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనించ దగ్గ విషయం. ఈ నేపథ్యంలో మంత్రి నారాలోకేష్ నేతృత్వంలో ఎంపిల బృందం ఢిల్లీలో సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి త్వరగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటికి వచ్చే టట్లు అనుమతి ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డిటి సేవలు అందిస్తోంది. ఆంధ్రతోపాటు, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఆర్డిటి సేవలందిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్లో ఎన్నో గ్రామాల్లో విద్య, వైద్య, ఇతర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. గత ఏడాది నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు ఆగిపోతూ వస్తున్నాయి. ఈ ఏడాది పూర్తిగా నిలుపుదల చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలకంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. ఆర్డిటి సంస్థ ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత చదువులను చదివించే విద్య పథకాన్ని నిధుల లేమితో నిలుపుదల చేసింది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం లాంటి ఎన్నో ఆసుపత్రుల్లో గణనీయమైన సేవలను ఆర్డిటి నిర్వహిస్తోంది. ఆసుప్రతుల్లో కూడా సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోవడంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక మాంఛో ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి సంస్థ ఆందోళనకు గురవుతోంది. 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్డిటి సగటున ఏడాదికి 350 కోట్ల నుంచి దాదాపు 500 కోట్ల వరకు బడ్జెట్ ఉంటూ వచ్చింది. ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నెఫెర్రర్ నేతృత్వంలో దశాబ్దాల కాలం కృషి చేసిన ఫలితంగా ఆర్డిటి సంస్థ ఒక పెద్ద సంస్థగా మారిపోయింది. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, వై.మల్లారెడ్డి లాంటి ఎందరో డైరెక్టర్లు ఆర్డిటి సిబ్బంది చేసిన కృషి ఫలితంగా ఆర్డిటికి మంచి పేరు వచ్చింది. దేశంలో టాప్ 10 ఎన్జీఓలలో ఆర్డిటి ఒక సంస్థగా నిలిచింది. అయితే విదేశీ నిధులు ఎఫ్‌సిఆర్‌ఏ కింద ఆగిపోవడంతో ప్రతి యేటా 8.5 లక్షల మందికి వస్తరించే దాదాపు 300 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అందులో పని చేసే 3వేల మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారే అవకాశం కనిపిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం ఆసుపత్రుల్లో ఎంతో మంది ఔట్ పేషంట్లు వస్తున్నారు. కోవిడ్ సమయంలో బత్తలపల్లిలో 300 పడకల ఆసుపత్రి చేసిన సేవలు అపారం. ఆర్డిటి 264 మంది విద్యార్థులతో 3 ఇన్‌క్లూజివ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 466 మంది విద్యార్థులతో రెండు ఇన్‌క్లూజివ్ ఉన్నత పాఠశాలలు నిర్వహిస్తోంది. ఈ విధంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, వికలాంగులకు సేవలు, రైతులు, రైతు కూలీలకు సహాయం వివిధ రూపాల్లో ఆర్డిటి సంస్థ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ప్రస్తుతం ఆర్డిటి ఎగ్జ్క్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో ఆర్డిటి సంస్థ డైరెక్టర్లు, ఇతర సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఆర్డిటిని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు వచ్చే విధంగా కొత్తగా ఆర్డిటి చేసుకున్న దరఖాస్తుపై కేంద్రం త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటికి విదేశీ నిధులు నిలుపుదలపై అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా స్పందించాయి. వివిధ సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఉద్యమం బాట పట్టారు. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాలసునీత, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుపాటి ప్రసాద్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఆర్డిటి విషయంలో వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో మంత్రి నారాలోకేష్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, ఇతర టిడిపి ప్రజా ప్రతినిధులు మంత్రి నారాలోకేష్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత మంత్రి నారాలోకేష్ స్వయంగా రంగంలోకి దిగడంతో ఎంపిల బృందం కేంద్ర ప్రభుత్వ ముఖ్యులను కలవడం, ఆ తర్వాత ఆర్డిటి కొత్తగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపో యాయి. ఈ నేపథ్యంలో త్వరితగతిన కేంద్రం అనుమతి ఇప్పించే విషయంలో రాష్ట్రంలో కూటమి సర్కార్‌లో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన ముఖ్యులు తగిన రీతిలో స్పందిస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

## ఎయిర్‌పోర్టులు

>> స్థాపనచేసుకున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తిలో 5వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని నాయకులే అనుభవించాలి తప్ప ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని సిఎం చంద్రబాబు పని చేస్తున్నారు. సంక్షేమం-అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారు అని రామో మ్మహన్‌నాయుడు అన్నారు.

## కస్టడీకి వల్లభనేని

>> న్నారు. ఉదయం 10నుండి సాయంత్రం 4 గంటల వరకూ మాత్రమే విచారణ చేయాలని, ఆయన తరపు న్యాయవాదిని అనుమతించాలని కస్టడీ ఉత్తర్వుల్లో న్యాయాధికారి సూచించారు. మరోవైపు ఇదే కేసులో ఈ నెల 16న వంశీకి రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆయన తరపున వేసిన బెయిలు పిటీషన్‌పై గురువారం ఇదే కోర్టులో వాదనలు కొనసాగాయి. బెయిలు ఇస్తే సాక్షులను,సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని ఏపీపీ ప్రసన్న వాదనలు వినిపించగా.. ఆరోగ్య కారణాల రీత్యా బెయిలు మంజూరు చేయాలని వంశీ తరపు న్యాయవాది కోరారు. దీనిపై తీర్పును ఈనెల 26కు వాయిదా వేశారు.

## నోటీసులు?

>> నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయనపై లుకౌట్ నోటీసుల జారీకి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు నాని అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కదలికలపై నిఘా పెట్టాలని డిజీపికి తెదేపా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

## దుర్మరణం

>> స్టువర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40) గజ్జల భవాని (25) గజ్జల నరసింహులు (20) బొచ్చు సన్నీ (30) కర్రెద్దుల దివాకర్ (30) గజ్జల బబ్బులు (30) గజ్జల జనార్దన్ (30) గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండటగా శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీరు నంద్యాల జిల్లా డోన్‌లోని బంధువుల ఇంటికి పెళ్లికి వెళ్లి అక్కడినుండి మహానంది దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నిటిని పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.7.17
రేవతి మ.1.45
వర్జ్యం ఉ.7.36-9.02
దు.శె.5.36-7.16
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారఫలం

**మేషం :** ఖర్చులు పెరుగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమ పెరుగుతుంది.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. బాధలు తప్పవు.

**కర్కాటకం:** దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**సింహం:** ఆర్థిక లావాదేవీలతో పురోగతి సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పనులలో పురోగతి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**తుల :** కుటుంబంలో శుభకార్యాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పనులలో అనుకూలత. ఆకస్మిక ధనలాభం.

**వృశ్చికం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు మందగిస్తాయి. వాహనయోగం.

**కుంభం:** ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శ్రమపడ్డ ఫలితం ఉండదు. ఋణవత్తిడులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శుక్రవారం న్యూఢిల్లీలో క్రిమినల్ చట్టాలపై సమావేశంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు తదితరులు

# అమరావతిని నోటిపై చేయండి

>> జకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ ఇన్స్టా.ం సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని. రూ.28346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.రాష్ట్రానికి సంబంధించి ముఖ్య అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు నీతి ఆయోగ్ పాలకమండలం సమావేశంలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ హోంమంత్రి అమిత్‌షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. ఉదయం 10 గంటలకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ 11 గంటలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఒంటి గంటకు కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాలు శాఖ మంత్రి జితేంద్రసింగ్ 3 గంటలకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లను కలుసుకున్నారు.సాయంత్రం షెడ్యూల్‌ను అనుసరించి ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎలక్ట్రానిక్స్ ఐటీ రైల్వే శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్‌లను సీఎం చంద్రబాబు కలుసుకున్నారు. గ్రీన్‌ఎనర్జీ ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ ఉత్పత్తుల తయారీ ఏరోస్పేస్ హబ్ ఏర్పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , జల్‌జీవన్ మిషన్ అమలుకు సహకారం రాష్ట్రానికి మెరుగైన ఆర్థిక సాయం ఎలక్ట్రానిక్స్ ఐటీ పరిశ్రమల ఏర్పాటులో సహకారం కొత్త క్రిమినల్ చట్టాల అమలు గురించి చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అందుకు కేంద్రం తరపున సహకారం అందించాలని చంద్రబాబు కోరున్నారు. సాగునీరు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఆర్థికంగా అనుమతుల పరంగా వేగంగా చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు.

**నీత్ ఆయోగ్ పాలకమండలి సమావేశం నేడు**

భారత్ మండపంలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో శనివారం జరిగే నీతి ఆయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 8-45నుంచి సాయంత్రం 4వరకు సమావేశం ఉంటుంది.

# రైల్వే స్టేషన్‌లో బాలుడి మృతిపై నేడు విచారణ

## నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీ

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం మణికంఠ అనే బాలుడు మృతిచెందిన సంఘటనకు సంబంధించి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా విచారణకు ఆదేశించారు. కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం శుక్రవారం ఉదయం గుంతకల్లు నుంచి (అహ్మదబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419ఎక్స్‌ప్రెస్‌లో) తమిళనాడుకు తీర్థయాత్రలకు వెళ్లాల్సి ఉంది. అయితే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7మధ్యనున్న వెయిటింగ్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శుక్రవారం తెల్లవారుజామున 4.30గంటల ప్రాంతంలో స్టేషన్ పై కప్పు పెచ్చులు మణికంఠపై విరిగిపడడంతో తలకు బలమైన, తీవ్రంగా గాయాలయ్యాయి. బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్ డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్ధారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ విధుల నిర్వహణలో ఉన్న 15మంది రైల్వే సిబ్బందిని గుర్తించి వారిని శనివారం జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిని స్పెషల్ కేటగిరిగా చూడాలి

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** జైలు నిబంధనల ప్రకారం ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలను స్పెషల్ కేటగిరీగా చూడాలని కోర్టు ఆదేశించింది. ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్‌కి జైలులో సౌకర్యాల కోసం పిటిషన్లపై ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.విచారణ సందర్భంలో నిందితుల తరపు న్యాయవాదులు తమ క్లైయింట్లుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.అంతేకాకుండా వారికి బయటనుంచి భోజనంఅందించాలని అభ్యర్థించింది.ఈ క్రమంలో నిందితులిద్దరికీ వారంలో మూడ్రోజులు సోమవారం, బుధవారం, శుక్రవారం బయటి భోజనానికిఅనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కొవిడ్‌పై ఆందోళన వద్దు

>> **కరోనాపై ఆందోళన వద్దుజాగ్రత్త చాలు**

రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు.

# మద్యం మత్తులో తిరుమలలో ఎపిఎస్‌పి పోలీసులు హంగామా

## వాహనంతో సచివాలయం గోడను ఢీ, అదుపులో పోలీసులు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కంచేచేనుమేసిన చందంగా శాంతిభద్రతలు కాపాడటం, పవిత్రంగా ఆలయం భద్రత విధుల్లో ఉండే ఎపిఎస్‌పి పోలీసులు ముగ్గురు మద్యంసేవించి మత్తులో హంగామా సృష్టించారు. అంతేగాక వాహనంతో ఢీకొని అభాసుపాలయ్యారు. ఈ సంఘటన తాజాగా శుక్రవారం రాత్రి తిరుమలలో జరిగింది. పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో వరుసవివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముగ్గురు ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు పీకలదాకా మద్యం సేవించి మత్తులో ఏం చేస్తున్నామనేది తెలియకుండా భక్తుల మధ్యలో హంగామా చేశారు. అంతేగాక ప్రయాణిస్తున్న వాహనంతో తిరుమలలోని సచివాలయం ఢీ కొన్నారు. వేగంగా వాహనాన్ని ఢీ కొనడంతో టైరు పంక్చరైంది. తిరుమలలో ఆలయం పైబాగంలో, ఆలయం ముందు,గొల్లమండపంపై ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు భద్రత విధులు నిర్వహిస్తారు. వీరికి పాంచజన్యం అతిదిగృహం సమీపంలో విశ్రాంతి భవనంఉంది. శుక్రవారం సాయంత్రం ముగ్గురుఎపిఎస్‌పి పోలీసులు కర్నూలుకు చెందిన బి.రాజశేఖర్, కె.ఓంకార్‌నాయక్, షేక్ సిరాజుద్దీన్ ఉన్నారు. వీరిలో సిరాజుద్దీన్ తప్పించుకోగా మిగిలిన ఇద్దరిని తిరుమల 2టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్యపరీక్షలు చేయగా బ్రీత్‌అనలైజర్‌లో 300ప్లస్ పాయింట్లు నమోదైందని పోలీసులు తెలిపారు. తదుపరి వీరిపై చర్యలకు కర్నూలు ఎపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్‌కు నివేదికపంపారు. పోలీసులే భక్షకులుగా మారడంతో తిరుమల కొండపై భద్రత కూడా గాలిలో దీపంలా మారింది. గురువారం ఓ అన్యమతస్తుడు నమాజ్ చేయగా ఎపిఎస్‌పి పోలీసులు మద్యంసేవించి హంగామా చేయడం పోలీసుల ఉనికి పోయేలా మారింది.

# పెద్దిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేసిన పిటిషన్లను ఎపి హైకోర్టు కొట్టివేసింది. తమ ఆధీనంలో ఉన్న అటవీభూముల్లో ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవాలని పెద్దిరెడ్డి వేసిన పిటిషన్ కొట్టివేసింది. అటవీభూముల ఆక్రమణ కేసులో క్రిమినల్ చర్యలు నిలిపివేయాలన్న పెద్దిరెడ్డి పిటిషన్ హైకోర్టు కొట్టివేస్తూ ఈ అంశంపై పెద్దిరెడ్డిని కొన్ని సున్నిత వ్యాఖ్యలు చేసింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

## ఎస్ఎంఎస్2లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్

## విద్యుత్ కేబుల్స్, గొట్టాలు దగ్ధం

**గాజువాక, మే 23, ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం 8.25గం లకు స్టీల్ మెల్టింగ్ స్టేషన్2 (ఎస్ఎంఎస్ 2) విభాగంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిసిఎం 2 ఓసిలేటర్ ట్యాంక్ నుంచి నూనెను తీసుకెళ్లుతున్న గొట్టం నుంచి ఆయిల్ లీకు అయ్యింది. లీక్ అయిన నూనెవేడివాతావరణంతో తాకడంవలన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దింతో కొన్నివిద్యుత్ వైర్స్, హైడ్రాలిక్ గొట్టాలు కాలిపోవడంతో మంటలు సంభవించాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక దళాలు, రెస్క్యూ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదని,పునరుద్ధరణ పనులు వెంటనే ప్రారంభమయ్యాయని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్నప్రసాదం కోసం దాతలు విరాళాలిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన పవర్‌మెక్ ప్రాజెక్ట్సు లిమిటెడ్ ఎండి సత్యరోహిత్ ఎస్వీ అన్నప్రసాదానికి 17లక్షల రూపాయలు డిడిని టిటిడి అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో విరాళాలిచ్చి అన్నప్రసాద భవనంలో మధ్యాహ్నం ఒకపూట భోజనం భక్తులకు వడ్డించాలని కోరారు.



## దేవుని సేవకుడిగా సరైన వ్యక్తి

### స్వయంగా సిఎం చంద్రబాబుకు తెలిపిన కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో క్రిందిస్థాయి సబార్డినేట్(అటెండర్)గా ఉన్నా దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు అదో ప్రత్యేకత. అలాంటిది దేశంలోనేగాక విదేశాల్లోనూ టిటిడి ఛైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి గౌరవం, పేరుప్రఖ్యాతులు ఎలా ఉంటాయో వేరే చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆడంబరాలకు దూరంగా, దేవుని దర్శనానికి ప్రముఖులు వచ్చినపుడు సాదాసీదాగా వ్యవహరిస్తున్న ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు పనితీరు, ఆయన సేవల పట్ల కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. టిటిడి ఛైర్మన్ హోదాలో దేవునిచెంత సేవకుడిగా, ఎంతో విజ్ఞత నైపుణ్యం కలిగిన వ్యక్తి బిఆర్ నాయుడును నియమించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఢిల్లీపర్యటనలో శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ సేవలు, పనితీరు, హుందాగా వ్యవహరించడం, సంయమనంతో భక్తుల సేవలపై దృష్టి పెట్టడం మంచివిధానమన్నారు. సరైన సమయంలో మంచి వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించారంటూ జోషి సిఎం చంద్రబాబుతో అన్నారు. ఇటీవల తాను తిరుమల వెళ్ళానని, దేవుని దర్శనానికి ముందు, దర్శనం తరువాత బిఆర్‌నాయుడు సేవలు చూసిన తరువాత తనకు కలిగిన అభిప్రాయాన్ని సిఎంతో పంచుకున్నారు. తిరుమలలో పనితీరు అద్భుతంగా ఉందని అభినందించారు.

## మీ ప్రయత్నం ప్రశంసనీయం

### డి.సిఎం పవన్ కల్యాణ్‌ని అభినందించిన కేంద్ర మంత్రి లాలన్ సింగ్

**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన మాటామంతి కార్యక్రమాన్ని కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి లాలన్‌సింగ్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డిజటల్ వేదికల ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం విన్నూత్నం, ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ మహోత్సవ్-2025 ఆశయానికనుగుణంగా నిర్వహిస్తున్న మాటామంతి విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనిపై మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఏపీలో చేస్తున్న కార్యక్రమాలకు మీ మద్దతు ప్రకటిస్తున్నందుకు ధన్యవాదాలు, అభివృద్ధి అన్ని గ్రామాలకూ చేరినప్పుడే నిజమైన ప్రగతి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.ప్రతి పౌరుడూ ఇందులో భాగస్వామి కావాలి.అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్య స్ఫూర్తి సాధించగలం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్రామ సభ,పల్లె పండగ,అడవితల్లి బాట, ఇప్పుడు మాటామంతి కార్యక్రమంలో ముందుకెళ్తున్నాం.ప్రధాని ప్రారంభించిన గ్రామీణ భారత్ మహోత్సవాన్ని ఉత్సాహంగా చేసుకుంటున్నాం అని పవన్‌కళాయణ్ పేర్కొన్నారు.

# రికార్డుస్థాయిలో భక్తుల దర్శనం

### అదనపు ఇఒ చొరవతో టిటిడి చరిత్రలో తొలిసారిగా గురువారం 73వేలమంది నమోదు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి సెలవులు ఆపై గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి పెరగడంతో త్వరితగతిన భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చొరవ తీసుకుంటున్నారు. అందులో హనుమాన్ జయంతి పర్వదినం గురువారంరోజు తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ఉదయం తిరుప్పావడసేవ, ఆ తరువాత మధ్యాహ్నం పూలంగిసేవ ప్రత్యేకతలు నిర్వహిస్తారు. ఈ సేవల కారణంగా రెండు మూడు గంటలు సామాన్యభక్తుల దర్శనం సమయం తగ్గుతుంది. అలాంటిది కొండకు వచ్చిన సామాన్యభక్తులకు సకాలంలో దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులను సమన్వయం చేసుకుని గురువారంరోజు రికార్డుస్థాయిలో 72,579మంది భక్తులు వెంకన్నను దర్శించుకునేలా చూశారు. ఇందుకు తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు



సమన్వయం చేసుకుంటూ దాదాపు పదివేల మందికిపైగా భక్తులకు గురువారంరోజు అదనంగా దర్శనం చేయించగలిగారు. దీంతో గురువారంరోజు తొలిసారిగా రికార్డుస్థాయిలో భక్తులు దర్శనం చేసుకోగలి గారు. అన్ని విభాగాల అధికారులను వెంకయ్యచౌదరి అభినందించారు.

సాధారణంగా తిరుమల ఆలయంలో ప్రతి గురువారం కేవలం 62వేలమందినుండి 63వేలమంది వరకు భక్తులు మాత్రమే దర్శనం చేసుకుంటారు. అయితే 22న గురువారం అనూహ్యంగా 12వేలమందికి అదనంగా దర్శనం చేయించారు. భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో సామాన్యభక్తులకు త్వరగా దేవుని దర్శనం చేయించేలా, వారికి సౌకర్యాలు కల్పించేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. అంతేగాక వేసవిసెలవుల్లో దేశం నలుమూలల నుండి దర్శనానికి వచ్చిన భక్తులు వెలుపల క్యూలైన్లలో ఉన్న వారికి సౌకర్యాలు, క్యూలైన్లలో భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం వేకువజామున సామాన్యభక్తుడిలా తనవెంట సిబ్బంది కూడా లేకుండా వైకుంఠమ్ క్యూలైన్లలో కృష్ణతేజ విశ్రాంతి భవనంవద్ద లైన్లలో వెళ్ళి పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలు, పాలు, తాగు నీరు పరిశీలించారు. భక్తులనుపలకరించి దర్శనం సమయం, సౌకర్యాలపై ఆరా తీశారు.

# మద్యం కుంభకోణం అరెస్ట్‌లతో జగన్‌కు వణుకు

### మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పాలనలో జరిగిన మద్యం కుంభకోణానికి సంబంధించిన అరెస్ట్‌లు చూసి, మాజీ సిఎం జగన్‌రెడ్డి వణికిపోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ సన్నిహితులు పోలీస్‌స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దీంతో తన పరిస్థితి ఏంటోనన్న భయం జగన్‌కు పట్టుకుందన్నారు. జగన్ గురువారం విలేకర్ల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి ఓ ప్రకటన చేశారు. లిక్కర్ విక్రయాల్లో కొనుగోలుదారుల నుండి డిజిటల్ పేమెంట్లను రద్దు చేసి, మాన్యువల్ చెల్లింపుల ద్వారా అమ్మకాలెందుకు చేశారన్న దానిపై జగన్ స్పందించలేదు. గత వైకాపా పాలనలో బెవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా ఉంటూ అడ్డగోలుగా వ్యవహరించిన వాసుదేవరెడ్డి,దీర్ఘకాలంపాటు జగన్‌కు సన్నిహితంగా మెలిగిన విజయసాయిరెడ్డి,మరో ప్రధాన నిందితులు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాల విశ్వసనీయతను జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. ధనుంజయరెడ్డి,కృష్ణమోహనరెడ్డిలు సచ్ఛీలురని కితాబివ్వడం జగన్‌లో నెలకొన్న భయానికి నిదర్శనం. వైకాపా ప్రభుత్వ మద్యపాన విధానంతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చినట్లు జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని మంత్రి మండిపడ్డారు.

# 1/2019 సర్క్యులర్ పునరుద్ధరణ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలో 48 వేల మంది ఉద్యోగులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే 1/2019 సర్క్యులర్ పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఆర్టీసీ ఉద్యోగ భద్రత కోసం 2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 1/2019 సర్క్యులర్ ను తీసుకువచ్చింది. ప్రభుత్వంలో విలీనం చేసిన వైఎస్సార్సీపీ సర్కారు ఈ సర్క్యులర్ అమలును ఆపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 1/2019 సర్క్యులర్ అమలు కోసం ఇటీవల ఎన్ఎంయూఏ నేతృత్వంలో ఉద్యోగుల ఆందోళనలు చేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ఎన్ఎంయూ నేతలతో ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం చర్చలు జరిపింది. ఉద్యోగులపై చిన్న తప్పిదాలకే పెద్ద శిక్షలు విధిస్తున్నారని నేతలు యాజమాన్యం దృష్టికి తెచ్చారు. అక్రమంగా సస్పెన్షన్లు, రిమూవల్స్ చేస్తున్నారని తెలిపారు. 1/2019 సర్క్యులర్ ను పునరుద్ధరించి దానికి కట్టుబడి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కోరారు. ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఎండీ సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు 1/2019 సర్క్యులర్ లోని మార్గదర్శకాలు తప్పక పాటించాలని లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్ డిపో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో 1/2019 సర్క్యులర్ అమలుపై ఆదేశాలివ్వడంపై ఎన్ ఎంయూఏ నేతలు వై శ్రీనివాసరావు, రమణా రెడ్డి హర్షం ప్రకటించారు.

# గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో పెచ్చులు పడి బాలుడు మృతి

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి మణికంఠ(8) అనే బాలుడు మృతిచెందిన విషాద ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేటకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం తమిళనాడులోని రామేశ్వరం వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం 6-7లో ఓపెన్ వెయిటింగ్ హాల్‌లో రైలు కోసం వేచి ఉండగా(వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారం 6-7 మధ్యలో ఉన్న ఓపెన్ వెయిటింగ్ హాల్‌లో) విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో దురదృష్ట వశాత్తు శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో స్టేషన్ పైకప్పు పెచ్చులు విరిగి అక్కడ నిద్రిస్తున్న వారిఅబ్బాయి మణికంఠ



బాలుడిపై విరిగిపడిన రైల్వే స్టేషన్ పైకప్పు పెచ్చులు

తలపై పడ్డాయి. ఈ ఘటనలో బాలుని తలపై బలమైన తీవ్రగాయాలు కావడంతో పాటు రక్తస్రావం అధికం కావడంతో బాలుని తల్లిదండ్రులు రైల్వేఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆర్‌పిఎఫ్,రైల్వేసిబ్బంది గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం స్థానిక రైల్వే ఆసుపత్రికి పంపించారు. అక్కడ వారు మెరుగైన వైద్యంకోసం అనంతపురంజిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడంతో అనంతపురంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాయపడిన బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మణికంఠ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,రైల్వే అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.గుంతకల్లు జిఆర్‌పి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# శ్రీహరికోటనుంచి త్వరలోనే భారీ ఉపగ్రహ ప్రయోగం

### ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో నిసార్ ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), మే 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహం షార్‌లోని ప్రయోగ వేదికలో తుది ఏర్పాట్లు జరుపుకుంటోంది. ఈ భారీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్‌వి-ఎఫ్17 ద్వారా ప్రయోగిస్తున్నారు. గతంలోనే నిసార్ ప్రయోగ సన్నాహ ఏర్పాట్లు చేశారు. అయితే పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగం కారణంగా నిసార్ వాయిదా పడింది. ప్రస్తుతం ఇస్రో, నాసాల కలయికతో నిసార్‌కు శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. రాకెట్ ప్రయోగం మొత్తం శ్రీహరికోటలోని ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతుండగా, ఉపగ్రహానికి సంబంధించి ఇస్రోతో పాటు నాసా సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ప్రతిష్టాత్మక ప్రయోగం కాబట్టి శ్రీహరికోటలో జాగ్రత్తగా ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.

# పంచాయితీరాజ్‌శాఖలో బదలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల బదిలీల కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు వెలువరించింది. ఒకే చోట ఐదేళ్ళకు పైగా పని చేస్తున్న ఉద్యోగులను విధిగా బదిలీ చేయనున్నారు. పనితీరు ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలి. ఏసీబీ కేసుల్లో ఉన్న వారికి కీలక హోదాల్లో నియమించరాదు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలను సొంత డివిజన్లలో నియమించకూడదు. డివిజనల్ పంచాయితీ అధికారులు, పరిపాలన అధికారులు,మినిస్టీరియల్ సిబ్బందిని కూడ స్వంత డివిజన్లలో నియమించరాదు. జిల్లా పంచాయితీ అధికారి,డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయాల్లోని మినిస్టీరియల్ సిబ్బంది బదిలీలకు సంబంధించి కలెక్టర్లకే పూర్తి అధికారం ఉంది,పంచాయితీ కార్యదర్శులకు వారి స్వంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదు.పనితీరు ఆశాజనకంగా లేని కార్యదర్శులను అప్రాధాన్య పంచాయితీలకు బదిలీ చేయాలి.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సొంత రెవిన్యూ డివిజన్ల పరిధిలో నియమించవద్దు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లను స్వంత సబ్ డివిజన్ పరిధిలో నియమించకూడదు.క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో పని చేస్తున్న ఇంజనీర్లను విధిగా డివిజన్,సబ్ డివిజన్,మండలాలకు బదిలీ చేయాలి.డిప్యుటేషన్‌పై పనిచేసే కాలాన్ని కూడ మాత్ర సంస్థలోనే పని చేస్తున్నట్లుగా గుర్తించి బదిలీ చేయాలి.

# లక్షమంది మహిళా వ్యాపారవేత్తలే లక్ష్యం

### మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం మొత్తంమీద లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయాలన్న ఉద్దేశంతో నుంచి 123 మున్సిపాలిటీలో కనీసం 30వేల మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయడానికి మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగా అనేక పేరొందిన సంస్థలతో భాగస్వామ్యం వహిస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో విస్తృత సమావేశం జరిగింది. ఇందులో తేజ్‌భరత్ మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థలు, పేరొందిన కంపెనీలు గుర్తించాలన్నారు. దీనిలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వచ్చి నటువంటి 60 మంది ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి వారి లక్ష్యాలు ఏమిటి, భాగస్వాములు కావటానికి వారి యొక్క కార్యాచరణ పరిధి, వారి కార్యక్రమాలు ఏమిటి అనేదానిమీద మెప్మా మిషన్ డైరెక్టర్ ఆయా సంస్థ ప్రతినిధులతో చర్చించి దానికి ఒక ప్లాన్ అఫ్ ఏక్షన్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఇక్కడకు వచ్చినటువంటి సంస్థలు జిల్లా స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారా, రాష్ట్ర స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారో వారికున్నటువటువంటి రేసోర్సు లు ఏమిటి, వారికున్న మాన్ పవర్ ఎలా వుంది, ఫైనాన్సియల్ రిసోర్స్ ఎలా వున్నాయి అనేది తెలుసుకుని వీటిల్లో మంచి సంస్థలు గుర్తించి అన్ని రకాలుగా అన్ని రంగాలలో మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని మెప్మా ప్రధాన కార్యాలయం తాడేపల్లి నందు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు సానుకూలంగా స్పందించాయి.

# నేటి నుంచి హైదరాబాద్-కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్ ముగింపు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ నెల 24నుంచి జూన్ వరకు హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07193ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,31, జూన్ 7,14,21,28వ తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 11.10గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 7.10గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07194ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26, జూన్ 2,9,16,23,30వ తేదీల్లో ప్రతి సోమవారం ఉదయం 10.45గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 5.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో చర్లపల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లతో పాటు తమిళనాడు,కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# బదలీల్లో జేఎల్స్,ప్రిన్సిపాల్స్ పనితీరుకు పాయింట్లు

### మే 22 నుండి జూన్ 8 వరకు షెడ్యూలు విడుదల

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యామండలి పరిధిలోని బదిలీల్లో ప్రిన్సిపాళ్ళు,జూనియర్ లెక్చరర్లకు పనితీరు ఆధారిత పాయింట్లను నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల ఆధారంగా వీటిని ఇవ్వనున్నారు. 0 నుండి 40 శాతం ఫలితాలు వస్తే ఎలాంటి పాయింట్లు ఉండవు. 41 నుండి 60 శాతానికి రెండు,61-80 శాతానికి నాలుగు,81 నుండి 100 శాతానికి ఆరు పాయింట్ల చొప్పున ఇస్తారు. ప్రిన్సిపాళ్ళకు జనరల్,వృత్తి విద్యా కోర్సులను కలిపి చూసైత్తారు. భోధనేతర సిబ్బంది,లెక్చరర్ల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా గురువారం నుండి జూన్ 8 లోపు పూర్తి చేస్తారు. మే 31 నాటికి ఒకే చోట ఐదేళ్ళు పనిచేసిన వారికి తప్పనిసరి బదిలీ ఉంటుంది. జూన్ 1 నుండి మే 31 వరకు అకడమిక్ సంవత్సరంగా పరిగణిస్తారు. ఒక సంవత్సరంలో తొమ్మిది నెలల సర్వీసు పూర్తి చేసుకున్నా సంవత్సరంగానే లెక్కిస్తారు. రెండేళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న వారు అభ్యర్థన బదిలీలకు ధరఖాస్తు చేసుకోవచ్చు. 2027 మే 31కి ముందు ఉద్యోగ విరమణ చేసే వారికి బదిలీల నుండి మినహాయింపు ఉంటుంది. హెచ్ఆర్ఏ 16 శాతంలో క్యాటగిరీ-ఎలో ఉన్నవారికి కేటగిరి- బి,సి,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతినిస్తారు. హెచ్ఆర్ఏ 12 శాతంతో క్యాటగిరీ-బీలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సీ,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతిస్తారు. హెచ్ఆర్ఏ 12 శాతంతో క్యాటగిరీ-బీలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సి,డిలకు వెళ్ళవచ్చు. హెచ్ఆర్ఏ 10 శాతంతో క్యాటగిరీ-సిలో ఉన్నవారు అన్ని క్యాటగిరీలకు మారేందుకు అవకాశం ఉంటుంది.

నోటిఫై చేసిన గిరిజన ప్రాంతాల్లో క్యాటగిరీ-డిలో పనిచేస్తున్న వారు సైతం అన్ని క్యాటగిరిల్లోకి బదిలీ కోరుకో వచ్చు. క్యాటగిరీ-ఏకు రెండు,బీకి నాలుగు,సీకి ఆరు,డీకి ఎనిమిది పాయింట్ల చొప్పున ఏడాదికి ఇస్తారు. అన్ని కళాశాలల్లోనూ కనీస రెగ్యులర్ సిబ్బంది ఉండేలా పోస్టులను బ్లాక్ చేస్తారు.

## దేశీయ జలమార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జెడ్. శివప్రసాద్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభ తరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్ర ప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవరావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్‌లు నా మీద నమ్మకంతో ఈ బాధ్య తలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. MAU61-ADMN0SD(VI)/16/2025-HB/2nd call Dt. 23.05.2025
**E PROCUREMENT TENDER NOTICE(SECOND CALL)**
Name of Work: "Construction of Horticulture Nursery cum Training Centre (HNTC) at UD Palem in CRDA Region"- Estimate Cost: Rs. 96,00,000/-.
The bid can be downloaded on AP e-procurement portal from 24.05.2025 to 31.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 31.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 31.05.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వీరఘట్టం బ్రాంచ్, ఖాస్పా వీధి, వీరఘట్టం,
శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 8928006151.
Mail ID: ubin0806153@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)**

దిగువ వారికి
1. ఋణగ్రహీత/లు: శ్రీ పోలిపల్లి గొంగాడ, తండ్రి : లేటు చిత్రయ్య, బి.సి. కాలనీ, నడుకూరు గ్రామం & పోస్ట్, వీరఘట్టం మండలం, శ్రీకాకుళం జిల్లా - 532460.
2. హామీదారులు/సహ-దరఖాస్తుదారులు: శ్రీ చిరంజీవి గొంగాడ, తండ్రి : పోలిపల్లి గొంగాడ, బి.సి. కాలనీ, నడుకూరు గ్రామం & పోస్ట్, వీరఘట్టం మండలం, శ్రీకాకుళం జిల్లా - 532460.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదువబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు
ఇక్కడ చిరునామాదారు నెంబరు 1 అయిన మీరు వీరఘట్టం బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు / ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతాలు తేది.23.03.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది.23.03.2025 నాటికి రూ.2,95,242.69 పై (అక్షరాల రెండు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల నలభై రెండు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి మీలో నెం.1 నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| ఋణ స్వభావం | ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.23.03.2025 నాటికి బకాయి మొత్తం | వర్తించని వడ్డీ | జరిమానా వడ్డీ | బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు | మొత్తం బకాయి |
|---|---|---|---|---|---|
| HLPGN | 2,88,477.69 పై | 6,765.00 | 0.00 | 0.00 | 2,95,242.69 పై |
| మొత్తం బకాయి | | | | | 2,95,242.69 పై |


బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీ పోలిపల్లి గొంగాడ, తండ్రి : చిత్రయ్య లేటు వారు తేది.17.04.2018(MODT)న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి
కొల్లేటరల్ సెక్యూరిటీ : శ్రీకాకుళం జిల్లా, వీరఘట్టం మండలం, నడుకూరు గ్రామం & పంచాయితీ, ఎస్.నెం.80-2సి, డి.నెం.7-310 వద్ద 242 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం యావత్తు ఆస్తి శ్రీ పోలిపల్లి గొంగాడ, తండ్రి : లేటు చిత్రయ్య గారికి చెందినది. కొలతలు : తూర్పు నుండి పడమర : 70 అ॥లు (18.15 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం : 31 అ॥లు (10.75 మీ॥లు). మొత్తం విస్తీర్ణం : 242 చ॥గ॥లు., హద్దులు: తూర్పు : తూముల భుజంగరావు గారి స్థలం, పడమర : లెంక మౌళీశ్వరరావు గారి భూమి, ఉత్తరం : సాదు పకీరు నాయుడు గారి స్థలం, దక్షిణం : అరికా దుర్యోధన్ గారి స్థలం.
కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.2,95,242.69 పై (అక్షరాల రెండు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల నలభై రెండు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) లను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ॥ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.
తేది : 07-04-2025
స్థలం : వీరఘట్టం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# రెండు కోచ్‌లతో విజయవాడ మెట్రో రైలు

### క్షేత్రస్థాయిలో సర్వే చేసిన అధికారులు, ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలు సిద్ధం

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తరువాతే మెట్రో రైలు కార్పొరేషన్ అధికారులు తుది రూపు తీసుకొచ్చారు. దీనిని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు రూ.205 కోట్లతో జనరల్ కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండరు పిలిచారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ ఆసక్తి కనబరుస్తున్నట్లు కీలక సమాచారం.. ఇప్పటికే ఈ అంశంపై చర్చలు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తరువాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ నెల రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వచ్చే వీలుంది.

ప్రారంభంలో ప్రతి రైలు రెండు బోగీలతో నడపనున్నారు. రెండు బోగీల్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణించే వీలుంటుంది. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రద్దీ ఉంటే ఉదయం 5 నుంచి అర్థరాత్రి వరకు నడపనున్నారు. ఉదయం 9- 11, సాయంత్రం 5- 7 గంటల వరకు ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. సెలవు రోజులు, ఆదివారాలు



రద్దీ తక్కువగా ఉంటే సర్వీసులను కుదించనున్నారు. విజయవాడలో రానున్న మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో రెండు కారిడర్లను నిర్మించనున్నారు. 25.90 కిలో మీటర్లతో గన్నవరం విమానాశ్రయం నుంచి పీఎన్‌బీఎస్ వరకు ఒకటి, అదే విధంగా పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 12.50కిలో మీటర్ల పొడవుతో మరొకటి రానున్నాయి. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లను ప్రస్తుతానికి ప్రతిపాదించారు. మెట్రో స్టేషన్లను ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, రైల్వే, ఎయిర్‌పోర్ట్ తో అనుసంధానం చేయనున్నారు. మెట్రో స్టేషన్ల వద్ద నుంచి అన్ని ముఖ్య ప్రాంతాలకు వెళ్లేలా సిటీ బస్సు సర్వీసులను నడపనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, పీఎన్ బీఎస్, గన్నవరం విమానాశ్రయంతో మెట్రో స్టేషన్లను అనుసంధానించడం ద్వారా ప్రయాణికులకు మేలు కలగనుంది. మెట్రో స్టేషన్ల వద్ద భద్రతా చర్యల కోసం సీసీ కెమెరాలు, బ్యాగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే స్టేషన్‌లోకి అనుమతిస్తారు. మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించనున్నారు. పాదచారులు, సైకిల్‌పై వచ్చే వారి కోసం స్థలం లభ్యత మేరకు వేరుగా దారులను కేటాయించేందుకు పరిశీలిస్తున్నారు. టిక్కెట్ల జారీ కోసం స్మార్ట్ కార్డులు, సింగిల్ జర్నీ కోసం క్యూఆర్‌తో కూడిన టిక్కెట్లను జారీ చేస్తారు. మెట్రో రైళ్లతో పాటు సిటీ బస్సుల్లోనూ ఉప యోగించుకునేలా కామన్ మొబిలిటీ కార్డులనూ జారీ చేయనున్నారు. పార్కింగ్‌ఫీజు కూడా ఈ కార్డుతో చెల్లించే అవకాశం ఉంటుంది. మెట్రో రైలు కోసం కేసరపల్లి, పీఎన్‌బీఎస్,పెనమలూరులో ప్రత్యేకంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మించనున్నారు.

# గొల్లపల్లి, సోమశిల జలాశయాలను అనుసంధానం చేయాలి

## గొల్లపల్లి, బనకచర్ల కాంప్లెక్స్ పథకాన్ని విరమించుకోవాలి

### పోలవరంపై సిఎం చంద్రబాబుకు కొల్లి నాగేశ్వర్‌రావు అధ్యయన కేంద్రం లేఖ

**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కొల్లి నాగేశ్వరరావు అధ్యాయన కేంద్రం శుక్రవారం రోజు ఒక లేఖను రాసింది. ఆ లేఖలో గోదావరి–కృష్ణ–పెన్నా అనుసంధాన పథకం ఎంతో అవసరమని ఈ పథకాన్ని గొల్లపల్లి (నూతనంగా నిర్మించబోయే)–సోమశిల జలాశయాలను అనుసంధానం చేస్తూ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం కోరింది. అదే సమయంలో గొల్లపల్లి నుంచి పెనకచర్ల కాంప్లెక్స్‌కు గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని కూడా సీఎంకు రాసిన లేఖలో కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం కోరింది. కొల్లినాగేశ్వరరావు అధ్యయన కేంద్రం తరపున సమన్వయ కర్త డి.లక్ష్మి


టి.లక్ష్మినారాయణ

నారాయణ శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలోని ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. మే 21వ తేదిన విజయవాడలో నా అధ్యక్షతన కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నదుల అనుసంధానం, ఆవశ్యకత–ప్రతిపాదనలు సానుకూల ప్రతికూల అంశాలు అనే అంశంపై మేధోమధనం సదస్సును నిర్వహించాము. ఈ సభకు జల వనరుల శాఖకు చెందిన విశ్రాంత ఇంజినీర్లు, రైతు సంఘాల ప్రముఖనేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. సభలో తీసుకున్న తీర్మాణం మేరకు గొల్లపల్లి–సోమశిల జలాశయాలను అనుసంధానం చేస్తూ పోలవరం పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో భాగంగా పోలవరం నుంచి ఒక ప్రత్యేక వరద కాలువ ద్వారా గోదావరి వరద జలాలను గరిష్టంగా తరలించి కృష్ణ నదిని, నాగార్జున సాగర్ కుడి కాలువను ఆక్విడెట్ ద్వారా దాటించి గొల్లపల్లి జలాశయానికి చేర్చి నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. తద్వారా ఆదా అయ్యే కృష్ణ జలాలను శ్రీశైలం జలాశయం నుంచి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించిన పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ నుంచి గరిష్ట సామర్థ్యంతో నీటిని తరలించాలని, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ ద్వారా పెనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు చేర్చి తెలుగు గంగ, గాలేరి నగరి ప్రాజెక్టులకు గ్రావిటీ మీద అందజేయాలని మేదోమధనం సభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# నీటి తొట్టిలో పడి ఇద్దరు బాలికలు మృతి

**గోనెగండ్ల మే 23 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన గోనెగండ్లలో ఇద్దరు బాలికలు నీట మునిగి మృత్యువాత పడ్డారు. గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ మందకల్, బోయ సరస్వతిలకు ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. వీరి రెండో కుమార్తె బోయ మాధురి(12), ఆరవ తరగతి వరకు చదువుకొని, చదువు మాని వేసింది. తల్లి వెంట పొలాలకు వెళ్ళేది. అలాగే అదే వీధి సమీపంలో బోయ రంగప్ప నాయుడు, బోయ మహేశ్వరిలకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వీరు కూడా కూలి పనులు చేసి జీవనం సాగించేవారు. వీరి రెండో కుమార్తె బోయ మంజుల (12), రోజు తల్లి తోపాటు పొలం వెళ్ళేది. అయితే శుక్రవారం ఇద్దరి పిల్లల తల్లులు సరస్వతి మహేశ్వరిలు గ్రామానికి చెందిన కురువ నాగరాజు పొలంలో పత్తి విత్తనాలు విత్తెందుకు కూలికి వెళ్లారు. ఇద్దరు బాలికలు తమ తల్లులకు చెప్పకుండా మాధురి, మంజుల ఇద్దరూ కలసి నాగరాజు పొలంలో ఉన్న నీటి ట్యాంకులో (తొట్టి ) దగ్గరకు ఈతకు వెళ్లారు. ఆ సమయంలో నీటి తొట్టి దగ్గర ఎవ్వరూ లేరు. దీంతో బాలికలు ఇద్దరు ఈత కొట్టేందుకు తొట్టిలో దిగారు. ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో పూర్తిగా మునిగిపోయారు. వారి అరుపులు కూడా పొలంలోని వారికి వినిపించలేదు. నీటిలో ఊపిరి ఆడక మృతి చెందారు. ఎంతసేపటికి తమ పిల్లలు కనిపించకపోవడంతో సరస్వతి మహేశ్వరిలు పొలంలో వెతికారు జాడ కనిపించ లేదు. ఇక నీటి తొట్టి వైపు వెళ్లి చూడగా అక్కడ మాధురి, మంజుల ఇద్దరు శవాల నీటి తొట్టిలో కనిపించారు. పిల్లలు నీతి తొట్టిలో నుంచి బయటకు తీసి గోనిగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు.

# ఏడువారాల వెంకన్న దేవాలయానికి మహర్దశ

## మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిషనర్ పలు సూచనలు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో మే 23ప్రభాత వార్త:** ఏడు వారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం అనతి కాలంలోనే ప్రధాన ఆలయాల్లో ఒకటిగా రావడం చాలా ఆనంద దాయాకమని దేవాదాయ ధర్మదాయ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం సందర్శించారు. వారికి ఆలయ డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం, ప్రసాదలను ఈఓ అందజేశారు. అనంతరం దేవస్థానం ప్రాగణంలోని వసతులను,సేవలను, పార్కింగ్ స్థలాలను, భక్తులు క్యూ లైన్లను,పుష్కరిని, స్నాన ఘట్టలు,కేశఖండన శాల, భోజనశాలలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావులు ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందించారు. ఈసందర్బంగా కమీషనర్ కె. రామచంద్ర మోహన్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రూపకల్పన కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు దర్శనం త్వరగా అయ్యేవిధంగా ఈఓ చర్యలు తీసుకోవడంతో భక్తులకు దర్శనం భాగ్యం రెండు గంటల లోపే అవుతుందని, శనివారాలు భక్తులు పెరుగుతున్న నేపథ్యంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్, కె, రామ చంద్రమోహన్,ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ దుర్గేష్, డి ఈ శ్రీనివాస్ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తహసీల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు,అర్చకులు, వేద పండుతులు, సూపరిండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్,వై, శ్రీనివాస్, నందిశ్వరుడు, నారాయణ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య


నిందితుడు

**జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:** నాలుగేళ్ల చిన్నా రిని అత్యాచారం చేసి ఆపై చంపి ముళ్ల పొదల్లో వేసిన దారుణ ఘటన మైల వరం మండలం ఎం.కంబాల దిన్నె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన ఓ జంట వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు స్థానికులు తెలిపారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. నిందితుడిని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళన చేపట్టారు.



# లేపాక్షి, ఆప్కోల మధ్య ఒప్పందం: ఆర్‌పి సిసోడియా

**విజయవాడ, మే 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంపదను ప్రపంచం ముందుకు తీసుకురావడం లక్ష్యంగా, లేపాక్షి (ఏపీ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్), ఆప్కో (ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) ప్రతినిధులు విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. లేపాక్షి, ఆప్కో ముఖ్య అధికారుల సమక్షంలో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా లేపాక్షి ఆప్కో సంస్థలు పరస్పరం తమ అత్యుత్తమ హస్తకళలు, చేతివస్త్రాల ఉత్పత్తులను రెండు సంస్థల షోరూంలలో ప్రదర్శించి విక్రయించేందుకు అవకాశం లభిస్తుంది.

ఈ సందర్భంగా ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం రాష్ట్ర శిల్పకారుల జీవితాలలో మార్పు తీసుకు రాగల కీలకమైన అడుగని అభిప్రాయపడ్డారు. ఆప్కో, లేపాక్షి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు పరస్పరం కలిసి పని చేస్తూ రాష్ట్ర చేనేత కార్మికుల జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో జనరల్ మేనేజర్లు నాగేశ్వరరావు, రాజారావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ బెనహార్, లేపాక్షి మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, డెవలప్మెంట్ మేనేజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని అక్రమకేసులు పెట్టినా బెదరను

## ఫైలాన్ ధ్వంసం కేసులో విచారణకు హాజరైన ప్రతాప్‌రెడ్డి

**కావలి (నెల్లూరు), మే 23, ప్రభాతవార్త :** ఎన్ని అక్రమకేసులు పెట్టినా భయపడేది, బెదిరేదిలేదని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసుకు సంబంధించి శుక్రవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి టూటౌన్ పోలీసుస్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆరున్నర గంటలపాటు పోలీసు అధికారులు మాజీ ఎమ్మెల్యేపై ప్రశ్నలవర్షం కురిపించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎప్పుడో జరిగిన అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసు రీఓపెన్ చేసి తమపై తప్పుడు కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఫైలాన్ ధ్వంసం తమకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు పరిరక్షిస్తామే తప్ప ధ్వంసం చేసేందుకు సహకరించమన్నారు. ఫైలాన్ ధ్వంసం కేసును అడ్డం పెట్టుకుని 13 మందిపై 307, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన కేసులు వైసిపినేతలపై పెట్టడం జరిగిందన్నారు. వైసిపికి సహకరించిన కొంతమంది పాత్రికేయులను జైలుకు పంపారన్నారు. కొంత మంది మీడియా సోదరులు ప్రెస్‌క్లబ్ కావాలని ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న తనను అడగడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాలకోసం చూడడం, ఆ తర్వాత అధికా రులతో మాట్లాడి అన్నా క్యాంటిన్‌లో ప్రెస్‌క్లబ్‌కు అనుమతివ్వడం జరిగిందన్నారు. ఫైలాన్ ధ్వంసం కేసును అడ్డంపెట్టుకుని అబద్ధపు సాక్ష్యాలతో కేసులు పెట్టడం జరిగిందన్నారు. టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఆరున్నర గంటలపాటు 42 ప్రశ్నలు వేశారన్నారు. అన్నింటికి సమాధానం చెప్పామన్నారు. టూటౌన్ పోలసుస్టేషన్‌లో విచారణ అధికారిగా టూటౌన్ సిఐ గిరిబాబు వ్యవహరించారు. ఈ విచారణలో వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, రూరల్ సిఐ రాజేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో రాజధాని కడుతున్నారు

## మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్

**గూడూరు, మే 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని విషయంలో పొరపాటు చేస్తున్నాడని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లు ఖర్చు పెట్టాలను కుంటున్నాడు. ఆ డబ్బు ఎవరిది అని ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి అప్పు తెస్తున్నాడు. అమరావతిలో ఒక బిల్డింగ్ నిర్మాణానికి పదింతలు అదనపు ఖర్చు అవుతుందని, సెక్రెటేరియట్ కోసం 50 అంతస్తుల భవనాన్ని కట్టాలనుకుంటున్నారు. భవిష్యత్తులో ఆ బిల్డింగ్ కూలిపోతే బాధ్యత ఎవరు వహిస్తారని అన్నారు. అమెరికాలో వాషింగ్టన్, మలేషియాలో, అలాగే ఆస్ట్రేలియాలో ఒక మహా నగరాన్ని కట్టాలని ఫెయిలయ్యారు. ఒక మహా నగరాన్ని కట్టేముందు అందరి సలహాలు తీసుకోవాలన్నారు. మొండిగా ముందుకు వెళ్లవద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. శివరామ కృష్ణన్ కమిటీ సిఫార్సులో ఏముందని, అమరావతిలో కట్టమని కమిటీ చెప్పలేదు. పేదరికం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం హాస్యాస్పదం. 2029 నాటికి పేదరికాన్ని తీసేస్తానని ముఖ్యమంత్రి అంటున్నారన్నారు. 15 యేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన మీరు పేదరికాన్ని ఎంతవరకు తగ్గించగలిగారన్నారు.




**మేజర్ పోర్టు ప్రారంభించాలి:** దుగరాజ పట్టణ మేజర్ పోర్టును కాంగ్రెస్ పార్టీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇచ్చారు. మోడీ, బాబు ఇరువురూ కలిసి గూడూరు ప్రజల చెవిలో పూలు పెడుతున్నారు. గూడూరు ప్రజలకు కావాల్సింది దుగ్గరాజ పట్టణం మేజర్ పోర్ట్ నిర్మాణం. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీతి అయోగ్ దగ్గర మేజర్ పోర్ట్ గురించి ప్రస్తావించాల న్నారు. ఇది ఆయన బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న గనులు, ఇసుక, క్వార్జ్ ఖనిజ సంపద కొందరే దోచుకుంటున్నారు. ఒక కిలో క్వార్జ్ రూ. 10 వేల రూపాయలు, ఒక ట్రాక్టర్ ఇసుక 10 వేల రూపాయలు, గనులు సహజ సంపద. సహజ సంపద అందరికీ సమానంగా పంచాలన్నారు. నిరుద్యోగ బ్రాహ్మణులు, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మైనార్టీలకు ఇసుక, క్వార్జ్, ఖనిజ సంపద గనులు కేటాయించాలన్నారు. రహస్యంగా ప్రకటనలు ఇస్తున్నారు. దీన్ని నేను ఖండిస్తూ ప్రతి మండలంలో అందరికీ అందుబాటులో పేపర్లలో ప్రకటనలు ఇవ్వాలని, దరఖాస్తుకు సమయం ఇవ్వాలని గూడూరు టవర్ క్లాక్ దగ్గర కాంగ్రెస్ ధర్నా చేసారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామకృష్ణ, వెంకటయ్య, చందనమూడి శివ, పెంచులయ్య, పూల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన టిడిపి

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలి

### వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**నెల్లూరు, మే 23, ప్రభాతవా-వైద్యం:** నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ మహానాడు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకు చెందిన శాసనసభ్యులు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలు హాజరయ్యారు. ముందుగా పార్టీ ప్రతినిధులు నమోదు కార్యక్రమం జరిగింది. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.



స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. పహల్గాం దాడిలో చనిపోయిన అమాయకులకు, ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు, ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు సంతాపం ప్రకటించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. చివరిగా నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించిన పది తీర్మానాలను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రవేశపెట్టారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన పార్టీ టిడిపి అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి బయటకు లాగిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని మంత్రులను, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాలక మండలి సభ్యులు పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ బోదాటి రాదయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మి నాయుడు, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, టీసీసీబీ చైర్మన్ మెట్టు కూరు ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సేవకుడిగా శ్రీవారి భక్తులకు సేవలందిస్తా

### టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడు దివాకర్‌రెడ్డి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా భక్తులకు సేవలందిస్తానని, తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని తుడ ఛైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియోస్యుడు సి.దివాకర్ రెడ్డి తెలిపారు. టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ఆయన శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన చేత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన కుటుంబంతో కలసి దేవుదేవుని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి వేదాశీర్వచనం,శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,బోర్డుసభ్యుడుభాను ప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు.



## తుడకు మంచిపేరు తీసుకురావాలి

### ఎక్స్‌అఫిషియో సభ్యుడు దివాకర్‌రెడ్డికి టిటిడి ఛైర్మన్ నాయుడు హితవు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకనుగుణంగా తుడను అభివృద్ధిచేయాలని, తుడకు మంచిపేరు తీసుకురావాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు హితవు చేశారు. తుడ ఛైర్మన్‌గా, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియోసభ్యుడుగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన దివాకర్‌రెడ్డి ఛైర్మన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.

## సదుపాయాలు మెరుగుపడ్డాయి

### టిటిడి ఛైర్మన్ నాయుడుతో దర్శకుడు రాఘవేంద్రరావు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమలలో సదుపాయాలు మెరుగుపడ్డాయని, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సినీ దర్శకుడు రాఘవేంద్రరావు అభినందించారు. శుక్రవారం తన పుట్టినరోజున శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు, బండ్లగణేశ్ కలిసి ఛైర్మన్‌ను ఆత్మీయంగా అభినందించారు.



## చక్రతీర్థంలో పరిశుభ్రత పాటించండి

### ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో ఎంతో పవిత్రమైన చక్రతీర్థంలో పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని టిటిడి అధికారులను ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన చక్రతీర్థంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇక్కడ ఉన్న సుదర్శన చక్రత్తాళ్వార్, నర సింహ స్వామి, ఆంజనేయస్వామి ప్రతిమలను, ఇక్కడ ఉన్న శివునిసాన్నిధ్యాన్ని కూడా పరిశీలించారు. దర్శనం చేసుకున్నారు. ఈ ప్రాంతాల్లో పార్కింగ్, శుభ్రత నిశితంగా గమనించారు. ఇఒ వెంట ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణ, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, టిటిడి అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషికి తోడు దేవుని శక్తినివ్వాలని కోరినట్లు రాష్ట్ర రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలి: సినీప్రముఖులు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** తన పుట్టిన రోజున తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని, దర్శించుకోవడం సంతోషకరమని సినీదర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ఆలయంలో భక్తులకు సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలం దరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని సినీప్రముఖులు రాఘవేంద్రరావు, బండ్లగణేశ్, దర్శకుడు కెవి రావు ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున వీళ్ళు ముగ్గురూ కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. అభిషేకసేవలో దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కోదండరామస్వామి ఆలయంలో మరో కియోస్క్

**తిరుమల,మే 23ప్రభాత వార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమల, తిరుపతికి వస్తున్న భక్తులు తమకు తోచినంత సులభంగా విరాళాలిచ్చేలా అవస రమైన కియోస్క్ యంత్రాన్ని టిటిడి ఏర్పాటు చేస్తోంది. శుక్రవారం ఉదయం తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఈ కియోస్క్ యంత్రం ఏర్పాటుకు సౌత్ ఇండియన్ బ్యాంక్ విరాళంగా అందించింది. ఇందులో క్యూఆర్ కోడ్ యంత్రంతో యుపిఐ మోడ్‌లో లక్షరూపాయల వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఒక కియోస్క్‌మిషన్ అందించగా తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అందుబాటులో ఉంది. కోదండ రామస్వామి ఆలయంలోనూ భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం టిటిడిలో తిరుమలలో అన్నదానం, పద్మావతి అతిధి గృహం, సిఆర్ఒ కార్యాలయం, దేవుని కడప, తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం, అమరావతి, ఒంటిమిట్ట ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, వకుళమాత ఆలయం, కపిలేశ్వరస్వామి ఆలయంతో బాటు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు. విజయవాడలలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఏవి నిరంజన్, ఆర్.వెంకటరావు, డి.అశోక్‌వర్ధన్, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఐటి డిజిఎం బి.వెంకటేశ్వర్లు, ఎఇఒ రవి పాల్గొన్నారు.



24-5Pg5.qxd:24-5Pg5.qxd 1/1/02 5:50 AM Page 1



# రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్

## ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిడి చేస్తున్న ఆర్మీ




**ఢాకా, మే 23:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవైపు రాజకీయ పార్టీలు కలిసి రాకపోవడం, మరోవైపు ఎన్నికలను నిర్వహించాలని ఆర్మీ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆయన రాజీనామా గురించి ఆలోచిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల నేతృత్వంలోని నేషనల్ సిటిజన్ పార్టీ పార్టీ చీఫ్ నిద్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూనస్ రాజీనామా గురించి తాను కూడా వింటున్నానని, ఇదే విషయంపై చర్చించడానికి తాను ఆయన దగ్గరికి వెళ్లినట్లు ఇస్లాం పేర్కొన్నారు. అయితే రాజీనామా గురించి తాను ఆలోచిస్తున్నది నిజమే అని యూనస్ చెప్పారని ఇస్లాంఅన్నారు. రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి రాకపోతే తాను ఒక్కడిని ఏమీచేయలేనన్న అభిప్రాయాన్ని ఇస్లాంతో యూనస్ వ్యక్తం చేసినట్లు బిబిసి బంగ్లా నివేదించింది. గత ఏడాది ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంగ్లా దేశ్‌లో భారీ నిరసనలు జరిగాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా దేశం విడిచి భారతదేశానికి వచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్‌ను విద్యార్థి నాయకులు, ఆర్మీ, ఇతర రాజకీయ పార్టీలు నియమించారు. వాస్తవానికి డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకీర్ ఉజ్ జమాన్ ఇప్పటికే యూనస్‌కు అల్టిమేటం జారీ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్ ప్రతిపక్ష పార్టీ నాయకురాలు ఖలీదా జియా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో యూనస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆర్మీకి నచ్చలేదు. దీంతో ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య గ్యాప్ పెరుగుతూ వస్తోంది. వాస్తవానికి షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య మంచి సంబంధాలు ఉండేవి. రానురానూ అవి సన్నగిల్లుతూ వచ్చాయి. ఇంతలో, దేశంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక సవాళ్లు యూనస్‌ను మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి.

అన్ని వైపుల నుంచి సమస్యలు చుట్టు ముట్టిన నేపథ్యంలో తాను ఇక ప్రభుత్వాధి నేతగా కొనసాగలేనని యూనస్ విద్యార్థి పార్టీ నాయకుడు ఇస్లాంతో చెప్పినట్లు తెలుస్తోంది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను నిషేధించాలని మే 10న బంగ్లాదేశ్‌లో ఒక పెద్ద నిరసన జరిగింది. ఢాకాలో మళ్లీ నిరసనలు, హింసాత్మక సంఘటనలు చోటుచేసు కుంటున్నాయి. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల కారణంగా తాను పని చేయలేకపోతున్నానని యూనస్ చెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రాకపోతే తాను రాజీనామా చేయడం కంటే గత్యంతరం లేదన్న యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. యూనస్‌తో కలిసి ప్రభుత్వంలోకి వచ్చిన చాలామంది నాయకులు ఇప్పటికే రాజీనామా చేశారు.

తాను కూడా ఇక పదవిలో కొనసాగడానికి ఇష్టపడటం లేదని, అందుకే కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యూనస్ విద్యార్థి నాయకులను కోరినట్లు సమాచారం. యూనస్ రాజీనామా వార్తలపై నిపుణులు మరో విధంగా స్పందిస్తున్నారు. యూనస్‌పై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేస్తానని బెదిరించి మద్దతును పెంచుకునే యోచనలో ఉన్నట్లు కొందరు విమర్శలుచేస్తున్నారు.




# హింసను వీడుతున్న ఈశాన్య ప్రాంతం!

## పెట్టుబడులకు హబ్‌గా మారుస్తాం: ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మే 23:** ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా నేడు పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ ఈవెంట్‌కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతంఅంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోడీ అన్నారు. అయితే గడచిన దశాబ్ద కాలంలో దేశంలోని ఈశాన్యప్రాంత యువత హిసంను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు. రానున్న కాలంలో ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు. పలు రోడ్‌షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్‌సమావేశం వంటి ప్రీసమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్‌లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్ పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు. పర్యాటకం, వ్యవసాయఆహార ప్రాసెసింగ్ అనుబంధరంగాలు, వస్త్రాలు,చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈసదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

### బెయిల్ రావడంతో గ్యాంగ్‌రేప్

# నిందితుల కార్లర్యాలీ

**హావేరి(కర్ణాటక),మే 23:** కర్ణాటకలో జరిగిన ఓ సామూహిక అత్యాచారం కేసులో నిందితులకు బెయిల్ లభించడం, ఆ తర్వాత వారు భారీ ఊరేగింపు నిర్వహించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సుమారు 16 నెలల క్రితం జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించి ఏడుగురు ప్రధాన నిందితులకు హావేరి సెషన్స్ కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. హావేరి జిల్లాలో 2024 జనవరి 8న ఓ మతాంతర జంట హోటల్ గదిలో ఉండగా, కొందరు వ్యక్తులువారిపై దాడిచేశారు. మహిళను సమీపంలోని అటవీ ప్రాంతానికి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. ఈ కేసుకు సంబంధించి అఫ్తాబ్ చందనకట్టి, మదార్ సాబ్ మండక్కి, సమీవుల్లా లాలనవర్, మహమ్మద్ సాదిక్ అగసిమని, షోయబ్ ముల్లా, తౌసిప్ చోటి, రియాజ్ సవికేరి అనే ఏడుగురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఇటీవల వీరికి బెయిల్ లభించడంతో, హావేరిలోని అక్కి ఆలూర్‌పట్టణంలో బైక్‌లు,కార్లతోభారీ ఊరేగింపు నిర్వహించారు. నిందితులు నవ్వుతూ, విజయ సంకేతాలు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.

# హార్వర్డ్ వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం

## నిధులకోత పెట్టిన ట్రంప్.. మరో కొత్త ఉత్తర్వు జారీ



**వాషింగ్టన్, మే 23:** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశంపై ట్రంప్ సర్కారు నిషేధం ప్రకటించింది. ఇప్పటికే యూనివర్సిటీకి నిధుల్లో కోత పెట్టిన అమెరికా ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలను నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాసారు. ట్రంప్ సర్కారు నిర్ణయం తర్వాత హార్వర్డ్ ఇకపై కొత్త విదేశీ విద్యార్థులను అడ్మిషన్లు ఉండవు. ఇప్పటికే యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికాను విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు. విదేశీ విద్యార్థులపై నిషేధం నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని నోయెమ్ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయం స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిఐఎస్) సర్టిఫికేషన్ కూడా ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు. విదేశీ విద్యార్థులు వీసాలు, యునైటెడ్ స్టేట్స్‌లో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థనే ఎస్ఇవిఐఎస్ అంటారు. హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ సర్కారు తీవ్రమైన ఆరోపణలు చేసింది. హార్వర్డ్‌లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, చైనా కమ్యూనిస్ట్ పార్టీతో వర్సిటీ కలిసి పనిచేస్తుందని, అలాగే, హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారి నుంచి అధిక ట్యూషన్ ఫీజుల నుంచి బిలియన్ డాలర్ల సంపదను కూడబెట్టుకోవడం విశ్వవిద్యాలయాలకు హక్కు కాదని నోయెమ్ చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 140 కంటే ఎక్కువ దేశాల నుంచి ఏటా అడ్మిషన్లు పొందుతున్నారు.

ఒక్క మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కేంబ్రిడ్జ్ క్యాంపస్‌లోనే దాదాపు 6,800 మంది విదేశీ విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులే. ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ఈ చర్య యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశంగా పేర్కొంది.

# అమ్మా.. నేను దొంగను కాదే.. నన్ను నమ్మవే...!

### ఆత్మహత్యకు ముందు లేఖరాసిన 12 యేళ్ల బాలుడు

**కోల్‌కత్తా, మే 23:** అమ్మా నేను చిప్‌ల ప్యాకెట్ దొంగతనం చేయలేదే. పదిమందిలో నాకు జరిగిన అవమానం భరించలేకున్నా అంటూ ఒకనోట్‌రాసి పెట్టి మరీ 12 ఏళ్ల బాలుడు పశ్చిమబెంగాల్‌లో ఆత్మహత్యచేసుకున్న ఉదంతం చూపరులను కంటతడ పెట్టింది. పశ్చిమ్‌మెడ్నిపూర్ జిల్లాలో ఈసంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కృష్ణేందు దాస్ అనే ఏడోతరగతి విద్యార్థి ఒక షాపులోకి వెళ్లి చిప్స్ కొనుగోలు కోసం చూస్తున్నాడు.

షాప్‌కీపర్‌ను పదేపదే చిప్స్ కావాలని కోరినట్లు ఆతడి కుటుంబీకులు చెపుతున్నారు. షాప్‌కీపర్ సుభాంకర్ దీక్షిత్ కేకలు విన్నా స్పందించలేదని తెలుస్తోంది. అంకుల్ నేను చిప్స్ కొనుక్కుంటానని చెప్పినా పట్టించుకోలేదని ఆసమయంలో అక్కడ ఎవ్వరూలేకపోవడంతో ప్రవేశద్వారం వద్దనే ఉన్న ప్యాకెట్‌ను తీసుకున్నట్లు తెలిపారు.

ఆ తర్వాత సొమ్ములు ఇవ్వచ్చులే అన ఉద్దేశ్యంతోనే తీసుకున్నట్లు కుటుంబీకులు చెపుతున్నారు. ఆ తర్వాత షాప్‌కీపర్ వచ్చాడు. కృష్ణేందును కిందపడేసి తీవ్రంగా కొట్టి ఆతడిచేత ప్రజల గుంపు ముందు గుంజీలు తీయించినట్లు కుటుంబీకులు పోలీస్ ఫిర్యాదులో తెలిపారు. బాలుడి తల్లికూడా ఆ సంఘటన ప్రాంతానికివెళ్లి తన కుమారుడినే తిట్టిందని తేలింది. తాను సొమ్ములు తర్వాత ఇవ్వచ్చులే అనే తీసుకున్నానని, అయితే షాప్‌కీపర్ తనను కొడుతూ తిడుతున్నాడని చెప్పాడు. దీక్షిత్ సమ్మతి లేకుండా తీసుకున్నందుకు ఆమె షాప్‌కీపర్‌కు క్షమాపణలు చెప్పింది. ఇంటికిరాగానే తన గదిలోకి పోయి తలుపులు వేసుకున్నా బాలుడు నోట్‌రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

స్పృహతప్పి పడి ఉన్న కుమారుడివద్ద సగం ఖాళీ అయిన పురుగు మందుల సీసాకూడా కనిపించింది. పక్కనే ఒకనోట్‌కూడా రాసి పెట్టి ఉంది. అమ్మా నేను దొంగను కాదే. నేను చిప్స్‌ప్యాకెట్ తస్కరించలేదే.. అంకుల్ అక్కడ లేడే. తిరిగొస్తుంటే కుర్‌కురే ప్యాకెట్ రోడ్డుపై పడి ఉందని, నాకు కుర్‌కురే ఇష్టం అని నీకు తెలుసుగా అని రాసి పురుగు మందు తాగి నందుకు నన్ను క్షమించవే అని రాసి పెట్టి ఆత్మహత్యకు యత్నించాడు. వెనువెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించి ఐసియులో చేర్పించినా తర్వాతచనిపోయినట్లు తేలింది. బాలుడు చనిపోయినట్లు తెలియగానే షాప్‌కీపర్ కూడా అదృశ్యం అయ్యాడు. ఆతడికోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# సియాంగ్ ప్రాజెక్టు వద్దంటున్న గ్రామాల ప్రజలు!

## చైనానుంచి ముప్ప తప్పదంటున్న ముఖ్యమంత్రి పెమా ఖండూ



**ఇటానగర్, మే 23:** రాష్ట్రంలోని సియాంగ్ జిల్లాలోని బిగింగ్ గ్రామంలో నిర్మించతలపెట్టిన 11వేల మెగావాట్ల సియాంగ్ ఎగువ బహుళార్థసాధక ప్రాజెక్టుసర్వేను ఆప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు సర్వేకోసం గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు రాకుండా కేంద్ర సాయుధ దళాలను నియమించడంపైనా స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. సియాంగ్ జిల్లాకేంద్రంలోను, పరిసర గ్రామాల్లోను ఈ కేంద్రబలగాలను మొహరించారని గ్రామస్తులు చెపుతున్నారు. ఎగువ సియాంగ్, తూర్పు సియాంగ్ జిల్లాల్లోకూడా ఇదేపరిస్థితి ఉందని, జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈగ్రామాల్లో సర్వే సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించేందుకు యత్నిస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. సియాంగ్ నదిపై నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టువల్ల తమకు అపారనష్టం వాటిల్లుతుందని ఆప్రాంత రైతులు చెపుతున్నారు. నిరసనకారులు మొత్తం అందరూ మహిళలే తమ ఇళ్లనుంచి బయటికి వచ్చి ప్లకార్డులు ప్రదరిస్తూ నిరసన నినాదాలుచేసారు. సియాంగ్ స్వదేశీ రైతు వేదిక (సిఐఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో నిరవధిక ధర్నాకు కూడా పిలుపునిచ్చారు. మరికొన్ని స్థానిక సంఘాలు ఇందుకు తోడయ్యాయి. వెంటనే పారామిలిటరీ దళాలను ఉపసంహరించాలని, ఎస్ఐఎఫ్ఎఫ్‌తో చర్చలుజరిపి ఈ ప్రాజెక్టువల్ల దెబ్బతింటున్న కుటుంబాలను పరిగణనలోనికి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వాస్తవానికి ఈ ఫోరం ఆధ్వర్యంలో ఈరైతు కుటుంబాలు నిరవధికంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. నిర్బంధ సర్వే అనేది రాజ్యాంగం మాకు కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడ మేనన్నారు. అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం తమహక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.

# అత్యవసరసమయంలోనూ పాక్ మన విమానాలు అనుమతించలేదు

## పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 23:** అత్యవసర సమయంలో ల్యాండింగ్‌చేయాలని కోరినప్పటికీ పాకిస్థాన్ తన గగనతలంలోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించిందని పౌరవిమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం బుధవారం కుదుపులకు లోనయింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా ఇండిగో విమానం అప్పటికే పాకిస్తాన్ గగనతలంవైపు ఉండటంతో అత్యవసరంగా ప్రవేశించేందుకు అనుమతికోరింది. అత్యవసరపరిస్థితి అని స్పష్టం చేసినా పాకిస్తాన్ నిరాకరించిందని డిజిసిఎ వెల్లడించింది. పాకిస్తాన్ తన గగనతలాన్ని భారత విమానాలకు నిషేధించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌నుంచి కూడా ఈ నిషేధం మరోనెలపాటు పొడిగించింది. దీనిపై డిజిసిఎ అధికారిక ప్రకటనచేస్తూ ఈ విషయమై విచారణచేస్తున్నట్లు వెల్లడించింది. 6ఇ-2142, ఎ321 నియో ఎయిర్‌క్రాఫ్ట్ పఠాన్‌కోట్ సమీపంలోకి వచ్చేసరికి భారీ ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం రావడంతో కుదుపులకు లోనయింది. క్రూసిబ్బంది నివేదికను అనుసరించి ఎయిర్‌ఫోర్స్ ఉత్తర కంట్రోల్‌కు సమాచారం ఇస్తూ ఎడమవైపు అంతర్జాతీయ సరిహద్దుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. అయితే అందుకు అనుమతి రాలేదు. ఆ తర్వాత క్రూ సిబ్బంది లాహోర్ కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించారు. వాతావరణం నుంచి తప్పించుకునేందుకు కోరారు. లాహోర్‌సిబ్బందికూడా నిరాకరించారు. విమానంలోని క్రూ ముందు వెనక్కివచ్చేయాలని ప్రయతిననంచారు. అయితే అప్పటికే వాతావరణం పూర్తిగా మారిపోయింది. దీనితో అతితక్కువ దూరం ఉన్న రూటులో శ్రీనగర్‌కు వచ్చేందుకు ప్రయత్నించింది.అయినా కూడా ఉరుముల,మెరుపులు వాతావరణం ఎదుర్కొనక తప్పలేదు. దీనితో తప్పనిసరిపరిస్థితుల్లో ఎయిర్‌క్రాఫ్ట్ స్పీడు నిమిషానికి 8500 అడుగులు చొప్పున పెంచుకుంటూపోయారు. ఉరుములు మెరుపులు వాతావరణం అధిగమించేంతవరకూ ఇదే స్పీడును కొనసాగించారు. శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చి వెంటనే రాడార్ సంకేతాలు అందుకునేలా చేసుకోవడంతో విమానం సజావుగా లాండ్ అయింది.

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 23:** ఆప్ నాయకుడు సోమ్‌నాథ్ భర్తీ భార్య లిపికా మిత్రా దాఖలుచేసిన పరువునష్టం కేసులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు పంపించింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో సీతారామన్ తనకు తన భర్తకు పరువుకు భంగం కలిగించేలా అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలుచేసారని ఆమె ఆరోపించారు. మిత్రా కథనం ప్రకారం ఆర్థికమంత్రి తమ మధ్య ఉన్న పాత వివాదాలను తెరపైకి తెచ్చి సోమ్‌నాథ్‌భర్తి ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నంచేసి ఎన్నికల్లో కారుచౌక లబ్ధిపొందేందు యత్నించారని ఆరోపించారు. దేశంలో ప్రతి భార్యభర్తల మధ్య జరిగినట్లే తమ మధ్యకూడా వివాదాలు వచ్చాయని, అయితే స్నేహితులు, శ్రేయోభిలాషుల జోక్యంతో ఈ సమస్యలు 2019 మే ఏడోతేదీనే పరిష్కారం అయ్యాయన్నారు. దీనితో తాము తమ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నామన్నారు. ఆర్థికమంత్రి తనను, తనభర్తను కావాలనే కించపరిచారని, తమ రాజకీయ లబ్ధికోసం, బిజెపి అభ్యర్థి గెలుపుకోసం ఇలాంటి చౌకబారు ప్రచారంచేసారని, అందువల్లనే తనభర్త ఓటమి పాలయ్యారని ఆరోపించారు. నేను నాభర్త పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు. సీతారామన్ వ్యాఖ్యలు తప్పుదారిపట్టించేవిగానే కాకుండా భర్తి ప్రతిష్టను దెబ్బతీసేవిగా ఉన్నాయని,సంఘంలో కూడా ఆయన పరువుకు భంగం కలిగించారన్నారు. ఆమె పిటిషన్‌తో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పారస్ దలాల్ ఈనెల 19వ తేదీ ఉత్తర్వులు జారీచేస్తూ ఆర్థిక మంత్రికి నోటీసులు జారీచేయాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పరిధిలో ఈనోటీసులు ఇవ్వాలన్నారు. బిఎన్ఎస్ఎస్ 223 సెక్షన్‌కింద ఈకేసులోప్రతివాదికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందువల్లనే ప్రతివాదికి నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. తర్వాత విచారణను జూన్ 12వ తేదీకి వాయిదావేసారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్

## రూ.2.69 లక్షలకోట్లు బదిలీచేస్తున్న కేంద్ర బ్యాంకు

**న్యూఢిల్లీ, మే 23:** భారతీయ రిజర్వుబ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్‌ను ఇస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.10లక్షలుఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును 4.4 శాతానికి తగ్గించడంలో మోడీ ప్రభుత్వానికి ఉపయోగపడనున్నది. గత సంవత్సరంలో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ 37.37శాతం పెరిగింది. కంటింజెన్సీ రిస్క్‌బఫర్ 6.5శాతం నుంచి7.50 శాతానికి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బిఐ రూ.3లక్షల కోట్ల వరకు డివిడెండ్‌ను బదిలీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ఆర్‌బిఐ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ ఆదాయాన్ని అంచనా వేసింది. శుక్రవారం జరిగిన 616వ సెంట్రల్ బోర్డు సమావేశంలో ఆర్‌బిఐ అధికారులు, ప్రపంచదేశీయ ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఇందులో అంచనాలకు వచ్చే నష్టాలున్నాయి. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రూ.2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బోర్డు సీబీఆర్‌ను పెంచుతున్నది. ఇది మొండి రుణాలు, పడిపోతున్న ఆస్తి విలువలు, సిబ్బంది ఖర్చులు తదితర నష్టాలను కవర్ చేసేందుకు సహాయపడనున్నది.

ఈ మొత్తం చెల్లింపుతో 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోనున్నది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డు స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు ఉండగా 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య 371.6 బిలియన్ డాలర్లను విక్రయించినట్లుగా అంచనా. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# కోటియా అభివృద్ధికి 16 మంది సభ్యులతో కమిటీ

### ఆంధ్రతో వివాదం వేళ.. ఒడిశా ప్రభుత్వం చర్యలు

### రెండు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం

**భువనేశ్వర్, మే 23:** కోరాపుట్ జిల్లాలోని వివాదాస్పద కోటియా ప్రాంతంలో పరిపాలనా నియంత్రణను బలోపేతం చేసి అభివృద్ధిని వేగవంతం చేయాలన్న వ్యూహాత్మక చర్యగా, ఒడిశా ప్రభుత్వం 16 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేష్ పూజారి అధ్యక్షతన ఈ కమిటీ, సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలుకు, ఒడిశా భౌగోళిక సమగ్రతను రక్షించేందుకు మరియు ప్రాంతీయ సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు పనిచేస్తుంది. కోరాపుట్ జిల్లా, పోటాంగి బ్లాక్‌లోని 28 రెవెన్యూ గ్రామాలతో కూడిన కోటియా గ్రామ పంచాయతీపై ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 1936 నాటి ఒరిస్సా ఆర్డర్ వంటి చారిత్రక మరియు పరిపాలనా ఆధారాలు కోటియాను ఒడిశాలో భాగంగా గుర్తించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ 21 గ్రామాలపై తన అధికారం కొనసాగిస్తూ వస్తోంది. రెండూ రాష్ట్రాలు ప్రత్యామ్నాయ సంక్షేమ సేవలు అందించడంతో సుమారు 5,500 గిరిజనుల జీవితాల్లో అయోమయం, ద్వంద్వ గుర్తింపు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అధికారులు నేరెదివల్స గ్రామంలోకి ప్రవేశించి ఆధార్ వివరాలు నవీకరించడం, పింఛన్లు మరియు విద్యార్థులకు అనుబంధ సహాయం వంటి సేవలు అందించడంతో వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఇదే సమయంలో, ఒడిశా విద్యుత్ ఉపకేంద్రం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఆంధ్ర అధికారులు యత్నించినట్లు సమాచారం. కోటియా ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిఫారసు చేయడంస్వతంత్ర కార్యాలయంతో కూడిన సీనియర్ అధికారిని నాయకత్వం వహించే ప్రత్యేక పరిపాలనా ఏజెన్సీ ప్రతిపాదించడం ఆంధ్రప్రదేశ్ అందించే సంక్షేమ పథకాలతో పోల్చి, ఒడిశా పథకాలు మరింత పోటీగా లేదా మెరుగ్గా ఉండేలా చూడటం. "ఒడియా అస్మితా" కార్యక్రమం కింద ఒడియా భాష, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించడంవివిధ శాఖల పథకాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధించటం ఈ కమిటీ ముఖ్య లక్ష్యంగా చెపుతున్నారు. ఈ కమిటీలో రెవెన్యూ, హోం, ఎస్టీ,ఎస్సీ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, కార్మిక, ఆహార సరఫరా, ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్ మరియు ఒడియా భాషా సంస్కృతి శాఖల సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు.

అదనంగా, కోరాపుట్ కలెక్టర్ మరియు ఎస్పీ, దక్షిణ పశ్చిమ పరిధి డిఐజి, సదరన్ రెవెన్యూ డివిజినల్ కమిషనర్ (ఆర్డీసీ) కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీని సీఎం మోహన్ చరణ్ మజ్జీ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం తర్వాత ఏర్పాటు చేయడం, కోటియా విషయంలో ఒడిశా ప్రభుత్వ ధృఢ సంకల్పాన్ని సూచిస్తుంది. ఇది ఒడిశా పరిపాలనా ఖచ్చితత్వాన్ని మరియు ప్రాంతీయ సమగ్ర అభివృద్ధిని భద్రపరిచే విధంగా విధాన, సంస్థాగత మద్దతును అందించనుంది కేంద్ర ప్రభుత్వం మాత్రమే రాష్ట్రాల సరిహద్దులను మార్చగలదని సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చినప్పటికీ, సేవల అందకం మరియు గుర్తింపుతో కూడిన భూవివాదం కోటియా ప్రజల దైనందిన జీవితాలపై ప్రభావం చూపుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం తాజా చర్యగా తీసుకున్న కమిటీ ఏర్పాటు, తన హక్కును సమర్థంగా వినిపించడం మరియు సరిహద్దు ప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే ప్రయత్నంగా భావించబడుతోంది.

# హేమ్‌కుంద్‌సాహిబ్ గురుద్వారా యాత్ర ప్రారంభం!

**డెహ్రాడూన్, మే 23:** రాష్ట్రంలోని ఛమోలి జిల్లాలో ఉన్న శ్రీహేమ్‌కుంద్‌సాహిబ్ గురుద్వారా భక్తులకోసం తెరిచారు. సాంప్రదాయ ప్రార్థనల్లో ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి కూడా పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ సర్దార్ గుర్మీత్‌సింగ్ తదితర ప్రముఖులు ఈప్రార్థనల్లో పాల్గొన్నారు. అధికారికంగా గురుద్వారాను ప్రారంభించినప్పటికీ వార్షిక యాత్ర ఇప్పటికే ప్రారంభించారు. మొదటి బ్యాచ్ యాత్రీకులు గురువారంనుంచే బయలుదేరారు. రిషికేశ్‌లోని లక్ష్మణ్‌ఝూలారోడ్డులో ఉన్న హేమ్‌కుంద్ గురుద్వారా సాహిబ్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సర్దార్ గుర్మీత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.



పంజ్‌ప్యారే ఆధ్యాత్మిక మార్గనిర్దేశనంలో ఈ యాత్ర జరుగుతుందని చెపుతున్నారు. ఉత్తరాఖండ్ వంటి దైవభూమికి ప్రపంచం నలుమూలలనుంచి యాత్రీకులకు ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం ధామి చెప్పారు. చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులతరహాలోనే ఈ యాత్రకు భారీ సంఖ్యలో యాత్రీకులు,భక్తులు వస్తారు.

## యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం, మే 23, ప్రభాత వార్త :**

పూర్ణ మార్కెట్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ వర్తక సంఘం నూతన కార్యవర్గ , యూనియన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి సౌత్ ఇంచార్జి సుధాకర్, సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ, స్థానిక కార్పొరేటర్ భాస్కర్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలని, అదేవిధంగా మార్కెట్లో వర్తకులతో పాటు వినియోగదారులకు అనుసంధానంగా పని చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో ముందుగా వినాయక ఆలయంలో వర్తక సంఘం కార్యవర్గం తో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అధ్యక్షులు త్రినాథ్, రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ పిల్లి రమణ, కూటమి నేతలు రఘు, సతీష్, శ్రీను, గుణ, సంధ్య తో పాటు నూతన కార్యవర్గం అధ్యక్షులు దాడి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు శంకర్రావు, సెక్రటరీగా సూర్య ప్రకాష్, జాయింట్ సెక్రటరీగా ఎల్ల శ్రీనివాస్, నర్సింగ్, కోశాధికారి కొండబాబు, సలహాదారుడు సాహు తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీలో మళ్ళీ కరోనా టెన్షన్ తప్పదా...?

### విశాఖ, కడపలో పాజిటివ్ కేసులు నమోదు..

**విశాఖపట్నం, మే 23, ప్రభాత వార్త :**

రాష్ట్రంలో మళ్లీ కరోనా టెన్షన్ మొదలైంది. ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు అనే ప్రచారం ఊపందుకుంది. విశాఖ, కడపలో పాజిటివ్ కేసు నమోదు కావడంతో వైద్య ఆరోగ్యశాఖ రంగంలోకి దిగి మార్గదర్శకాలు జారీ చేసింది.- కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు, పార్టీలు, ఇతర కార్యక్రమాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలని, ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలని సూచించారు. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కారడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఆరోగ్యశాఖకు చెందిన 24 గంటలు పని చేసే ల్యాబ్‌ల్లో మాస్కులు, పీపీఈ కిట్ ట్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామంలో ఉంచుకోవాలని సూచించారు.

## నకిలీ ఇన్‌వాయిస్‌లతో రూ.643.81 కోట్లను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్




**(విశాఖ క్రైమ్- ప్రభాత వార్త):**

రూ. 643.81 కోట్ల విలువైన నకిలీ ఇన్‌వాయిస్‌లతో మోసానికి పాల్పడిన వ్యక్తిని "డిజిజిఐ" ( డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఇంటెలిజెన్స్) విశాఖ జోనల్ యూనిట్ అరెస్టు చేసింది. భారీ వస్తువులు, మరియు సేవల పన్ను ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ విషయములో బోగస్ ఇన్ వాయిస్ లతో మోసానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు ఐ ఎన్ ఆర్ 115.88 కోట్ల నష్టం వాటిల్లినట్లు జీఎస్టీ అధికారులు గుర్తించారు.అనుమానం రాకుండా వ్యాపారస్తుల షెల్ ఎంటిటీలు, కంపెనీల నకిలీ కాగితాలు సృష్టించడం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో నెట్‌వర్క్‌ను నిర్వహించి ఓ పథకాన్ని నిందితుడు రూపొందించాడని జీఎస్టీ అధికారులు వెల్లడించారు. మోసపూరిత ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌లను రూపొందించడానికి నిందితుడు ఈ తరహా మోసానికి పాల్పడినట్టు తెలిపారు. తరువాత వస్తువుల సేవల సరఫరా లేకుండా నకిలీ ఇన్‌వాయిస్‌లను ఉత్పత్తి చేయడం ద్వారా వాటిని ఇతర వ్యాపారాలకు చట్టవిరుద్ధంగా బదిలీ చేశారని వివరించారు. నిందితులు దొంగిలించబడిన గుర్తింపులతో 302 కంటే ఎక్కువ బోగస్ సంస్థలను సృష్టించి ఈ ఇన్వాయిస్‌లను స్వీకరించే సంస్థల పన్ను ఎగవేసి ప్రజా ఖజానాను మోసం చేయడం ద్వారా కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖ జీఎస్టీ జోనల్ యూనిట్ దర్యాప్తులో కాగితాలపై ఉన్న నకిలీ వ్యాపారాల నెట్‌వర్క్ గుర్తించి బయటపెట్టారు. ఈ కంపెనీలు ఎటువంటి చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలను నిర్వహించలేదని తేల్చేశారు. దీంతో వెల్లూరులోని పెర్నంబుట్‌కు చెందిన ప్రధాన నిందితుడు అబూబకర్ సిద్దిక్ సయ్యద్‌ను సి జి ఎస్ టి చట్టం-2017లోని సెక్షన్ 69 కింద బెంగళూరులో అరెస్టు జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసినట్టు శుక్రవారం వెల్లడించారు. ట్రాన్సిట్ రిమాండ్ తీసుకున్న తర్వాత, నిందితుడిని విశాఖకు తీసుకువచ్చి ప్రత్యేక న్యాయమూర్తి ఆర్థిక నేరాల కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ మేరకు న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం

**ఎస్ ఎం ఎస్-2 లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్**

**విద్యుత్ కేబుల్స్, గొట్టాలు దగ్ధం**

**ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు**

**ప్రకటన ద్వారా తెలియజేసిన ఉక్కు యాజమాన్యం**

**గాజువాక,మే 23,ప్రభాతవార్త:**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం 8.25గం లకు స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 (ఎస్ ఎం ఎస్ -2) విభాగంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సి సి ఎం -2 ఓసిలేటర్ ట్యాంక్ నుంచి నూనెను తీసుకెళ్లుతున్న గొట్టం నుంచి ఆయిల్ లీకు అయ్యింది. లీక్ అయిన నూనెవేడివాతావరణంతో తాకడంవలన అగ్నిప్రమాదంచోటుచేసుకుంది. దింతోకొన్నివిద్యుత్ వైర్స్, హైడ్రాలిక్ గొట్టాలు కాలిపోవడంతో మంటలు సంభవించాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక దళాలు, రెస్క్యూ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదని,పునరుద్దరణ పనులు వెంటనే ప్రారంభమయ్యాయని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

## ఏళ్ల తరబడి అపరిష్కృతంగానే

# సంచలనాత్మక నేరం

### 12 ఏళ్లు దాటిన వీడని ఫైనాన్షియర్ చిరంజీవి హత్య కేసు చిక్కుముడి

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) :**

నగరంలో సంచలనం సృష్టించిన ఫైనాన్షియర్ గవర చిరంజీవి హత్య జరిగి దాదాపు 12 ఏళ్లు దాటిపోయింది. అత్యంత దారుణంగా అగంతకులు కత్తులతో అర్ధరాత్రి దాటిన తర్వాత ఆయన ఉంటున్న గదిలోకి చొరబడి దారుణంగా పొడిచి చంపిన సంఘటన అప్పట్లో కలకలం సృష్టించింది. సంఘటన జరిగిన వెంటనే కొద్ది రోజుల్లోనే హంతకులను పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేసిన పోలీసులు ఇప్పటి వరకు ఒక్కరిని కూడ ఈ కేసులో అరెస్టు చేయకపోవడం గమనార్హం. దాదాపు పోలీసులు కేసు దర్యాప్తు పక్కన పెట్టేసారని చెప్పవచ్చు. అప్పట్లో స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించిన మిస్టరీ చేదించకపోవడంతో సిసిఎస్ పోలీసులకు అప్పటి కమిషనర్ అప్పగించారు. సిసిఎస్ పోలీసులు కూడా చేతులెత్తేయడంతో ప్రస్తుతం గవర చిరంజీవి మర్డర్ కేసు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంది. 2012 ఆగస్టు 11న అక్కయ్యపాలెంలో నివాసముంటున్న ఫైనాన్షియర్ గవర చిరంజీవిని అతను ఉంటున్న ఆఫీసు గదిలోనే హంతకులు దారుణంగా హత్య చేశారు. చిరంజీవి ఉంటున్న గదిలోనే బంగారం, విలు వైన డాక్యుమెంట్లు, ఇతర వస్తువులుంటాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత అగంతకులు చిరంజీవి గదిలోకి చొరబడి దారుణంగా కత్తులతో అతనిని హత్య చేసి తాపీగా అక్కడ నుండి వెళ్లిపోయారు. సాధారణంగా ప్రతిరోజు రాత్రి 9గంటలకు వరకు ఫైనాన్స్ లావాదేవీలు ముగించుకుని, తర్వాత చిరంజీవి నిద్రకు ఉపక్రమిస్తుంటారు. తెలిసిన వారు పిలిస్తే తప్ప ఆయన గది తలుపులు రాత్రిపూట తీయరన్నది అందరికీ తెలిసిందే. అంటే తెలిసిన వారే ఆయనను హతమార్చారని, ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని అప్పట్లో పోలీ సులు తెలిపారు. ఇదిలా ఉండగా చిరంజీవి హత్యకు గురైనట్టు తెలిసిన వెంటనే ఆయన రెండో భార్య అక్కడకు చేరుకుని, కన్నీరుమున్నీరుగా విలపించారు. అదే సమయంలో అక్కడే ఉన్న మొదటి భార్య కళ్ళల్లో ఎటు వంటి కన్నీరు రాకపోవడంతో పాటు ఆమెలో ఎటువంటి బాధ కనిపించక పోవడంతో పోలీసులు అమెను అదుపులోకి తీసుకుని అప్పట్లో విచారించారు. విచారణ సమయంలో పోలీసులు అడిగిన ప్రశ్నల నుండి తప్పించుకోవడానికి ఆమె ఫిట్స్ వచ్చినట్టు నటించి కింద పడిపోయిందని, దర్యాప్తులో తమకు సహకరించలేదని పోలీసులే చెప్పడం గమనార్హం. అదే అదే సమయంలో ఓ రాజకీయ నాయకుడు ఆమెని వదిలేయమని పోలీసులపై ఒత్తిడి చేసినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది.. ఫైనాన్స్ వ్యాపారంలో చిరంజీవికి ఎవరితోను విభేదాలు గాని, గొడవలు కాని లేవని కుటుంబ సభ్యులే పోలీసులకు చెప్పడం గమనించదగ్గ విషయం. చిరంజీవి రెండో-భార్యకు ఆస్తిలో సగభాగం పోతుందనే బాధతోనే అతని సొంత బంధువుల్లోని కొందరు కిరాయి మూకలతో ఈ హత్య చేయించినట్టు పోలీసులు గుర్తించారు. కేసు ఓ కొలిక్కి వస్తున్న సమయంలో అప్పటి అధికార పార్టీ నాయకులు ఒత్తిడితో పోలీసులు కేసును పక్కన పెట్టినట్టు పలువురంటున్నారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించి వాటి భరతం పడుతున్న సిపి బాగ్చి ఈ కేసుపై కూడా దృష్టి సారించి హంతకుల నిగ్గు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

### ప్రపంచ స్థాయిలో విశాఖ గుర్తింపుకి

## చంద్రబాబు కృషి చేస్తున్నారు

(7వ పేజీ నుంచి తరువాయి)

పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు,ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, ఎస్సీ సెల్ చైర్మన్ బుడుమూరు గోవిందు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షుడు వలిసెట్టి తాతాజీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు, రాష్ట్ర కార్యదర్శులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేటర్లు, మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. గత మూడు సంవత్సరాలలో జిల్లాలో చనిపోయిన నాయకులకు కార్యకర్తలకు మౌనం పాటించి నివాళు లు అర్పించారు. లోక్ సభ మాజీ సభ్యులు పెతకంశెట్టి అప్పలనరసింహం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

### అంతర్జాతీయ యోగా డే విజయవంతానికి

## అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేయనున్న ప్రధాన వేదిక వద్ద 15వేల మంది భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. ప్రధాన వేదికకు కొనసాగింపుగా పార్కు హోటల్ వరకు 50 వేల మంది పాల్గొంటారని, ఒక్కో కంపార్ట్మెంట్ కు వెయ్యి మంది చొప్పున కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. 200 మీ. పొడవు, 12 మీ. వెడల్పు కలిగే విధంగా కంపార్ట్మెంట్లను తయారు చేయాలని, దానికి తగిన మ్యాపులు సిద్ధం చేసి నివేదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక నుంచి పార్కు హోటల్ వరకు వచ్చే అతిథులకు అనుగుణంగా ఎవరు ఎక్కడకు చేరుకోవాలో తెలియజేసే నివేదికలు రూపొందించాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంపార్ట్మెంట్ ప్రకారం ఎవరు ఎక్కడికి చేరుకోవాలి, ఎవరి వాహనాలు ఏ ప్రాంతంలో పార్కింగ్ చేయాలి అనే అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో 2.50 లక్షల మంది భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ సందర్భంగా గూగుల్ మ్యాప్ ద్వారా ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు అనువైన ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ కే మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, జీవీఎంసీ , పోలీస్ శాఖ, పలువురు జిల్లా స్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్..మర్డర్‌గా తేలింది

(7వ పేజీ నుంచి తరువాయి)

ఆచూకీ లభించనందున కేసును 2022 అక్టోబర్ నెలలో క్లోజ్ చేశారు. తల్లి ఆచూకీ దాదాపు మూడున్నర సంవత్సరాలుగా తెలియలేదని తనకు న్యాయం జరగలేదని, ఆమె కూతురు సునీత ఈ ఏడాది మే నెలలో పోలీస్ కమీషనర్ ని కలసి అభ్యర్ధిచడంతో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ కు సిపి అప్పగించారు. ఈ ప్రత్యేక టీమ్ లోతుగా విచారించి ఆమె అదృశ్యం మిస్టరీని ఎట్టకేలకు ఛేధించింది. ఆమెతో బాగా పరిచయమున్న అలుగు దివాకర్ ఆమెను పాశవికంగా హత్య చేసినట్టు గుర్తించి అరెస్టు చేశారు. మృతురాలు పల్లా గీత, భర్తను, పిల్లలను విడిచిపెట్టి మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధి లోనున్న మెలోడీ థియేటర్ ఎదురుగా తన తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ప్లాట్ లో ఒంటరిగా నివాసముండేది. ఆమె రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా పనిచేసేవారు. ఆమె నివశించే ప్లాట్ నిర్మాణ దశలో బిల్డర్ తో వచ్చిన ఇబ్బందులను దివాకర్ సహకరించి ఆమెకు దగ్గరయ్యాడు. అందుకు ఆమె కృతజ్ఞతతో తన ప్లాట్ లో ఒక రూంలో దివాకర్ కు రియల్ ఎస్టేట్ ఆఫీస్ పెట్టుకోవడానికి అంగీకరించి రూమ్ ఇచ్చింది. ఆమె దివాకర్ ను నమ్మి అతను చెప్పిన కొంతమందికి లక్షల్లో అప్పు ఇచ్చింది. ఆమె ఒక రూమ్ లో, ఇంకో రూమ్ లో ఆఫీసు నిర్వహించడంలో వారి మధ్య సాన్నిహిత్యం బాగా పెరిగింది. దీంతో ఆమె దివాకర్ ను పెళ్లి చేసుకోమని బలవంతం చేయడం ప్రారంభించింది. అయితే దివాకర్ కు ఆమెను వివాహం చేసుకోవడం ఇష్టం లేదు. అతను ఆమెను క్రమేణా దూరం పెట్టడం ప్రారంభించాడు. అది గ్రహించిన గీత బుచ్చిరాజుపాలెంలో నివసిస్తున్న దివాకర్ ఇంటికి 2021 నవంబర్, 20న వెళ్ళి బహిరంగంగా ఆమె అతడిని వివాహం చేసుకోమని దివాకర్ స్టాఫ్ సమక్షంలో అడిగి ఇంట్లో వెళ్ళి కూర్చోవడంతో దివాకర్ తన స్టాఫ్ తో కారెక్కి ఇంటికి తాళం వేయకుండా అక్కడ నుండి పారిపోయాడు. తరువాత 2021 డిసెంబర్, 26న ఉదయం 8 గం. లకు మరల దివాకర్ ఇంటికి తన ద్విచక్ర వాహనంపై పల్లా గీత వెళ్ళి వివాహం చేసుకోమని బలవంతం చేయడంతో ఇద్దరి మధ్య సాయంత్రం వరకు ఘర్షణ జరిగింది. దివాకర్ వివాహానికి అంగీకరించకపోవడంతో మృతురాలు గీత తవ్రంగా ప్రతిఘటించింది. ఘర్షణలో దివాకర్ కు ముఖంపై, చేతులపై మృతురాలు గోళ్ళతో రక్కడంతో ఆమె జీవితాంతం ఇలాగే వేదిస్తుందని కాబట్టి ఆమెను లేకుండా చేయాలని నిర్ణయించుకొని ఇంట్లో ఎవరు లేని సందర్భాన్ని తనకు అనుకూలంగా తీసుకొని ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో బలంగా ఆమెను త్రోసి చేతులతో ఆమె తలను పట్టుకొని గోడకు తలను బలంగా కొట్టి ప్రాణం పోయేవరకు కొట్టి చంపాడు. తరువాత హైదరాబాద్ కు చెందిన తన రియల్ ఎస్టేట్ స్నేహితుడు వరప్రసాద్ రాగా ఇరువురు ఆమె శరీరం ను దుపట్లో చుట్టి, శవాన్ని తన ఫోర్డ్ ఐకాన్ కారు వెనుక సీట్లో పడుకోబెట్టి తూర్పుగోదావరి జిల్లా ఎర్రవరం దగ్గర పారుతున్న ఎర్ర కాలువ లో అర్ధరాత్రి సమయంలో విసిరివేశారు. అనంతరం హైదరబాద్ చేరుకొని కొన్నిరోజులు విశాఖ రాకుండా ఉన్నారు. అదే రోజు సాయంత్రం తన స్నేహితులతో కలిపి గీత తిరుపతి వెళ్లినట్లు ఒక కథ అల్లి ఆమె కూతురు మిగతాబందువులకు చెప్పి దివాకర్ నమ్మించాడు. ఆమె సెల్ ఫోన్ ను హత్య అనంతరం స్విచ్ ఆఫ్ చేసి తరువాత చెన్నై తీసుకుపోయి ఆన్ చేసి కాలువలో విసిరివేశాడు. కొన్నిరోజుల తర్వాత ఆమె ద్విచక్రవహనంను అతనే తీసుకు వెళ్ళి ఆమె కూతురుకి అప్పగించి నేరంను కప్పిపుచ్చుకోవడానికి ఆమె కూతురుకు సహాయం చేస్తూ పెద్ద మనిషిలా తప్పించుకొని తిరిగాడు. చివరికి పోలీసులు మృతురాలు శవమును రవాణా కొరకు ఉపయోగించిన ఫోర్డ్ ఐకాన్ కారును స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్టు చేశారు. మర్డర్ కేస్ మిస్టరీని ఛేదించిన సీఐ షేక్ హుస్సేన్, ప్రత్యేక పోలీసు బృందాన్ని సిపి ప్రశంసా పత్రాలతో అభినందించారు.

## ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు

**విశాఖపట్నం, మే 23 ప్రభాతవార్త**



జాతీయ రహదారి సూర్యా నగర్ 2 లో వేంచేసియున్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతిని పురస్కరించుకొని ఆలయ సన్నిధానంలో ఆలయ అర్చక బృందం శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో వేదోక్తంగా ప్రత్యేక పూజలతో నిర్వహిస్తున్న హనుమజ్జయంతి ఉత్సవాలు శ్రీ సీతారామ కళ్యాణంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మంగళధ్వని వేద మంత్రములతో సుప్రభాత సేవను నిర్వహించి తదుపరి వీణాపాణి - కోదండపాణిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామికి ఉత్సవ మూర్తికి అర్చన చేసి విశేష హోమములు జరిపి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ సమేత పట్టాభిషేకమూర్తులను ఉంచి లోక కళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణం అశేష భక్తజనుల సమక్షంలో అత్యంత వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు . కళ్యాణోత్సవంలో జి శేషాచార్య స్వామి చేసిన వ్యాఖ్యానం ప్రత్యేకతను సంతరించకుంది హనుమజ్జయంతి ఉత్సవంలో భాగంగా 15000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు , ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీకాంత్ ఆచార్యులు , ఆలయ అధ్యక్షులు వెంకటరమణ , ఆలయ కమిటీ సభ్యులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . శ్రీరామనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది .

## పెతకంశెట్టి సేవలు చిరస్మరణీయం



**అనకాపల్లి, మే 23, ప్రభాత వార్త :**

మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పల నరసింహం సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర గవర కార్పోరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర అన్నారు. నాగులాపల్లి గ్రామంలో పెతకంశెట్టి అప్పలనరసింహం 18వ వర్ధంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ పెద్దలు అప్పలనరసిహం ఎంపీ గా ఉన్న సమయంలో అనకాపల్లి పార్లమెంట్ లో అప్పటిలో మంచినీటి కొరతను గుర్తించి అనేక వాటర్ ట్యాంకులు తన ఫండ్స్ ద్వారా నిర్మించారని, అనేక గ్రామాలలో బ్రిడ్జి నిర్మాణాలు చెప్పట్టారని, అప్పటి రాజకీయాల్లో క్రమశిక్షణ మారుపేరు గా ఉండేవారని, వారి ఆశయాలను ఆయన కుమారుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు నిరంతరం ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, పెతకంశెట్టి రాజునాయుడు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి సూకాలయ్య, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శ్రీను, వేగి సోమేశ్వరరావు, మళ్ల కాళేశ్వరరావు, శరగడం సత్యనారాయణ, మోరా రమేష్, మళ్ల బాపునాయుడు, మళ్ల సుధాకర్, మూర్తి, వేణు, శివాజీ, కుమార్, శ్రీను, అప్పలనరసిహం అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, మే 23, ప్రభాత వార్త :**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దేవాలయ అభివృద్ధి పనులను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యు లు కొణతాల రామకృష్ణ శుక్రవారం పర్యవేక్షించారు. దేవాదాయ శాఖ అధికారులతో సుదీర్ఘంగా 4 గంటలు సమీక్ష సమావేశం నిర్వహించి దేవాలయం లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మరియు జరగబోవు అభివృద్ధి పనుల గురించి చర్చించారు, వాటికి కావలసిన నిధులు, ఇప్పటి వరకు ఖర్చుపెట్టినటువంటి ఖర్చుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన మిగిలి ఉన్న దేవాలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాలయ లోపల జరుగుతున్న పనులను పరిశీలించి భక్తులకు అనువుగా ఉండే విధంగా కొన్ని సూచనలు చేసి ఉన్నారు, అందులో భాగంగా దేవాలయంలో వేస్తున్నటువంటి గ్రానైట్ ఫినిషింగ్ టైల్స్ ను వాడకూడదని దీనిని మార్చి రఫ్ గ్రానైట్, న్యాచురల్ స్టోన్ ఫ్లోరింగ్ వేయమని ఆదేశించారు. అలాగే ఆలయ ప్రాంతమంతా సుందరంగా తీర్చిదిద్దాలని, దేవాలయంలో ఏసీలు మరియు విద్యుత్ దీపాలు విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు, దేవాలయ ప్రాగణం లో ఇకపై చేయు అభివృద్ధి పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారం, నాణ్యతా ప్రమాణాలతో చేయాలని, మాస్టర్ ప్లాన్ కు కావలసిన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు, అదేవిధంగా దేవాలయానికి కావలసినటువంటి భూములు కొనుగోలు చేయడానికి సంబంధిత యజమానులతో సంప్రదించాలని అధికారులను ఆదేశించారు, భక్తుల సౌకర్యార్థం కావలసినటువంటి ఏర్పాట్లు మరియు భక్తుల సౌకర్యార్థం కుంకుమ పూజలు, వివిధ పవిత్ర దినాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. పై కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో వి రాంబాబు,దేవాదాయ శాఖ డీఈఈ కృష్ణ, ఉపసపతి శ్రీనివాసచార్యులు, ఏఈ శివప్రసాద్, జిల్లా సహాయ కమిషనర్ సుధారాణి, ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి , దేవాలయ సిబ్బంది, పలువురు అధికారులు, పాల్గొన్నారు.



## బృహత్ ప్రణాళికకు
# సహకారం అందించండి

**విశాఖపట్నం, మే 23, ప్రభాత వార్త :**
వీఎంఆర్డీయే రూపొందించిన బృహత్ ప్రణాళిక - 2041కు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. మాస్టర్ ప్లాన్ ను గత ప్రభుత్వ పెద్దలు తమకు అనుకూలంగా స్వప్రయోజనాల కోసం మార్పులు చేర్పులు చేసుకొని అనుచిత లబ్ది పొంది, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసిన విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. జరిగిన తప్పిదాలను సరిద్దే విధంగా కూటమి ప్రభుత్వం బృహత్ ప్రణాళికను పునః పరిశీలనకు అనుమతించినదని తెలిపారు. ఈనెల 22వ తేది నుంచి జూన్ 21 వరకు అభిప్రాయాలు/సలహాలు వీఎంఆర్డీయే ఆఫీస్ 7వ ఫ్లోర్ నందు స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని లేదా వెబ్ సైట్ ద్వారా గాని తెలుపవచ్చునని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రణవ్ గోపాల్ తెలిపారు.

## నిరుపేదలకు
# సీఎం సహాయ నిధి వరం



**నర్సీపట్నం, 23 మే, ప్రభాత వార్త :**
నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు 5,12,345 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేక పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశ్రయంగా మారిందన్నారు. గత పది నెలల్లో నియోజకవర్గం లోని 30 మందికి పైగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టిడిపి ప్రధాన కార్యదర్శి గవరెడ్డి వెంకట రమణ, కౌన్సిలర్ రాజుల నాయుడు, గోవిందు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో విశాఖ గుర్తింపుకి
# చంద్రబాబు కృషి చేస్తున్నారు

- జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి
- పండుగలా జిల్లా మహానాడు
- అత్యధికంగా తరలివచ్చిన కార్యకర్తలు





**విశాఖపట్నం, మే 23, ప్రభాత వార్త :**
టిడిపికి విశాఖ కంచుకోట అందుకే రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ లు ఇచ్చారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మహానాడులో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాబ్జి అధ్యక్షతన మహానాడు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ను ప్రపంచ స్థాయి లో సీఎం చంద్రబాబు అభివృద్ధి పరుస్తున్నారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాచలం పంచ గ్రామాల సమస్య పై తీర్మానం చేసాం. పంచ గ్రామాలు సమస్య పై మహానాడు లో సైతం తీర్మానిస్తాం అని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు , తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ,శాసన మండలి విప్ వేపాడ చిరంజీవి రావు , శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు , విశాఖ సౌత్ ఇంచార్జ్ ఆరోగ్య శ్రీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ , విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు , విజయనగరం డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ , జిల్లా తెలుగుదేశం

తరువాయి 6లో..

## యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



వివరాలు 6లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో
# అగ్నిప్రమాదం



ఎస్ ఎం ఎస్-2 లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్
విద్యుత్ కేబుల్స్, గొట్టాలు దగ్ధం
ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు
ప్రకటన ద్వారా తెలియజేసిన ఉక్కు యాజమాన్యం

- 8వ పేజీలో

## నకిలీ ఇన్‌వాయిస్‌లతో
## రూ.643.81 కోట్లను
# మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



మిగతా 6 లో..

## ఏపీలో మళ్ళీ కరోనా
# టెన్షన్ తప్పదా...?

విశాఖ, కడపలో పాజిటివ్ కేసులు నమోదు..

- మిగతా 6లో..



## అంతర్జాతీయ యోగా డే విజయవంతనికి
# అధికారులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, మే 23, ప్రభాత వార్త :**
విశాఖ వేదికగా జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ ముందు భాగంలో నిర్ణయించిన ప్రధాన వేదిక తో పాటు మిగిలిన ప్రాంతాలలో ఏర్పాటు చేసే వేదికలలో కూడా పక్కా ఏర్పాట్లు చేయాలని వివిధ బృందాలుగా నియమించిన అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

తరువాయి 6లో..

## ఏళ్ల తరబడి అపరిష్కృతంగానే
# సంచలనాత్మక నేరం

12 ఏళ్లు దాటిన వీడని ఫైనాన్షియర్ చిరంజీవి హత్య కేసు చిక్కుముడి

6 లో..



# మిస్సింగ్..మర్డర్‌గా తేలింది

బయటపడ్డ నాలుగేళ్ల క్రితం అదృశ్యమైన మహిళ కేసు మిస్టరీ
హత్యగా నిర్ధారించిన పోలీసులు
ప్రియుడే హంతకుడు.. వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత భాగ్చి



**(విశాఖక్రైమ్-ప్రభాతవార్త)**
సుమారు నాలుగేళ్ల క్రితం అదృశ్యమైన మహిళ కేసు మిస్టరీని నగర పోలీసులు చేదించారు. మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మెలోడీ థియేటర్ ఎదురుగా పల్లా గీత (45), 2021 డిసెంబర్ 21న అదృశ్యం అయినట్లు ఆమె కుమార్తె ఆబోతు సునీత 2022 జనవరి నెలలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మహారాణి పేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. దర్యాప్తులో ఆమె

తరువాయి 6లో..




## తమ ప్రియతమ ప్రజానేతను కలిసిన భీమిలి నేతలు



భీమిలి, ,మే 23,ప్రభాతవార్త:
తమ ప్రియతమ నేత విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ (భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త) అయిన మజ్జి శ్రీనివాసరావు గారి ని ఈరోజు ఆయన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు (వైస్ యంపిపి) బోని బంగారు నాయుడు, విశాఖ జిల్లా వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి (మాజీ సర్పంచ్) మద్దిల వెంకట రమణ, భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ (సూపర్ సర్పంచ్) బొడ్డు దుర్గారావు, వైసిపి సీనియర్ నాయకులు (సూపర్ యంపిటిసి) తోట ఎల్లారావు కలయిక అనంతరం భీమిలి మండలం లో అంతా ఒకె తాటిపై నిలిచి వైసిపి పార్టీ బలోపేతం – సమన్వయం – చేపట్టబోయే కార్యక్రమాలు విజయ వంతం జరిగేలా విది విదానాలు కోసం కాసేపు సంభాషించడం జరిగింది.

## ఘనంగా జేసిఐ జెకామ్ మెగా కొలబ్రేషన్ మీట్



విశాఖపట్నం, మే 23,ప్రభాతవార్త:
జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ కి అనుబంధం గా ఏర్పాటు అయిన జె కాం మెగా కొలబ్రేషన్ సమావేశం విశాఖలో ఒక ప్రయివేటు హొటల్లో జరిగింది.. జేసిఐ జోన్ 4 పరిధిలో జరిగిన ఈ సమావేశంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు జేసిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ జేసిఐ జోన్4 పరిధిలోకి వచ్చే ఏపీ సభ్యులు ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు.. సభ్యత్వ నమోదు లో 10వేలు సంఖ్యను అధిగమించడమే తమ లక్ష్యం అన్నారు నంతరం జేసి రామ సూర్య మాట్లాడుతూ సభ్య వ్యాపారవేత్తలందరు సమావేశమై వాణిజ్య అభివృద్ధి కి తీసుకోవాల్సిన సూత్రాలు,మెరుగైన పద్దతులపై పర్సపరం ఈ జె కామ్ మెగా కొలబ్రేషన్ మీట్ లో చర్చిస్తాం అన్నారు..వ్యాపార రంగంలోకి కొత్తగా అడుగుపెట్టేవారికి కూడా దిశ నిర్దేశం చేస్తున్నాం అన్నారు.. రెండేళ్ళ క్రితం ఏర్పాటు అయిన జె కామ్ కి దేశవ్యాప్తంగా 5వేలు పైగా సభ్యులు కలిగున్నారని ఆయన పేర్కొన్నారు.. కార్యక్రమంలో జేసిఐ అల్యూమినియం క్లబ్, లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్ సభ్యులతో పాటుగా జోన్ అధ్యక్షుడు సంతోష్ శివ కుమార్, జోన్ మెంటర్ కెవి రావు, జాతీయ వైస్ ఛైర్మన్ రాం సూర్య, సభ అధ్యక్షుడు జె కాం జోన్4 చైర్మన్ శివశంకర్, జేసీ జోన్4 చైర్మన్ వినిత్ కుమార్ జైన్,ఆయుస్మాన్ హాస్పిటల్ కర్రీ స్వామి, తదితరులు పాల్గొన్నారు

## మహిళలే టార్గెట్‌గా స్నాచింగ్‌లకు పాల్పడిన నేరస్తుడు అరెస్టు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)
విశాఖ నగరంలో మహిళలనే టార్గెట్గా చేసుకొని చైన్స్ మ్యాచింగ్ లకు పాల్పడిన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు..ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీ సాయంత్రం ఓ మహిళ వాకింగ్ చేస్తున్న ఆమె వెనుక నుంచి గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్ పైన వచ్చి పుస్తుల తాడు తెంపుకొని పరారయ్యాడు.. దీంతో బాధితురాలు దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.. ఏసిపి క్రైమ్స్ జోన్ –2, డి.లక్ష్మణ్ రావు పర్యవేక్షణలో సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు, దువ్వాడ క్రైమ్ ఎస్.ఐ జి.విలియమ్స్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశారు. సదరు క్రైమ్ టీం, తమ దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయి గురించి పూర్తి వివరాలు సేకరించారు. నేరస్థుడు శ్రీకాకుళం జిల్లా కవిటి మండలానికి చెందిన నార్తు రాజేష్(25) గా గుర్తించారు..ఈ మేరకు శుక్రవారం ఉదయం 11.30 గం.లకి మంగలపాలెం జంక్షన్, దువ్వాడ రోడ్, రైల్వే స్టేషన్ వైపు వద్ద ముద్దాయిని దువ్వాడ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి పంపారు..ఈ కేసు లో చోరీ కాబడిన 3 తులాలు బంగారు గొలుసు , గాజువాక కేసు సంబంధించి 2 3/4 తులాల బంగారు గొలుసును, హొండా షైన్ మోటార్ సైకిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు..

## పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత

### గాజువాక వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డి



గాజువాక,మే 23,ప్రభాతవార్త:
గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ని శుక్రవారం జీవీఎంసీ 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా 87వ వార్డు సీనియర్ నాయకులు మాట్లాడుతూ వార్డులో పార్టీ కోసం శ్రమించిన వ్యక్తులను గుర్తుంచి వార్డు కమిటీలు వేసి సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. త్వరలోనే వార్డు కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిల్లా ప్రగడవేణుబాబు, సీనియర్ నాయకులు ఇల్లపు రాము, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ చైతన్య కార్యక్రమాలు అభినందనీయం



గాజువాక,మే 23,ప్రభాతవార్త:
ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటి విశాఖపట్నం క్యాంపస్ చేపట్టిన సామాజిక చైతన్య కార్యక్రమాలు అభినందనీయమని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సబ్బవరం లోని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటి బి.టెక్ ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఏప్రిల్, మే నెలలలో నిర్వహించిన సామాజిక చైతన్య కార్యక్రమాల ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ– పర్యావరణ పరిరక్షణ , నీటి వనరుల సంరక్షణ,వివిధ రకాల వ్యాధుల నివారణ మొదలైన అంశాలపై సెమినార్లను నిర్వహించి, అధ్యయన పత్రాలను విద్యార్థులు సమర్పించడం అభినందనీయమని అన్నారు. బీచ్ క్లీనింగ్ లో, మత్తు పదార్థాల నివారణపై చేపట్టిన కార్యక్రమంలో, ఎయిడ్స్ అవగాహన సదస్సు లో, కౌమార బాలల సమస్యల పై జరిపిన చర్చ లో విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారని ఆమె అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్ ,వ్యాసరచన పోటీల్లో వారు చూపిన ప్రతిభ మిక్కిలి ప్రశంసనీయమని అన్నారు. వీరిని ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ్ దేవ్, నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా తదితరులు అభినందించారు.

# డ్రోన్ల సహాయంతో క్రైమ్ ప్రివెన్షన్.. క్రైమ్ డిటెక్షన్ చేయొచ్చు

### నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

### విశాఖ సిటీ పోలీస్ శాఖకు రెండు డ్రోన్లు అందించిన దివీస్ యాజమాన్యం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)
కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సి ఎస్ ఆర్)లో భాగంగా దివీస్ యాజమాన్యం విశాఖ నగర పోలీసు శాఖకు అధునాతనమైన రెండు డ్రోన్లను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా అందజేశారు..ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ





దివీస్ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.. డ్రోన్లను వినియోగిస్తూ ఒక ప్రక్క క్రైమ్ ప్రివెన్షన్ మరో పక్క క్రైమ్ డిటెక్షన్ రెండూ చేయవచ్చని అన్నారు.వి.ఐ.పి బందోబస్తులకు నిఘా పెట్టుటకు వినియోగించవచ్చన్నారు.
నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించవచ్చన్నారు., డ్రోన్ సైరన్ వినియోగిస్తూ వారిని హెచ్చరించవచ్చని తెలిపారు. ఈ రెండు డ్రోన్లు నగర పోలీసు శాఖకు గొప్ప ఆస్తి అవుతుందన్నారు.రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు . వైజాగ్ లో ప్రతీ అడుగు, అయితే పోలీసు ఉండాలి లేదా డ్రోన్ ఉంచడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటుగా వై.ఎస్కోటేశ్వరరావు,జి.యం ,దివీస్ , ఎం.ఎన్ వరహాల రెడ్డి, లైసన్ కన్సల్టెంట్,దివీస్, డి.సురేష్ కుమార్, మేనేజర్ (సి.ఎస్.ఆర్)దివీస్ పాల్గొన్నారు.

**అధునాతనమైన రెండు డ్రోన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు:-**




హెచ్చరికలు మరియు సూచనలు జారీ కోసం లౌడ్ స్పీకర్
డే విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%శ% డిజిటల్ జూమ్.
నైట్ విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%శ% డిజిటల్ జూమ్.
45 నిమిషాల కంటే ఎక్కువ ఎగిరే సమయం.
స్పేర్ బ్యాటరీలు– 3.
ఎగిరే పరిధి 5 కి.మీ.
డిఆర్ఐ %–% డిటెక్షన్ రికగ్నిషన్ , ఐడెంటిఫికేషన్.
డే అండ్ నైట్ విజన్ సెన్సార్లతో ఆర్ టి హెచ్(రిటర్న్ టూ హెూం).
లైవ్ స్ట్రీమింగ్ కనెక్టివిటీ.
సెర్చ్ లైట్

# నిబంధనలకు నీళ్లు..!

### అక్రమ వ్యాపారానికి అవినీతి అధికారుల అండ..

### నీటి కొరతతో అల్లాడుతున్న ప్రజలు

విశాఖపట్నం, మే 23 ప్రభాతవార్త
వేసవిలో నగరవాసులకు మంచినీటి కొరత ఏర్పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రభుత్వము, అధికారుల కల్లుగప్పి నీటి వ్యాపారం పేరుతో పెద్ద ఎత్తున నీటిని వృధా చేస్తూ.. నగరంలోని కీలకమైన ఓ ప్రాంతంలో నీటి కొరతను సృష్టిస్తూ.. తమ అక్రమ వ్యాపారానికి కొంతమంది అధికారుల అవినీతిను అడ్డం పెట్టుకొని ఇస్తా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. చుట్టుపక్కల వారు ఇక్కట్లు పడుతున్నా పరిసర ప్రాంత ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా.. తమకేది పట్టనట్టు వేల లీటర్ల భూగర్భ జలాలను తోడుకుంటూ నీటి వ్యాపారం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నగరంలోని రామా టాకీస్ ప్రాంతంలో కొన్ని నెలల క్రితం పూర్తి రెసిడెన్షియల్ ఏరియా గా ఉన్న జనావాసాల మధ్య ఒక వాటర్ ఆరో ప్లాంటును నెలకొల్పారు. దీనికి అధికారులు



అనుమతులు ఎలా ఇచ్చారు అనేది ఎవరికీ తెలేదు. వాటర్ ప్లాంట్ లో నీటిని క్యాన్లు, బాటిల్లు రూపంలో ఒక లీటర్ నుంచి 20 లీటర్లు బాటిల్ల వారీగా అమ్మకాలు జరుపుతున్నారు. ఒక లీటర్ శుద్ధి చేసిన వాటర్ తయారీకి మరో రెండు లీటర్ల నీరు వృధా అవుతుంది. ఈ వృధా నీటిని తిరిగి భూమిలోకి పంపించే ఏర్పాటు చేసి భూగర్భ జలాలు అడుగంటకుండా ప్లాంట్ యాజమాన్యం జాగ్రత్త వహించాలి. కానీ దీనికి విరుద్దంగా వృధా నీరును కాలువలకి వదిలి వేస్తున్నారు. కొన్ని వేల లీటర్లు మీరు ఇలా వృధాగా కాలువలకు వెళ్ళిపోతుంది. దీంతో ఆ పరిసర ప్రాంత అపార్ట్మెంట్ వాసులకు, ఇళ్లకు నీటి కొరత ఏర్పడింది. వారంతా జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు కూడా చేసి ఉన్నారు. కానీ ఇప్పటివరకు అధికారులు ఎవరూ ఆ మంచినీటి ప్లాంట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కొంతమంది జీవీఎంసీ కి చెందిన అవినీతి అధికారులు, అక్కడ స్థానిక సచివాలయ సిబ్బంది ఆరో ప్లాంట్ యాజమాన్యంతో కుమ్మక్కైనట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. వందల కుటుంబాలకు నీటికి ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ అధికారుకు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ పరాజారోగ్యం అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఆరో ప్లాంటును అక్కడ నుంచి తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## జీవవైవిధ్య పరిరక్షణ మానవాళి బాధ్యత

**- పిచ్చుకల పరిరక్షణకు గూళ్ళు ఏర్పాటు చేద్దాం.**
**- సమస్త జీవరాశి లో మానవాళే భాగమే.**
**- డాక్టర్ జి లక్ష్మి శా, జిల్లా కలెక్టర్, ఎన్ టి ఆర్ జిల్లా.**

విశాఖపట్నం, మే 23 ప్రభాతవార్త
జీవవైవిధ్య పరిరక్షణ మానవాళి బాధ్యత అని ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి శా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ, సిఫా ట్రస్ట్ ప్రతినిధులు తో మాట్లాడారు. విద్యార్థులు, విద్యా సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు సమస్త జీవరాశి పరిరక్షణకు కృషి చేయాలి అని కోరారు. సమస్త జీవరాశి లో మానవాళీ భాగమేనని ప్రతి ఒక్కరూ గ్రహించి అవి హాయిగా జీవించేందుకు కృషి చేయాలి అని కోరారు. భూమి మీద ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుంది కాబట్టి మనం అన్ని జీవులనూ కాపాడాలి అన్నారు. మన ఇంటి పిచ్చుకల సంతతి పరిరక్షణకు మన ఇంటి దగ్గర గూళ్ళు ఏర్పాటు చేద్దాం అన్నారు. అలాగే




వ్యవసాయం ప్రారంభం అయిన కాలం నుంచి రైతులు తమ ఇంటి దగ్గర ధాన్యం కంకులు కుచ్చులు కట్టి వాటిని ఇంటికి స్వాగతించారన్నారు. ఆ విధానాన్ని తిరిగి అవలంబించడం ద్వారా పిచ్చుకల సంతతిని పెంపొందించుదామన్నారు. ఈ కార్యక్రమంలో సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శసిప్రభ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొన్నారు.

# విదేశీయుల భద్రత, దేశ భద్రత పరిరక్షణలో ప్రతి వసతి యజమానీ బాధ్యతగా వ్యవహరించాలి

- విదేశీయుల ప్రతీ సమాచారాన్ని స్పెషల్ బ్రాంచ్‌కు తెలియజేయాలి
- ఫోరం "సీ" లో విదేశీయుల సమాచారాన్ని నమోదు చేయాలి
- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి
- విదేశీయుల సమాచారం, బాధ్యతలు,ఫోరం సీ నిబంధనలపై అవగాహన సమావేశం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)
విదేశీయుల భద్రత, దేశ భద్రత పరిరక్షణలో ప్రతి వసతి యజమాని బాధ్యతగా వ్యవహరించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు.. నగరంలో విడిది విదేశీయుల సమాచారం, విదేశీయుల ఉంటున్న హొటల్/హాస్టల్ బాధ్యతలు,ఫోరం సీ నిబంధనలపై, విదేశీ విద్యార్థుల రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముందు విశాఖపట్నం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల హొటల్స్, గెస్ట్ హౌస్లు, హెూమ్ స్టేలు, ప్రైవేట్ వసతుల యజమానులకు, విదేశీయుల బస సమాచార నమోదు విషయంలో అవగాహన ఫోరం సీ పై వివరమైన అవగాహనను అధికారులు అందించారు. ఫోరం అనేది భారతదేశంలో విదేశీయులు ఎక్కడైన నివాసం ఉంటే, వారి సమాచారం స్థానిక పోలీసు శాఖకు తెలియజేయడం చట్టబద్ధమైన భాధ్యత అని తెలిపారు.. దీనివల్ల పోలీసు శాఖ విదేశీయుల శ్రేయస్సు, భద్రత , క్రమబద్ధమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలియజేశారు.ఫోరం సీ లో విదేశీయుని పూర్తి పేరు,పాస్‌పోర్ట్ నంబర్,వీసా వివరాలు,దేశం పేరు,భారతదేశానికి వచ్చిన తేదీ,బస ప్రారంభించిన తేదీ,గది లేదా వసతి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అనంతరం శుక్రవారం జరిపిన సమావేశంలో పలు లోపాలను గుర్తించారు.చాలామంది వసతి యజమానులు ఫోరం సీ అవసరాన్ని గుర్తించలేకపోవడం,ఆన్లైన్ సబ్మిషన్ కు సంబంధించి సాంకేతిక అవగాహన లోపం , విదేశీయుల రిజిస్టర్లను నవీకరించడంలో ఆలస్యం, కొన్ని హొటల్స్, విద్యాసంస్థలు నిబంధనలను నిర్లక్ష్యం చేస్తున్నట్లు,సమాచార సరఫరాలో సమన్వయం లోపాలను గుర్తించారు.. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలు సూచనలు అందించారు.భూటాన్, నేపాల్ పౌరులతో సహా అన్ని జాతీయులకు ఫోరం సీ తప్పనిసరి అని తెలియజేశారు.ఒక విదేశీ విద్యార్థి విద్యా సంస్థలో చేరుతున్నప్పుడు ఎఫ్ ఆర్ ఆర్ ఓ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు.సంబంధిత సంస్థ %ూ% ఫారమ్‌ను రూపొందించడానికి ఎఫ్ ఆర్ వో/ఎఫ్ ఆర్ వోతో రిజిస్టర్ చేసుకోవాలి లేదా రిజిస్ట్రేషన్ కోసం మరియు యూజర్ ఆధారాలను పొందడానికి ఆన్‌లైన్‌లో ఫారమ్‌ను నింపిన తర్వాత అన్ని సంబంధిత పత్రాలతో ఎఫ్ ఆర్ వో/ఎఫ్ ఆర్ ఆర్ ఓని సంప్రదించాలన్నారు.టూరిస్ట్ వీసా (ఇ–టీవీ/స్టిక్కర్ టూరిస్ట్ వీసా లేదా రెండింటి కలయిక)పై ఉన్న విదేశీయుడు ఒక క్యాలెండర్ సంవత్సరంలో అంటే జనవరి నుండి డిసెంబర్ వరకు మొత్తం 180 రోజుల కంటే ఎక్కువ ఉండకూడదన్నారు. యూఎస్ఏ, కెనడా , జపాన్ జాతీయులకు, వీసా (ఇ–టీవీ లేదా స్టిక్కర్ టీవీ)లో ప్రతి బస ఒకేసారి 180 రోజులకు మించకూడదని స్పష్టంగా ఆమోదించబడింది.



ఇతర దేశాలకు, బస వ్యవధి 45 రోజుల నుండి 90 రోజులకు పరిమితం చేయబడిందనీ సూచించారు..విదేశీయులు ఈ షరతులలో దేనినైనా ఉల్లంఘించడం వలన అది గడువు ముగిసినట్లుగా పరిగణించ బడుతుందని, తదనుగుణంగా జరిమానా విధించబడుతుందన్నారు.రెస్టారెంట్లు, స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు / గాయకులు / బార్టెండర్లు / వంటగది / సేవ / హౌస్ కీపింగ్ / ప్రార్థనా స్థలాలను సందర్శించే మత పెద్దలు మొదలైన వాటిలో పనిచేసే విదేశీయులు ఎఫ్ ఆర్ వో వద్ద నమోదు చేసుకోవాలన్నారు. యాజమాన్యం కూడా అదే నిర్ధారించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ లేని చాలా మంది విదేశీయులు తమ విదేశీ స్నేహితులతో అద్దె ఇళ్ళు, ప్రైవేట్ హాస్టళ్లు మొదలైన వాటిలో ఉంటున్నట్లు గమనించబడిందనీ, అలాంటి అన్ని అనుమానిత కేసులను సమీప పోలీస్ స్టేషన్ / స్పెషల్ బ్రాంచ్‌తో తనిఖీ చేయాలని ఆదేశించారు.ఎక్స్‌పోలు, ఎగ్జిబిషన్‌లను నిర్వహించే అన్ని సంస్థలు , ఈవెంట్ నిర్వాహకులు విదేశీయులు సమర్పించిన పత్రాలు చెల్లుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అన్ని విదేశీయుల గురించిన వివరాలను స్పెషల్ బ్రాంచ్ లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకున్నదిగా కూడా నిర్ధారించుకోవాలన్నారు.ఏవైనా అంతర్జాతీయ సమావేశాలు/సమ్మిట్‌లు జరిగినప్పుడు, హొటల్ యాజమాన్యాలు అన్ని విదేశీయులు/ప్రతినిధుల వివరాలను స్పెషల్ బ్రాంచ్‌కు ముందుగానే సమర్పించాలని నిర్వాహకులకు తెలియజేయాలన్నారు.ఫంక్షన్ హాళ్లు / వివాహ మందిరాల నిర్వహణ, విదేశీయుల సందర్శన / హాజరు గురించి నిర్వాహకులు ముందుగా స్పెషల్ బ్రాంచ్‌కు తెలియజేయాలని తెలిపారు. ట్రైనింగ్ , టెక్నికల్ సహాయాన్ని స్పెషల్ బ్రాంచ్ అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ఈ సందర్భముగా సిపి తెలియజేశారు.పోలీసులు సూచించిన సమాచారాన్ని సమర్పించని ఎడల ఫార్మర్స్ యాక్ట్, 1946 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫార్మర్స్ రూల్స్, 1992 ప్రకారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలియజేశారు.విదేశీయుల భద్రత మరియు దేశ భద్రత పరిరక్షణలో ప్రతి వసతి యజమాని బాధ్యతగా వ్యవహరించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలియజేశారు.అనంతరం నగరంలో ఏ.యు, గీతం, విజ్ఞాన్ వంటి విద్యా కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు సరైన వాహన రికార్డులు కలిగి ఉండాలని, వారు సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తద్వారా వారు ప్రమాద బీమాకు అర్హులుగా ఉంటారని, అదేవిధముగా వారు విడిది చేయు ప్రాంతములో వాహన కొనుగోలు నిబంధనలకు లోబడి ఉండాలని మరియు ఇతర రోడ్డు సేఫ్టీ అంశాలపై విదేశీ విద్యార్థులకు, ఇతర విదేశీయులకు సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ అవగాహన సమావేశం నందు విదేశీయులు , నగర ఉన్నతాధికారులతో పాటుగా బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అధికారులు, పలు విద్యా కేంద్రాల విదేశీ విద్యార్థుల సంబంధిత డీన్ లు , స్పెషల్ బ్రాంచ్ అధికారులు, అన్ని సబ్ డివిజన్ ఏ.సి.పి లు, అన్ని స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు , హొటల్స్, గెస్ట్ హౌస్లు, హెూమ్ స్టేలు, ప్రైవేట్ వసతుల యజమానులు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.









## అనంతపద్మనాభస్వామికి ప్రత్యేక ఏకాదశి పూజలు

పద్మనాభం, మే 23, ప్రభాతవార్త :
మండలంలో పద్మనాభం గ్రామంలో కొండపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామికి శుక్రవారం భక్తులు ప్రత్యేక ఏకాదశి పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు పవన కుమార్ స్వామివారికి



ఏకాదశి సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. అయితే సుమారు సంవత్సరం కిందట నుండి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా ఆలయాన్ని మూసివేసారు. ఇటీవల ఈ ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో పాలకులు ప్రారంభించారు. ఇటీవల పూర్తయిన ఘాట్ రోడ్డును కూడా పాలకులు వినియోగంలోకి తీసుకొచ్చారు. అప్పటితో అనంతుని ఆలయానికి భక్తుల రద్దీ పెరుగింది. ప్రతి శనివారం రాత్రి ఆలయంలో స్థానిక భక్తబృందం భక్తి గీతాలను ఆలపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, పద్దు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వేస్టేషన్లో డిఆర్ఎం తనిఖీలు

గాజువాక,మే 23,ప్రభాతవార్త:



వాల్తేరు డివిజన్ రైల్వే జనరల్ మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్–1 కె. సందీప్ బ్రుందం తూర్పు తీర రైల్వే దువ్వాడ స్టేషన్లో అమృత భారత్ పథకం క్రింద జరుగుతున్న పునరాభివృద్ధి పనులను శుక్రవారం తనిఖీ చేశారు. ప్రధాన రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించి, ప్లాటుఫారమ్–1 వద్ద భవన నిర్మాణం, 12అడుగుల వెడల్పుగల ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, సుందరీకరణ, ప్లాటుపారమ్4 వైపు ఉన్న రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ప్లాటుపారమ్పై ఉన్న దుకాణదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా జడ్ఆర్యూసిసి సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాషువా, కామేశ్వరరావు డిఆర్ఎం, సీనియర్ డిసిఎం–1లను ఘనంగా సత్కరించి వినతి పత్రం సమర్పించారు. విశాఖ–తిరుపతి విశాఖపట్నం ఎసి డబుల్ డెక్కర్ రాత్రి ఎక్స్ ప్రెస్ ట్రైన్ నం.22707–08లో తాత్కాలికంగా లేదా శాస్వతంగా 2ఎసి, 3ఎసి, 3ఇ కోచ్లను చేర్చాలని, దువ్వాడ రైల్వే స్టేషన్లో కోచ్లకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడం, కోచ్ నిర్వహణ సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. బౌద్ధకొండ ప్రాంతంలో నీటి సరఫరాతో పచ్చదనం పెంపకం, పిఎఫ్ 4 వద్ద లోకాస్ట్ దుఖాణాల ఏర్పాటు, రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సర్కిల్ సుందరీకరణపై డిఆర్ఎం అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎంతో పాటు కె.సందీప్, ఆర్పిఎఫ్ సర్కిల్ ఇనస్పెక్టర్ రమణ, దువ్వాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్(సౌత్) సాయినువాబ్నాథ్, ఐఒడబ్ల్యూ శ్రీనివాసులు, రవికిరణ్, ఎలక్ట్రికల్ డి.వి.రమణ, ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, మానవ వికాస్: మానవత, స్పందన చేయూత ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సమితి, ఇతరులు ప్రపంచ పర్యావరణ దినోత్సవవం ప్రచార సందర్భంగా ఈ నెల 25 ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించే ర్యాలీ, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలకు కె.సందీప్ సీనియర్ డిజియం1 అనుమతి ఇచ్చారు.

## ఆర్కె బీచ్‌లో యువకులను కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డ్స్



విశాఖపట్నం మే 23 ప్రభాతవార్త
ఆటవిడుపుగా ఆర్కే బీచ్ లో స్నానానికి దిగి మునిగిపోతున్న యువకులను జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ కాపాడారని జీవీఎంసీ ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆటవిడుపుగా గడిపేందుకు హైదరాబాదు నుండి విశాఖపట్నం 8 మంది యువకులు వచ్చారని వారు విశాఖపట్నం ఆర్కే బీచ్ లో స్నానానికి సముద్రంలోనికి వెళ్ళగా వారిలో షబ్బీర్ 19, అబ్బాస్ 18, ఇద్రస్ 16, హుస్సేన్ 18 అను నలుగురు యువకులు సముద్ర అలల తాకిడి కారణంగా మునిగిపోతున్న వారిని జీవీఎంసీ బీచ్ లైఫ్ గార్డులు ఎం.ధనరాజు, ఎం.నవీన్, వి. ఆనంద్, సిహెచ్ .లక్ష్మణ్ రావు, కే .పి .ఎస్ వాసు లు కాపాడి వారిని బయటికి తీసుకువచ్చిన అనంతరం వారిని పోలీసులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత వారిని పంపడం జరిగిందని తెలిపారు.

## టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)
నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం ప్రశాంతముగా ఉండేలా క్రైమ్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్లను సిపి శంఖబ్రత బాగ్చి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే.. అందులో భాగంగా శుక్రవారం



రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆయన సందర్శించారు.. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించారు. స్టేషన్ పరిధిలో గల సమస్యలు, కేసుల రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

## 20 పడకలతో విమ్స్‌లో కోవిడ్ వార్డు సిద్ధం

**అందుబాటులోకి కోవిడ్ రాపిడ్ కిట్స్, మందులు**
**కొత్త కోవిడ్ వైరస్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**
**విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు**



ఆరిలోవ, మే 24 , ప్రభాతవార్త
మూడేళ్ల కిందట ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మరో రూపాంతరం చెంది విజృంభిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు. సరికొత్త వేరియంట్ జెఏన్ 1, ఎల్ ఎఫ్ 7, ఎన్ బి 1.8 ఆందోళన కలిగిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విమ్స్ ఆస్పత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డు సిద్ధం చేసినట్లు తెలిపారు. నగరంలో ఒక కేసు నమోదు కావడంతో కోవిడ్ వైద్య పరీక్షల నిమిత్తం రాపిడ్ కిట్లను కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. రాపిడ్ కిట్ లో పాజిటివ్ అని వస్తే వెంటనే ఆర్టిపిసిఆర్ పరీక్షలకు పంపించి కోవిడ్ నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా కోవిడ్ రోగులకు వైద్యం అందించేందుకుగాను వైద్యులకు సిబ్బందికి పిపి కిట్లను, రోగులకు అవసరమైన మందులను సమకూర్చుకోవడం జరిగిందన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భౌతిక దూరం పాటిస్తూ సామూహిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కోరారు. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇళ్లకే పరిమితం అవ్వాలన్నారు.అత్యవసరం మినహా సరదాల కోసం బయట తిరగరాదన్నారు. మాస్కుల వినియోగం, నిరంతరం శానిటేషన్ చేసుకోవడం తప్పనిసరి అని సూచించారు.




# నేరాల నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

## - బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్‌దిమంత్ సీఐ విజయ్‌కుమార్

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన నేరసమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సమీక్ష చేయబడింది. ముఖ్యంగా: పాత పెండింగ్ కేసులు, ఎన్.డి.పి.ఎస్ కేసులు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులపై సమీక్ష జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారుల నుండి సమగ్ర సమాచారం తీసుకొని, కేసుల త్వరిత ఛేదనకు కావలసిన సూచనలు అందించారు. అరెస్టులు, చార్జ్‌షీట్లు, సమన్లు త్వరితంగా పూర్తి చేయాలని, న్యాయస్థానాల్లో నేరస్తులకు శిక్ష పడేలా పటిష్ట ఆధారాలతో కేసులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. అన్ని కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గస్తీలు ముమ్మరం చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ విస్తృతంగా నిర్వహించాలన్నారు.



అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ డివైస్ ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. డయల్ 112 కాల్స్‌కు త్వరిత స్పందన ఉండేలా శిక్షణతో కూడిన టీమ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు భరోసా కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా పాల్పడుతున్న స్మగ్లర్ల ఆస్తుల జప్తుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన వారిని డిఅడిక్షన్ సెంటర్లకు చేర్చేందుకు కుటుంబాలను చైతన్యపర్చాలి. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో యాక్ట్, మహిళా చట్టాలపై మరియు సైబర్ నేరాలపై విద్యార్థులలో అవగాహన కల్పించాలన్నారు. పేకాట, కోడిపందేలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలి. గ్రామ సందర్శనలు చేసి నేరప్రవర్తన గలవ్యక్తుల స్థితిగతులను తెలుసుకోవాలని అన్నారు. ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్‌లో ప్రతిభ కనబర్చిన అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.ఎస్.ఎన్.వి .ప్రసాదరావు, కె.జగదీశ్వర రావు, తదితరులకు ప్రశంసలు అందించబడినాయి. అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టి.వి.విజయ్ కుమార్ "బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది మంత్"గా ఎంపికయ్యారు. మొత్తం 56 మంది పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డులు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో అనకాపల్లి డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి.మోహన రావు, నర్సీపట్నం డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, పలువురు ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో బహుళ ప్రయోజనాలు

### - ఎంపిడీవో సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి

**నక్కపల్లి, ప్రభాతవార్త**




యోగా చేయడంలో పిల్లల నుంచి పెద్దల వరకూ బహుళ ప్రయోజనాలు కలుగుతాయని నక్కపల్లి ఎంపీడీవో డీ సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి చెప్పారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని, యోగా మాసోత్సవాలపై శుక్రవారం నక్కపల్లిలో అవగాహనా సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల వత్తిడిని అధిగమించవచ్చునని, వత్తిడి లేనప్పుడు ప్రశాంతత వుంటుందన్నారు. రోజూ క్రమం తప్పకుండా యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విశాఖ కేంద్రంగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. యోగా ప్రోటోకాల్ ప్రకారం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి మండలంలో విస్తృతంగా పలు యోగా శిక్షణా కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వేంపాడు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కె.రఘు. గొడిచెర్ల పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి సంధ్య, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, ఏపీవో భాగ్యవతి, యోగా శిక్షకులు దవరసింగి రాంబాబు, డీఎన్ వీ సాయి. నరసమ్మ, పలువురు మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు దరఖాస్తులు పంపిణీ

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**



స్థానిక రాజీవ్ గాంధీ ఆర్. ఇ. సి. ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 160, 729ల ప్రకారం కశింకోట, అనకాపల్లి, మునగపాక, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన వినియోగదారుల పిల్లల కొరకు మరియు సంస్థ ఉద్యోగుల పిల్లల కొరకు కేటాయించిన 50 శాతం సీట్లలో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల విక్రయం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి ప్రసాద్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయు ప్రభుత్వ పాలిసెట్ కౌన్సిలింగ్ లో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించిన అనంతరం, పూరించిన దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తి గల వినియోగదారులు కళాశాల పని వేళలో దరఖాస్తులను పొందవచ్చు అని తెలియ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తింపు జరుగుతుంది పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. ఉమా శంకర్, అసోసియేట్ ప్రిన్సిపల్ కర్రి శివ, విభాగాధిపతి గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ శ్రమ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

**చోడవరం, మే 23, ప్రభాతవార్త**



ఈ శ్రమ కార్డులు, ఉపాధి హామీ గుర్తింపు కార్డులు కోసం ఉపాధి శ్రామికులు దరఖాస్తు చేసుకోవాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ గురువారం సాయంత్రం తెలిపారు. ఈ కార్డు పొందిన లబ్ధిదారులు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతాదని పేర్కొన్నారు. 60 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు 3000 రూపాయలు చొప్పున కార్మిక పెన్షన్ కూడా అందిస్తారని కాబట్టి ఈ అవకాశాన్ని చోడవరం ప్రాంతం కార్మికులందరూ సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా చోడవరం తామరచెరువు వీధిలో గల ఉపాధి శ్రామికులకు దరఖాస్తులు అందజేశారు.

## వేగుళ్ల లీల కృష్ణను సత్కరించిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రధాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన వేగుళ్ల లీల కృష్ణను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు శుక్రవారంమర్యాద పూర్వకంగా కలిసి సత్కరిం చారు.

## రేషన్ ఎండియు వాహనాలు రద్దు చేయడంపై డీలర్లు హర్షం

**నర్సీపట్నం, మే 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ ఎండియు వాహనాలు రద్దు చేయడంపై డీలర్లు హర్షం వ్యక్తం




చేశారు.శుక్రవారం గొలుగొండ డీలర్ ఆసోసియేషన్ అధ్యక్షులు దళ్ళే కొండబాబు, మండల సెక్రెటరీ ఎం.స్వామి నాయుడులు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్రను కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ వాహనాలను రద్దు చేసి మళ్లీ చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న నిర్ణయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతో పాటు అనేక సమస్యలు ఉత్పన్న మయ్యాయన్నారు. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేయాలనే నిర్ణయం ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గండం దొరబాబు జిల్లా సెక్రెటరీ అల్లాడు సురేష్ నాయకులు రేషన్ షాప్ డీలర్ పాల్గొన్నారు.

# దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## - నక్కపల్లిలో దళిత సంఘాలు భారీ ర్యాలీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలం లోని డొంకాడ గ్రామంలో దళితులు పై గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసి ఆరు రోజులు అవుతున్న నేటికి నిందుతులను అరెస్టు చేయకపోవడాన్ని నిరశిస్తూ శుక్రవారం నక్కపల్లిలో దళిత సంఘాలు, నాసా సంస్థ,వామ పక్ష పార్టీ లో ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ నక్కపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ వద్ద నుండి జాతీయ రహదారిపై తహశీల్దార్ కార్యాలయం వరకు దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చేరుకుంది. అనంతరం తహశీల్దార్ నరసింహామూర్తికి బాధితులతో పాటు వామపక్షాల నాయకులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీ సందర్భంగా ముందు గా నక్కపల్లి ఎస్సై సన్నిబాబుని దళిత సంఘాలు నాయకులు కలిసి దళితులు పై దాడి జరిగి ఆరు రోజులు అవుతున్న నేటికి నిందుతులను ఎందుకు అరెస్టు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇచ్చిన ఫిర్యాదుకు అనుగుణంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నాన్ బెయిలబుల్ సెక్షన్లు వేయకుండా,అన్ని బెయిలబుల్ సెక్షన్లు వేసి నిందుతులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎఫ్ఐఆర్‌లో సెక్షన్లు మార్పు చేసి వెం టనే నిందుతులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ సన్నిబాబు మాట్లాడుతూ ఈ విషయాలు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. అనంతరం తహశీల్దార్ నరసింహ మూర్తితో దళిత సంఘాలు నాయకులు మాట్లాడుతూ డొంకాడ దళితులపై దాడి జరిగి ఆరురోజులు, నర్సీపట్నం డిఎస్పి విచారణ జరిపి మూడురోజులు అవుతున్న నిందుతులను అరెస్టు చేయలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దళితులు




భయం భయంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే దళితులకు పనులు కల్పించాలని, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ స్పందిస్తూ వెంటనే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని,దళితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ శాంతియుత ర్యాలీ కార్యక్రమంలో బి.కళ్యాణరావు, ప్రభాకరరావు, నాసా సంస్థ అధినేత సోనీవుడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, రాము నాయుడు, సుబ్బన్న, చిరంజీవి, శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఏసు, చిన్న, రాజేష్, కన్నబాబు, అప్పారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేతల చిత్రపటాలకు పాలాభిషేకం.. ఆనందంలో రేషన్ డీలర్లు





**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్రంలో రేషన్ డిపోల ద్వారా తిరిగి మళ్లీ రేషన్ సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి గోదాం వద్ద శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనితమ్మ , పౌరసర శాఖమంత్రి నాదెండ్ల మనోహర్, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌ల చిత్రపటాలకు నక్కపల్లి మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ అభినందనలు తెలుపుతూ పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండలం రేషన్ డీలర్స్‌కు మా షాపులు మాకు మళ్లీ అప్పగించినందుకు కూటమి నాయకులకు మా అందరి తరపున మా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సంఘ నాయకులు నల్లల్ల ఈశ్వరరావు, కొప్పిశెట్టి హరిబాబు, పెదకాపు,దొరబాబు, పిక్కి గంగరాజు,సందీప్ కుమార్, మణిదీప్, వెంకటలక్ష్మి,అప్పయ్యమ్మ, నాగమణి, మాధవ, కృష్ణ, దేవుడు, గణేష్, రమణ, తాతారావు, పాపారావు, ప్రసాద్, సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి టిడిపి కన్వీనర్ గా ఎంపికైన కొప్పిశెట్టి వెంకటేష్ ను డీలర్లు ఘనంగా సత్కరించారు.

# మీ చిన్నారుల బంగారు భవిష్యత్‌కు మా భరోసా



**రోలుగుంట, మే 23, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025- 26కు అడ్మిషన్లు జరుగుచున్నవి. 3.4.5 తరగతులకు స్మార్ట్ టి.వి.ల ద్వారా హైస్కూల్ ఉపాధ్యాయులచే బోధన100 ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన మా పాఠశాల ప్రత్యేకతలు.క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించుట.నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ప్రతీ తరగతికి ఫ్యాన్లు,లైట్లు కలిగిన విశాలమైన తరగతి గదులు. ఎల్ఎఫ్ఎఫ్‌పి.లు మరియు స్మార్ట్ టీ.వి.ల ద్వారా విద్యా బోధన నవోదయ, ఎన్ ఎం ఎం ఎస్,ఎన్ టి ఎస్ ఈ, వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ,సువిశాలమైన ఆటస్థలం కలిగి స్పై మార్షల్ ఆర్ట్స్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో, రెజ్లింగ్, కబడ్డీ, ఖోఖో, ఎత్లటిక్స్, సవర్ బిల్టింగ్ వంటి క్రీడలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ విద్యార్థిని, విద్యార్థులకు ఆర్ ఓ సిస్టమ్ ద్వారా మంచినీటి సదుపాయం, మరియు పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం,టీ వో ఈ ఎఫ్ఎల్ విద్యా బోధన ద్వారా ఇంగ్లీష్ నందు ప్రావీణ్యం పెంపొందించుట, ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులచే అగ్రికల్చర్, హెల్త్కేర్ ట్రేడ్లో బోధన,వికలాంగ విద్యార్థులకు ఎస్.ఏ (స్పెషల్ ఎడ్యుకేషన్) ద్వారా బోధన మరియు వికలాంగ విద్యార్థులకు పరికరాలు, ట్యాబ్లు ద్వారా శిక్షణ పాఠశాల గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, మ్యాచ్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్లు ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించే దిశగా జిల్లా, మండల స్థాయిలో అత్యధిక మార్కులు, ఐఐ టి వెటర్నరీ, అగ్రికల్చర్, వివిధ కోర్సులలో సీట్లు సాధించే విధంగా బోధించడం మా పాఠశాల ప్రత్యేకత,మా పాఠశాల విద్యార్థులకు అంద ప్రోత్సహకాలు 1) 2 జతల యూనిఫారం 2). స్కూల్ బ్యాగ్, బెల్ట్, సూ 3) బై లింగ్వల్ పాఠ్యపుస్తకాలు 4) మాస్టర్ సైజు నోటు బుక్స్ 5) రక్తహీనత ఉన్నవాటికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లు 6) రుచికరమైన మధ్యాహ్న భోజనం 7) వారానికి 5 గుడ్లు, 3. చిక్కీలు 8) వారానికి 3రోజులు రాగిజావ 9) ఉచిత కంటి ఆరోగ్య పరీక్షలు 10) ఆడపిల్లలకు ఉచిత శానిటరీ నేప్కిన్స్ 11) టాబ్ బైజుస్ కంటెంట్, 12) ఐ ఎఫ్ పిల ద్వారా బోధన 13)టిఓఇఎఫ్ ఎల్ ఇంగ్లీష్ విద్య బోధన ఉంటుందని యంఇఓ పి జాన్, పి జగ్గారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌లు తెలియజేశారు.



## సమస్యల పరిష్కారానికి మన స్థాయి కోర్ కమిటీ

**కసింకోట, మే 23, ప్రభాతవార్త**

కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో మండల్ లెవెల్ అధికారుల, పంచాయతీ కార్యదర్శులు అందరితో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈనెల 21 నుండి జూన్ 21 వరకు జరుగు యోగాంధ్ర కార్యక్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని తనుజరాని తహసీల్దార్ జి సత్యనారాయణ, ఎంపీడీఓ వీరి రవికుమార్, మండల ఎడ్యుకేషన్ అధికారులు కేవీ సురేష్, మూర్తి, వివిధ శాఖలమండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## కలెక్టర్ చేతులు మీదుగా త్రిచక్ర వాహనం వితరణ

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వినతి మేరకు అచ్యుతపురం సెజ్ లో ఉన్న టొయోటా రేర్ ఎర్త్ జపాన్ కంపెనీ వారు సిఎస్ఆర్ నిధులతో త్రిచక్ర హోండా యాక్టీవ్ వాహనన్ని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో రావికమతం మండలం రోచుపణుకు గ్రామనికి చెందిన విభిన్నప్రతిభవంతుడైన తూర్రి రవి లబ్ధిదారుడికి కలెక్టర్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ సుధాకర్, కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్, కంపెనీ క్వాలిటీ కంట్రోల్ హెడ్ఆర్ రవికుమార్ పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు తీరుపై చైర్మన్ లంక దీనకర్ సమీక్ష

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**

జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులపై శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు తీరుపై చైర్మన్ లంక దినకర్ సమీక్షించనున్నాట్లు ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 24వ తేదీ శనివారం ఉదయం 10.30 గం.లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో అమలు అవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, పీఎం గ్రామీణ సడక్ యోజన, వ్యవసాయం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు టిడ్కో గృహాలు, అమృత్ 1.0 మరియు 2.0, లాఖ్ పతి దీదీస్, ఎస్.హెచ్.జీలకు డ్రోన్స్, విశ్వకర్మ, పీఎం స్వనిధి, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం సూర్యఘర్ మరియు కుసుమ్ తదితర పథకాల అమలు తీరును సంబంధిత అధికారులతో చైర్మన్ సమీక్షించనున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన, ఎరువుల సబ్సిడీ, జాతీయ గోకుల్ మిషన్ పాల ఉత్పాదకత మరియు ప్రస్తుత స్థితిగతులపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వీటితో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి కార్యకలాపాలు, పారిశ్రామిక పార్కులు, మున్సిపాలిటీల పరిధిలోని మురికివాడల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర అంశా లపై సమీక్ష జరగనుందని కలెక్టర్ తెలియజేసారు.

## ఎందరికో ఉపాధి చూపిస్తూ ఆపద్బాంధవుడుగా మారిన వెలగా వెంకటకృష్ణారావు

**నర్సీపట్నం, మే 23, ప్రభాతవార్త**



టిడిపి యువ నాయకుడు, పారిశ్రామికవేత్త వెలగా వెంకటకృష్ణారావు నాత వరం మండలంలో తెలియని వారు ఎవరు ఉండరు. ఈయన గత 14 సంవత్సరాలుగా మండలంలో వివిధ ప్రాంతాల్లో జీడిపిక్కల పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. నాతవరం మండలం శృంగవరం, ఎంబి, పట్నం, నాతవరం, మర్రిపాలెం గ్రామాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 500 మహిళలకు పైగా ఫ్యాక్టరీల్లో ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఉపాధి కోసం వచ్చే వారిని కాదనకుండా వారికి ఉపాధి చూపించడం, పని రాని వారికి స్వయంగా శిక్షణ ఇవ్వడం చేస్తున్నారు. ఈయన ఎన్నో కుటుంబాలకు ఉపాధి చూపిస్తూ అందరి మన్ననల పొందుతూ ఆపద్బాంధవుడిగా మారారు.




## అత్యంత వైభవంగా శాంతి కళ్యాణం.. శాంతి హోమం

**పాడేరు,మే23, ప్రభాతవార్త**

అర్చక అకాడమీ మాజీ డైరెక్టర్ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలం సుకూరుపుట్టు గ్రామం సూర్యనగరం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో అర్చక సంఘం, విశ్వహిందూపరిషత్ అధ్యక్షులు కూడా రామకృష్ణ పరమ హంస పర్యవేక్షణలో శాంతి కళ్యాణం,శాంతి హోమం అత్యంత వైభవంగా వేలాది భక్తుల సమక్షంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ శాంతి కళ్యాణం,శాంతి హోమం ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రో పేతంగా ఘనంగా నిర్వహించారు.అర్చక అకాడమీ మాజీ డైరెక్టర్ కృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రపంచ మంతా అశాంతి.దేశమంతా యుద్ధ భయాందోళనలో ఉన్నందున భారత దేశం క్షేమం,రక్షనార్థం లోక శాంతి కొరకు,దేశ సైనికులు క్షేమంగా ఉండాలని స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ ఏకాదశి రోజున శాంతి కళ్యాణం,శాంతి హోమం అర్చక సంఘం అధ్యక్షులు రామకృష్ణ పరమ హంస బృంద సభ్యులు సహకారంతో నిర్వహించినట్టు మాజీ డైరెక్టర్ కృష్ణశర్మ పేర్కొన్నారు.హోమం అనంతరం భారీ అ న్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి పాడేరు ఏజెన్సీ లో ఉన్న 11మండలాల నుండి అర్చకులు,భక్తులు అధిక సంఖ్యలో విజయవంతం చేసారు.





## సాయ్ అకాడమీలో వాలీబాల్ శిక్షణకు ఎంపికలు

**- జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహన్ రావు**

**పాడేరు, మే 23, ప్రభాతవార్త**

స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలో వాలీబాల్ శిక్షణకు బాలురు, బాలికల ఎంపికలకు ఆసక్తి గల క్రీడాకారులు జూన్ రెండవ తేదీన జరుగు ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ అధికారి ఎ. జగన్మోహనరావు ప్రకటనలో పేర్కొన్నారు.190 సెంటి మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తు కలిగిన 14 - 16 మధ్య వయస్సు గల బాలురు, 16 సంవత్స రాలు దాటిన బాలురు రెండు కేటగిరీలలో, 170 సెంటి మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తు కలిగిన 14 - 16 మధ్య వయస్సు గల బాలికలు, 16 సంవత్సరాలు దాటిన బాలికలు రెండు కేటగిరీలలో ఎంపిక చేయబడతారని, అదేవిధంగా ఆటలో అనుభవం లేకపోయినప్పటికీ అసాధారణ ఎత్తును పరిగణలోకి తీసుకుంటారని ఆయన వివరించారు. కావున అర్హత ఆసక్తి గల క్రీడా కారులు, క్రీడాకారిణిలు వారి వారి ఆదార్, పుట్టిన తేదీ ధృవీకరణ, ఐదు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, మెడికల్ ఫిట్నెస్ ధృవీకరణలతో జూన్ రెండవ తేదీ న ఉదయం ఏడు గంటలకి విశాఖపట్నం అక్కయ్య పాలెంలో గల పోర్ట్ స్టేడియం వద్ద హాజరు కావలసినదిగా జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగన్మోహనరావు తెలియజేసారు. వివరాలకు 9491607748 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరికి యత్నం.. నిలిచిన తాగునీటి సరఫరా

**డుంబ్రిగుడ, రూరల్ మే 23, ప్రభాతవార్త**



మండలంలోని కించుమండలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ చోరికి యత్నించారు. రక్షిత నీటి సరఫరాకు ఉపయోగకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరి చేసేందుకు అర్ధరాత్రి యత్నించి కిందకు దించారు. స్థానికులు మేలుకోవడంతో దుండగులు పరుగులు పెట్టి విడిచి వెళ్లిపోయారు. రక్షిత తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. మరమ్మతుకు స్థానిక సర్పంచి చెల్లమ్మ విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. కరోనా సమయంలో అదునుగా చేసుకున్న దుండగులు జైపూర్ కూడలి, సాగర, కితలంగి పంచాయతీ పరిధి గ్రామంలో చొరబడి ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరి చేశారు. నాలుగేళ్ల తర్వాత దుండగులు చొరబడడంతో గిరిజనులు భయందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చోరిలు చేసే దుండగులపై నిఘా పెట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి

**డుంబ్రిగుడ రూరల్, మే 23, ప్రభాతవార్త**



మండలంలోని కంద్రుం పంచాయతీ జాకరవలస గ్రామంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు చేపడుతున్న పోరపు కొండలరావు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందారని బాధిత కుటుంబీకులు తెలిపారు. మృతదేహాన్ని బాధిత ఉపాధ్యాయుడి స్వగ్రామం ఒనభంగిలో అంతక్రియలకు తరలించారు. ఉపాధ్యాయుడి మృతి విషయాన్ని తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, యూటీఎఫ్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేరుకుని బాధిత కుటుంబానికి పరామర్శించారు. బాధిత ఉపాధ్యాయుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## కడుపు నొప్పి తాళలేక యువకుడు మృతి?

**కొయ్యూరు, మే 23, ప్రభాతవార్త**



మండలంలోని మర్రివాడ పంచాయతీ, తాళ్లపాలెం గ్రామానికి చెందిన సెగ్గే సింహాచలం(20) అనే యువకుడు కడుపునొప్పి తాళలేక శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు సెగ్గే సింహాచలం సుమారు నెల రోజుల క్రిందట నుండి కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్టు తెలిసింది. అయితే ఎట్టకేలకు కడుపు నొప్పి బాధ భరించలేక శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. ఇంకా వివాహం కాని యువకుడు అకాల మృతి చెందడంతో కుటుంబీకులు, గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## నర్సింగపేటలో జెకె సిటీ ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు

**చింతూరు, మే 23, ప్రభాతవార్త**




మండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ నర్సింగపేట గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సమస్యను ప్రజలు విన్నవించగా శుక్రవారం నర్సింగ్ పేట గ్రామంలో జెకె సి.టి ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి రిగ్గును వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింగ పేట గ్రామస్తులు సన్యాసిరావు, డి శ్రీను, శేఖర్, రమేష్, ట్రస్ట్ సభ్యులు షారుక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఆటోను డీ కొన్న గేదె

**రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త**

గురువారం రాత్రి జడ్డంగి గ్రామ జాతీయ రహదారిపై కొయ్యూరు నుండి రంగంపేట మండలం సుభద్రపేట గ్రామంకు వెళుతున్న ఆటో ను గేదె డీ కొట్టింది. పడిపోయిన గేదె పైకి లేచే ప్రయత్నంలో ఆటో తాడు గేదె కొమ్ముకు తగిలి ఆటోను పక్కకు లాక్కుపోయింది. ఈప్రమాదంలో ఆటో ముందు భాగం నుజ్జు అయ్యి చక్రం అడ్డు తిరిగిపోయింది. కాకినాడ జిల్లా రంగంపేట మండలం సుభద్రపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ శ్రీనివాస్ (30) సం.చాతి భాగం, చేయికి గాయాలు కావడంతో హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు జడ్డంగి పి. హెచ్. సి కి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసారు. కుటుంబీకులు స్వగ్రామం తీసుకొని వెళ్లారు.

## ఫిర్యాదుల పరిష్కార వివరాలు ఫిర్యాదుదారునికి తెలియజేయాల్సిందే

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, మే 23, ప్రభాతవార్త**



ప్రతి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో ప్రతి సోమవారం రంపచోడవరం ఐటీడీఏలో, ప్రతి బుధవారం చింతూరు ఐటీడీఏ లో నిర్వహించు"మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో మీకోసం కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు ప్రతి సోమవారం వారి వారి కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో అర్జీలు స్వీకరించి ఆన్లైన్ నందు నమోదు చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా అర్జీ పరిష్కార వివరాలు అర్జీదారునికి తెలియ జేయాలని ఆదేశించారు. ప్రతి అర్జీని సకాలంలో నాణ్యవంతంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై అలసత్వం వహించినా, నిర్లక్ష్యం చేసినా, పరిశీల్నిచకుండా నామమాత్రపు పరిష్కారాలు చేసినట్లు రుజువైతే, సంబధిత అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఫిర్యాదు పరిష్కార వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1100 అర్జీదారులు వారి యొక్క అర్జీ పరిష్కార, పరిష్కారం కాని వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చాన్నారు. ప్రజలు ఈ విషయం గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల సిబ్బందితో యోగా స్వర్ణాంధ్ర లో భాగంగా ఈ నెల 21 నుండి వచ్చే నెల 21 వరకు జరుగుతున్న యోగంధ్రలో అన్ని శాఖలు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రతి రోజూ ఒక శాఖ తరుపున వారి వారి సిబ్బంది యోగ సాధనలో పాల్గొనేలా చూడాలని సూచించారు. యోగ సాధన జీవితంలో ఒక భాగం కావాలన్నారు. మాస్టర్ ట్రైనీల ఎంపిక, ప్రతి సచివాలయం నుండి ఏడుగురు ట్రైనర్ల ఎంపిక వేగవంతం చేసి యోగ సాధకులకు పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా యోగ సాధనకు ఆన్లైన్ నమోదులు పెరగాలన్నారు. వేసవి శిక్షణా శిభిరాలను సద్వినియోగం చేసుకోండి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు. జిల్లాలో 16 క్రీడాంశాలలో 50 శిక్షణా శిభిరాలను నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణా శిభిరాలు నిర్వహిస్తున్న శిక్షకులకు సుమారు రూ.2.50 లక్షల విలువ గల వివిధ రకాల క్రీడా పరికరాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా పరికరాలను దుర్వినియోగం చేయకుండా క్రీడలకు వినియోగించాలని ఉత్తమ శిక్షణలు అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కలెక్టర్ ఇంచార్జ్ పిఒ డా. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె. పద్మలత, ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, జిల్లా క్రీడా ఆశికారి కె. జగన్మోహన్ రావు, జిల్లా అధికారులు, పిడిలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించండి..!

**- అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం (ఎన్ఎస్‌యుఐ) జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్..!**

**ముంచంగి పుట్టు మే 23 (ప్రభాతవార్త)**

సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో సుజన కోట గ్రామం, సుజన కోట కాలనీలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరు తూ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వెంగడ. జగన్ శుక్రవారం"పాడేరులో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ"లో వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ అధికారి శ్రీ అభిషేక్ గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా జగన్ శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ పాత సుజనకోట గ్రామంలో 1983 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 54 పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి లక్ష్యంగా సర్వేనెం 43.2లో విస్తీర్ణం ఎకరం 1.63 సెంట్ల భూమిని సేకరించిందని. కానీ సదరు స్థలంలో



నేటి వరకు కొంతమంది అర్హతలు కలిగిన వారు జియో టేకింగ్ చేసుకొని ఉండగా 20 కుటుంబాలు సుమారుగా 0.60సెంట్లు భూమి మాత్రమే వినియోగించు కొని ఉన్నారని. దీని లెక్కల ప్రకారం ఇంకా ఎకరం 1.03 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమి మిగిలి ఉన్నదని. చాలామందికి సదరు భూమికిపై అనేకపోహాలు ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయని. ఈ విషయమై పలు దఫాలు సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలియజేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి వెళ్లిపోయారు కానీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సదరు భూమిని సర్వే జరిపించి ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలు అలాగే ఇళ్లస్థలాలు లేని పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు.

## జిసిసి మేనేజర్‌గా గౌరమ్మ

**రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిసిసి మేనేజర్‌గా గౌరమ్మ విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ పనిచేసిన మేనేజర్ విజయలక్ష్మి అడ్డతీగల బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రాజవొమ్మంగి బ్రాంచ్ లో అకౌండెంట్ గా పనిచేస్తున్న గౌరమ్మకు మేనేజర్ ప్రమోషన్ పై విధుల్లోకి చేరారు. రాజవొమ్మంగి జి. సి. సి సూపర్ బజారు లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ దళ్లే మాతయ్యమ్మ ఇదే బ్రాంచ్‌లో అకౌంటెంట్‌గా ప్రమోషన్ పొందారు. జూనియర్ అసిస్టెంట్ ప్రమీలారాణి సూపర్ బజారు కు బదిలీలు జరిగాయి.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**చింతపల్లి, మే 23, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెదేపాడేరు నియోజకవర్గ ఇన్చార్జి ,మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన కులాలు ఓసి బిసి మహిళలకు జీవనోపాధి మెరుగుదల కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం చింతపల్లిలో ప్రారంభించారు. చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత ఎంపీపీ కోరాబు అనూష దేవి ఆధ్వర్యంలో చింతపల్లి సచివాలయం వద్ద జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం అనేకమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా మణులు అందరూ అన్ని రంగాల్లో రాణించేలా అవసరమైన తోడ్పాటును అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి శిక్షణ కార్యక్రమాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఉపాధి శిక్షణతో మహిళలు భరోసాని పెంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి



ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు చింతపల్లి గూడెం కొత్త వీధి మండలాల తెదేపా అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, ముక్కలు మహేష్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ రావు, పార్టీ సీనియర్ నాయకుడు పెదిరెడ్లభేతా ళుడు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు ద్వారా రేషన్ పంపిణీ

**- జిల్లా పౌరసరఫరాల అధికారి ఇంచార్జ్ గణేష్ కుమార్**

**రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లాలో గల 671డిపోలలో జి. సి. సిఎస్‌హెచ్‌జి గ్రూపులు మరియు డీలర్లు ద్వారా 2 లక్షల 92 వేల 617 రేషన్ కార్డులకు జూన్ ఒకటో తేదీ నుండి బియ్యం పంపిణీ జరుగుతు ందని జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ గణేష్ కుమార్ అన్నారు. జూన్ ఒకటో తేదీ నుండి జిల్లాలో గల 22 మండలాల్లో 221 యం. డి. యం వాహనాలు ద్వారా పంపిణీ ఉండదని అన్నారు. జూన్ 12 తేదీ నుండి పాఠశాలలు ప్రారంభించినప్పటి నుండి జిల్లాలో గల 380 అన్ని సంక్షేమ వసతి గృహాలు, 2,700 పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా 25 కిలోలు సన్న బియ్యం నేరుగా హాస్టల్స్, పాఠశాలల్లో దింపడం జరుగుతుంద న్నారు. జిల్లాల్లో 14 మండల స్థాయి గోడౌన్లు ఉన్నాయని అన్నారు. రంపచోడవరం మండలం లో దేవరపల్లి సమీపంలో నిర్మించిన బఫర్ గోడౌన్‌లో 3వేల టన్నులు నిల్వసామర్థం ఉంద న్నారు.ఇప్పటికే ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ బఫర్ గోడౌన్ లో ఉన్న బియ్యం ను మారేడుమిల్లి, రంపచోడవరం, చింతూరు డివి జన్‌లోగల పాయింట్లు లకు తరలిస్తామన్నారు. అడ్డతీగల,రాజవొమ్మంగి మండలాలకు రాజ మండ్రి, తుని ప్రాంతాలు బఫర్ గోడౌన్ల నుండి బియ్యం వస్తాయని అన్నారు. జూన్ ఒకటో తేదీ నుండి వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే ఇంటింటికి బియ్యం ఇవ్వడం జరుగుతుందని గణేష్ కుమార్ వెల్లడించారు. జిల్లాలో 2లక్షల 92 వేల 612 కార్డుదారులు, 380 హాస్టల్స్, 2,700 పాఠశాలలు 6,428 అంగన్ వాడీ కేంద్రాలకు కలిపి ఒక నెలకు 6,850 టన్నుల బియ్యం, 171 టన్నుల పంచధార అంగన్వాడీల కు సరుకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## టిడిపి అరకులోయ నియోజకవర్గం నూతన మండల అధ్యక్షులు నియామకం

**- శుభాకాంక్షలు తెలిపిన అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొర**

**అరకులోయ మే 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అరకులోయ,




అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు ముంచిగి పుట్ మండలాల నూతన అధ్యక్షులను శుక్రవారం ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ టిడిపి అరకులోయ నియోజకవర్గం 6 మండలాల నూతన అధ్యక్షలను అధిష్టానం ఆదేశాల మేరకు ప్రకటించడం జరిగిందని అన్నారు. టిడిపి అరకులోయ మండల అధ్యక్షుడిగా లోకోయి మహదేవ్, అనంతగిరి మండల అధ్యక్షుడిగా ఎస్ సుబ్బారావు, డుంబ్రిగుడ మండల అధ్యక్షుడిగా కిల్లో ఆనందరావు, హుకుంపేట మండల అధ్యక్షుడిగా శతక బొంజుబాబు, పెదబయలు మండల అధ్యక్షుడిగా వెచ్చంగి కొండయ్య, ముంచింగ్ పుట్ మండల అధ్యక్షునిగా కిల్లో సన్యాసమ్మ ను పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు నూతనంగా పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారందరికీ తన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. నూతన మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, కార్యకర్తలతో కలిసి ఐకమత్యంగా పనిచేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి అరకులోయ మండలం మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి స్వాధీనం - గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**- పాడేరు డీఎస్పీ షేక్ సహబాజ్ అహమ్మద్**

**పాడేరు, మే 23, ప్రభాతవార్త**



పాడేరు డివిజన్ పరిధిలోని భారీగా గంజాయి స్వాధీనం చేసుకుని గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశామని పాడేరు డిఎస్పీ షేక్ సహబాజ్ అహమ్మద్ తెలిపారు. శుక్రవారం డీఎస్పీ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ముందస్తు సమాచారం మేరకు నెల 21 తేదీ ఉదయం ఎస్సై కె.రమణ ఆధ్వర్యంలో పెదబయలు మండలం పర్రెడా సమీపంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా నకిలీ నంబర్ తో వస్తున్న ఇన్నో వాహనాన్ని తనిఖీ చేయగా కారులో 13 మూటలుగా ఉన్న 400 కేజీల గంజాయి లభ్యం కావడంతో గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశామన్నారు. పట్టుబడిన గంజాయి మహారాష్ట్రకు తరలించేందుకు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి 400 కేజీల గంజాయిని రైతు వద్ద కొనుగోలు చేసి పీసె అక్షయ శివాజీ, ముచింగిపుట్టు మండలం కుమడ పంచాయతీ ముక్కిపుట్టు గ్రామానికి చెందిన ముల్లంగి రామలింగం అనే ఇద్దరు గంజాయి రవాణా చేయడానికి ప్రయత్నించారని డీఎస్పీ తెలిపారు. గంజాయి రవాణా చేయడానికి ద్విచక్రహనం పై పైలెట్ గా వచ్చిన ముల్లంగి ఈశ్వరరావు, గంజాయి ఇచ్చిన ఒడిశా రాష్ట్రం జిల్లా జనతాపై దగ్గరో ఉన్న బోడపోదర్ గ్రామ పంచాయతీకి చెందిన మొద్దు గొల్లోరిలను గుర్తించడం జరిగిందన్నారు. వీరినీ త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఈనెల 22న ముంచింగిపుట్టు మండలంలో ముందస్తు సమాచారంతో మధ్యాహ్నం లబ్బూరు కూడలి వద్ద ఎస్సై ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో తనిఖీ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులతో పాటు 350 కేజీల గంజాయి రవాణా చేస్తుండగా గుర్తించి గంజాయితో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ గంజాయి కేసులో ఇద్దరిని అదుపులో తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. పట్టుబడిన ఇద్దరు గొల్లోరి సోమనాథ్, సుకేరి గాసిరం అనే ఇద్దరు గంజాయి ముద్దయిలను రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. త్వరలో అరెస్టు చేస్తామమన్నారు. గంజాయి అక్రమ రవాణా దారుల ఆస్తులు జప్తు చేస్తామన్నారు. ఇటీవల పాడేరులో రెండు కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశామని. పాడేరు ఏజెన్సీలో గంజాయి మూలాలను వెతుకుతున్నామని గంజాయి సాగు రూరంగా ఉండాలని ప్రజలకు డీఎస్పీ సూచించారు. గంజాయి సాగు, రవాణాపై ప్రత్యేక డ్రోన్ల ద్వార గుర్తించడం జరుగుతుందన్నారు. జూన్ ఒకటి నుంచి జిల్లా కేంద్రంలో పాడేరు లో ట్రాఫిక్ నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామన్నారు. రోడ్డుకిరువైపుల వాహనాలు నిలుపుదల చేస్తే భారీగా జరిమానా వేస్తాం.గురువారం ఒక్కరోజే పాడేరు కేంద్రంలో 28 కేసులు నమోదు చేసినట్లు అయన తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు వాహన దారులు మీద కూడా కేసు నమోదు చేస్తాం అయన హెచ్చరించారు. దీనిపై ఎలాంటి షరతులు లేవన్నారు. పాడేరు కేంద్రంలోని వ్యాపారస్తులు కూడా అవగాహన కల్పిస్తాం. రాత్రి 7 గంటల నుంచి తెల్లవారు అయిదు గంటల లోపు పార్సిల్ సర్వీసులు ఉదయం పూట దుకాణాల ఎదుట వాహనాల పార్కు చేస్తే దుకాణా యాజమానితో పాటు లోడింగ్ చేస్తున్న వాహనం మీద కూడా కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి జి. మాడుగుల సీఐ శ్రీనివాసరావు, హుకుంపేట సీఐ సన్యాసినాయుడు, పెదబయలు,ముంచింగిపుట్టు, పాడేరు ఎస్సైలు ఎల్ సురేష్, కె.రమణ, లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలం



- ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్లు పెడితే ప్రోత్సాహం
- రైతు బజార్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, మే 23, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లాలో వ్యవసాధారిత ఆహార శుద్ధి పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ .దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్లు పెడితే ప్రోత్సాహిస్తామన్నారు. ఉపాధి పథకాలు అమలులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమల పార్కులు ఏర్పాటు, ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటుపై వ్యవసాయానుబంధ రంగాల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో శుక్రవారం ఒక రోజు వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు ఐటిడి ఏల పరిధిలో ఆహార శుద్ధి పరిశ్రమలు, పౌల్ట్రీ పరిశ్రమలు, తేనె పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రైతు బజార్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తేనే పరిశ్రమలు నెల కొల్పడానికి 100 మందిని గుర్తించాలని చెప్పారు. తేనె పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి తగిన శిక్షణ అందిస్తామన్నారు. ప్రాజెక్టుల గుర్తింపు, శిక్షణా కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. గిరిజన రైతుల ఆర్థికంగా ఎదగడానికి పరిశ్రమల పార్కులు దోహదపడతాయని చెప్పారు. గిరిజన రైతులు పండిస్తున్న ఆర్గానిక్ కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం వంటి పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. బ్యాంకు రుణాలు, పెట్టుబడులు ప్రభుత్వ శాఖల సహకారం ఏ విధంగా తీసుకోవాలి అనే అంశాలపై చర్చించారు. ఎక్కడ పరిశ్రమల పార్కులు పెడితే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందో అధికారులను, ఎఫ్ పి ఓలను అడిగి తెలుసు కున్నారు. పుట్ట గొడుగుల పెంపకానికి అనుకూల వాతావరణం ఉందన్నారు. ఆ దిశగా రైతులను ప్రొత్సహిస్తే పెద్ద ఎత్తున సాగు చేయవచ్చన్నారు. ఈ వర్కుషాపులో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడి ఏ పి ఓలు డా. ఎం. జె. అభిషేక్ గౌడ, కట్టా సింహ చలం, అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్ నంద్ (పర్చువల్), జిల్లా పరిశ్రమల అధికారి జి. రవి శంకర్. పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు సి.హెచ్. నరసింహులు, జిల్లా సెరికల్చర్ అధికారి అప్పారావు, స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డు ఆఫీసర్ బి.కల్యాణి, ఎల్డీ ఎం మాతు నాయుడు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు, వివిద స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 17 లక్షల 50 వేల రూపాయల విలువచేసే 350 కేజీల గంజాయి స్వాధీనం

- గంజాయి తరలిస్తున్న ఆటో సీజ్...గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్
- ముంచంగిపుట్టు ఎస్సై జె. రామకృష్ణ

**ముంచంగిపుట్టు, మే 23, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల లబ్బూరు జంక్షన్ వద్ద గురువారం మధ్యాహ్నం ముంచంగి పుట్టు ఎస్సై జె రామకృష్ణ మరియు సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో క్రమంగా తరలిస్తున్న 17 లక్షల 50 వేల రూపాయలు విలువచేసే 350 కేజీల గంజాయిని ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించి ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లబ్బూరు జంక్షన్ మీదుగా ఒడిస్సా కు అక్రమంగా గంజాయి రవాణా అవుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో తమ సిబ్బందితో గురువారం మధ్యాహ్నం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అటుగా వస్తున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా ఆటోలో 12 ప్లాస్టిక్ గోని సంచల్లో గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న లక్ష్మీపురం పంచాయతీ తుమ్మిడి పుట్టు గ్రామానికి చెందిన గొల్లోరి. సోమనాథ్, మరియు బరడా పంచాయతీ సొలగం పుట్టు గ్రామానికి చెందిన సుకేరి. గాసీరామ్ లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితులను విచారణ చేయగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని వారు ఒడిస్సా రాష్ట్రానికి వెళ్లి 350 కేజీల గంజాయిని అక్కడి గంజాయి పండించే వారి వద్ద నుండి కొనుగోలు చేసి జోలాపుట్టు ప్రాంతానికి చెందిన తునానాయక్ అనే వ్యక్తికి సరఫరా చేయడానికి తీసుకు వెళ్తున్నామని నిందితులు అంగీకరించారని ఆయన తెలిపారు. గంజాయి మొత్తం 12 బస్తాల్లో ఆటోలో లోడ్ చేసి తీసుకువస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. తరలిస్తున్న గంజాయి సుమారు 350 కేజీలు 17 లక్షల 50 వేల రూపాయల విలువ ఉంటుందని, గంజాయితో పాటు నిందితుల వద్ద నుండి ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, గంజాయి అక్రమ




రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ గంజాయి కేసులో ఎ1గా గొల్లోరి. సోమనాథ్, ఎ2గా సుకేరి. గాసీరామ్ లు పట్టుబడగా మరో ముగ్గురు నిందితులు ఎ3 తునా నాయక్, ఎ4 గా కిల్లో.గోపాల్, ఎ5 గా కిముడు. ధనుర్జెయ్ లు గాగుర్తించామని వీరిపై ఎన్ డి.పిఎస్ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి సరఫరా చేయబడిన చేసిన వ్యక్తులను గుర్తించి అదేవిధంగా ఎవరికి గంజాయి చేరుతుందో అనే విషయాలను దర్యాప్తు చేసి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు వారి తరఫున తెలియజేయునది ఏమనగా ఎవరైనా గానీ గంజాయి సాగు చేయడం గంజాయి అక్రమ రవాణా చేయడం తో పాటు గంజాయి కలిగి ఉండటం అమ్మడం చేయవద్దని అటువంటి పనులు చట్టరీత్యా నేరమని అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ముంచంగిపుట్టు ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు.

## లోలిత్ కుమారుడు మహేందర్‌కు బొర్రా కేవ్స్‌లో ఉద్యోగం

- ఏపీటీడీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన లోలిత్ కుటుంబం

**అరకులోయ, మే 23, ప్రభాతవార్త**



పర్యాటక శాఖకు చెందిన అరకులోయ హరిత మయూరి రిసార్ట్స్ లో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మరణించిన పి లోలిత్ కుమారుడు పి మహేందర్‌కు ఏపీటీడీసీ అవుట్సోర్సింగ్ ( ఆప్కాస్ ) పద్ధతిన ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొర్రా కేవ్స్ లో జనరల్ హెల్పర్ 2 ఉద్యోగాన్ని కల్పించారు. ఈ మేరకు శుక్రవారం మహేంద్ర కు ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( ఆపరేషన్ ) ఏ ఏ పద్మావతి, డివిజనల్ మేనేజర్ జి వి బి జగదీష్, అరకులోయ హరిత మయూరి యూనిట్ మేనేజర్ చెప్ప దేవుడు బాబు లు విశాఖపట్నం లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిత మయూరి యూనిట్ మేనేజర్ సిహెచ్ దేవుడు బాబు విలేకరులతో ఫోన్ లో మాట్లాడుతూ హరిత మయూరి లో పి లోలిత్ విధి నిర్వహణలో ఉంటూ ఆకస్మికంగా మరణించడం బాధాకరమన్నారు. లోలిత్ కుటుంబానికి ఏపీటీడీసీ పరిపాలనతో కూడిన మానవ దృక్పథంతో ముందడుగు వేసి, సంస్థ ద్వారా మృతుడి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని చెప్పారు. అలాగే సంస్థ లోలిత్ కుమారుడు పి మహేందర్ కు బొర్రా కేవ్స్ లో ఔట్సోర్సింగ్ లో జనరల్ హెల్పర్ 2 ఉద్యోగం ను ఇచ్చి, నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలియజేశారు. కాగా లోలిత్ కుటుంబాన్ని ఆదుకుంటూ, అతని కుమారుడికి పర్యాటక ప్రాంతం బొర్రా కేవ్స్ లో ఉద్యోగం కల్పించడం తో లోలిత్ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఏపీటీడీసీ అధికారులకు తమ ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు పాడేరు కాఫీ హౌస్‌లో కీ.శే.కొట్టగుల్లి గంగాభవాని సంస్మరణ సభ

**పాడేరు,మే23, ప్రభాతవార్త**



పాడేరు మాజీ ఎమ్మెల్యే కీ.శే.కొట్టగుల్లి చిట్టినాయుడు సతీమణి కీ.శే.కొట్టగుల్లి గంగాభవాని సంస్మరణ సభ ఈనెల 24 వ తేదీ శనివారం పాడేరు కాఫీ హౌస్ లో నిర్వహించనున్నామని పాడేరు మాజీ ఎమ్మెల్యే,కుమార్తె కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఈ సంస్మరణ సభకు ఎమ్మెల్యేలు,ఎంపీ, జిల్లా ఛైర్పర్సన్, మాజీఎమ్మెల్యే,మాజీ మంత్రులు,మాజీ ఎంపీలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,సర్పంచులు,ఎంపీటీసీలు, ఎంపీపీ లకు,వైసిపి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పలువురికి మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆహ్వానించారు.

## చింతపల్లి యూబీఐ బ్రాంచ్ మేనేజర్‌గా గౌతమ్ కుమార్

**చింతపల్లి, మే 23, ప్రభాతవార్త**



చింతపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా గౌతమ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాడేరు యూపీఐ బ్రాంచ్ నుండి చింతపల్లికి బదిలీపై వచ్చారు ఇప్పటివరకు ఇక్కడ బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహించిన శరత్ చంద్ర కు ఏలూరు బదిలీ అయింది బ్రాంచీ పరిధిలో వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేస్తానని ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ గౌతం కుమార్ తెలిపారు.

## మావోయిస్టులు కదిలికలతో వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త**



మావోయిస్టులు వరుస ఎన్ కౌంటర్లు, కదిలికలు నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్. ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను చేసి అనుమానితుల వివరాలను నమోదు చేశారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేసినట్లు ఎస్. ఐ వెల్లడించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరుతున్నారు. శాంతి భద్రతలు పరిరక్షణలో ప్రజలు సహకారం కూడా అనివార్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఏ.పి. ఎస్. పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## బైకు అదుపుతప్పి.. వ్యక్తి అక్కడికక్కడే మృతి

**కొయ్యూరు మే 23 ప్రభాతవార్త**



మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ, నడింపాలెం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఎం.మాకవరం గ్రామానికి చెందిన కొర్రు ప్రకాష్ రావు బైక్ పై చింతలపూడి ఒక వివాహానికి వెళ్లి, తిరిగి వస్తుండగా, నడిం పాలెం సమీపంలో బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రకాష్ రావు గాయాలపాలై, అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ శుక్రవారం తెలిపారు

## భద్రాచలం రామయ్యను దర్శించుకున్న మఠం శాంత కుమారి

**పాడేరు,మే23, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి భద్రాచలం లో సీతారాముల వారిని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి తో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాముల చిత్రపటాన్ని అధికారులు వారికి అందజేసి బహుకరించారు.

## అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు

- ఆశ్రమ పాఠశాలలో 16 ల్యాప్ టాప్‌లు చోరీ

**రంపచోడవరం, మే 23, ప్రభాతవార్త**





పది సీసీ కెమెరాల నిఘా ఉన్న పాఠశాలలో దొంగలు 16 ల్యాప్ టాప్ లను దొంగిలించి పట్టుకుపోయారు. కరెంటు లేని సమయంలో సీసీ కెమెరాలు పనిచేయవు అనే సంగతి ముందుగానే తెలిసిన వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. దీంతో ఎలాంటి దృశ్యాలు రికార్డు కాలేదు. రంపచోడవరం లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి ఈ దొంగతనం జరిగింది. గతంలో ఇదే పాఠశాలకు సంబంధించిన హాస్టల్లో జరిగిన దొంగతనంలో ఈ పాఠశాల వాచ్మెన్ పాత్ర ఉందని అతనిని ఉద్యోగం తొలగించారు. అతని స్థానంలో వేరొకరిని నియమించకపోవడంతో ఈ పాఠశాలలో కాపలాదారు లేని పరిస్థితి నెలకొంది. వేసవి సెలవులు కావడంతో దొంగలకు పని సులువైంది. రంపచోడవరం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ క్లూస్ టీం తో పాటు పాఠశాల సందర్శించి వివరాలు సేకరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఆఫీసు సైతం ధ్వంసం చేశారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## యోగా మాసోత్సవంలో ఆశక్తి గల ప్రజలకు నేర్పాలి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త**

ఈ నెల 21 తేదీ నుండి వచ్చే నెల 21 తేదీ వరకూ జరిగే యోగా మాసోత్సవ కార్యక్రమంలో అధికారులే కాకుండా ఆశక్తి గల ప్రజలను కూడా భాగస్వాములు చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పంచాయితీల వారాంతపు ప్రగతి పై సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అంది స్తున్న అన్ని రకాల సేవలు ఇంటి వద్ద నుండే పొందే విధంగా అమలు చేస్తున్న మనమిత్ర కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. అన్ని సర్వేలు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ చార్జ్ ఇ. ఓ పి ఆర్. డి. కోనేటి రాంబాబు, కార్యదర్శులు సంధ్యారాణి, గోవిందరాజు, కొచ్చా రాంబాబు, నాగేశ్వరరావు, వరప్రసాద్, శ్రీనివాస్, చంద్రవిజయలక్ష్మి, వీరయ్య, రవికుమార్, హేమశ్రీ, బాలశివప్రసాద్,, పి. శివ, కె. బాలురెడ్డి, చిరంజీవి, సన్నీ వరయ్య, సిబ్బంది మనోహర్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ఎన్‌హెచ్‌ఆర్‌సి లక్ష్యం

- జిల్లా చైర్మన్ పంచాడి రాజేష్

**అరకులోయ, మే 23, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కరించి వారికి మేలు చేయడమే జాతీయ మానవ హక్కుల సంఘం లక్ష్యమని, ఆ సంఘం జిల్లా చైర్మన్ పంచాడి రాజేష్ తెలిపారు. శుక్రవారం విలేఖరితో ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల సంఘం నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా సంఘాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. తనను జిల్లా చైర్మన్ గా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. తనతో పాటు జిల్లా వైస్ చైర్మన్‌గా డి సన్నమ్మ, జిల్లా నిర్వహణ కార్యదర్శిగా కె రమేష్, జిల్లా సంక్షేమ కార్యదర్శిగా కె నగేష్ ను ప్రకటించినట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రజలకు మేలు చేస్తామని, ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తామని జిల్లా చైర్మన్ రాజేష్ తెలియజేశారు.

## రైతులు పచ్చి రొట్ట ఎరువులు వేసుకోవాలి: ఏఓ ఉమా ప్రసాద్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాలకు 66క్వింటాలు పచ్చి రొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు 50 రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ కోరారు. నేలకు తగినంత సేంద్రియ పదార్థాన్ని అందించుటకు పచ్చి రొట్ట వాడకం సులువైన పద్ధతి,పప్పు జాతి పంటలు పచ్చి రొట్టకు బాగా పనికి వస్తాయని పచ్చి రొట్ట పైర్లు గా జీలుగా,జనుమ, పిల్లి పెసర వేసుకోవాలని సూచించారు.ఈ పైర్లు ఖరీఫ్ ముందు వేసి పూతకు వచ్చే సమయము లో నేలలో కలియదున్ని ఎరువు గా ఉపయోగించుకోవడాన్ని పచ్చి రొట్ట ఎరువు (గ్రీన్ మన్యూరింగ్ ) పై పూర్తిస్థాయి వివరాలు వివరించారు. ఈ పైర్లు పెరగడానికి తగినంత తేమ ,నేలలో మురగటానికి తగినంత నీటి వసతి ఉండాలని వీటి వేర్ల బుడిపేలలో సూక్ష్మజీవుల ద్వారా నత్రజని స్థిరీకరణ జరుగుతుందన్నారు.నేలలో మిగిలిపోయిన మొక్క భాగాల నుండి నత్రజని తరువాత పంటకు మేలు జరుగుతుందని తెలిపారు.జీలుగ విత్తన మోతాదు 1216కేజీ/ఎకరాకు వాటి ద్వారా 810 టన్నుల పచ్చి రొట్ట ఎకరాకు అందుతుందన్నారుదీనిలో 2030 కేజీలు ఎకరాకు లభ్యము అవుతుందని అలాగే జనుము కువిత్తన మోతాదు1620కేజీ/ఎకరాకు వాటి ద్వారా 1015 టన్నుల పచ్చి రొట్ట ఎకరాకు చేరుతుందని,దీనిలో 1624కేజీలు నత్రజని ఎకరాకు లభ్యము అవుతుంది, పిల్లి పెసర కు కువిత్తన మోతాదు56కేజీ/ఎకరాకు వాటి ద్వారా 1015 టన్నుల పచ్చి రొట్ట ఎకరాకు అవకాశం ఉందని అన్నారు.దీనిలో 1014కేజీలు ఎకరాకు నత్రజని లభ్యము కానున్నదని, పైరుకు పూత వచ్చే సమయము లో నేలలో కలియదున్ని తరువాత బాగా నీరు పెట్టి 23 వారాల పాటు మురగనివ్వాలి సూచించారు.ఈ సమయము లో కోన్ని హానికరమైన సేంద్రియ ఆమ్లాలు తయారు అయ్యే అవకాశాలు చెప్పారు.కావున మురుగు నీటిని బయటకు పంపి ,కొత్త నీరు పెట్టిన తరువాత మాత్రమే పైరు నాట్లు వేసుకోవాలని తెలిపారు.పచ్చి రొట్ట పైరు విత్తనం వేసే సమయము లో ఎకరానికి 50 కిలోల ,పైరు నేలలో కలియదున్నే సమయము లో మరొక 50కిలోల సూపర్ ఫాస్ఫేట్ వేసి నట్లు అయితే రొట్ట బాగా చివికి ఎక్కువ గా తయారవడమే కాకుండా పైరుకు తరువాత కావాల్సిన భాస్వరం అందుతుందని రైతులకు తెలిపారు. భూమి బాగా గుల్లబారాడమే కాకుండా భూమిలో పోషకాల్ని అందుబాటులోకి తీసుకువచ్చి భూసారాన్ని కాపాడడమే కాకుండా అనవసరమైన ఎరువుల వాడకం తగ్గించి పెట్టుబడి తగ్గించుకోవొచ్చు ఏవో రైతులకు వివరించారు.

## కొప్పిశెట్టికి అభినందనలు వెల్లువ

**నక్కపల్లి, ప్రభాతవార్త**




పాయకరావుపేట నియోజకవర్గానికి పార్టీ కన్వీనర్ గా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గ పార్టీ నాయకులు స్వాగతిస్తూ పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను ఘనంగా సత్కరిస్తున్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు అభినందించారు. కొప్పిశెట్టి వెంకటేష్ ని సత్కరించిన వారిలో జిల్లా మండల పార్టీ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాజబాబు, చించెలుపు పద్దు ,చింతకాయల రాంబాబు, బొందు కాశీ విశ్వనాథ్, వైబోయిన వెంకటరమణ ,అడ్డూరి భూషణం ,అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కక్కిరాల సురేష్, అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, దార్ల కృష్ణ, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి లోవరాజు ,దేవరపు లోవరాజు, లంక సత్తిబాబు, పచ్చిపులుసు నాగేశ్వరరావు, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు ,మీసాల ఉమామహేశ్వరరావు ,మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, కుర్రం దాసు నూకరాజు పల్లా రాంబాబు, కొనగల రామకృష్ణ, పొడగట్ల వెంకటరమణ ,దివాణం, పిక్కి శ్రీనివాసరావు, గంగరాజు, కోదండరావ్, అప్పలరాజు, శివాజీ, సత్తయ్య ,రాము, గింజల శ్రీనివాసరావు, కోరిమి సూర్య గణేష్, తూము రాజబాబు, రెడ్డి వరహాలు, పొడగట్ల పాపారావు, సిహెచ్‌ఆర్‌ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), ఇందుకూరి రవి వర్మ, గోసల చిన్న తాతారావు, శ్రీకాంత్, మునిషా, నడిగట్ల వెంకటరమణ, అడ్డూరి చిన్న తదితరులు ఉన్నారు.

## డి,పొడి చెత్త సేకరణలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**మాకవరపాలెం, మే 23, ప్రభాతవార్త**



గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తడి, పొడి చెత్త సేకరణలో సిబ్బంది పూర్తిస్థాయి శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్ శిరీషారాణి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాలు పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిడుతూరు బయ్యవరం నారాయణరాజుపేట గ్రామాల్లో పర్యటించిన డిపిఓ సంపద కేంద్రాలను సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులకు డిపిఓ పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు తడి పొడి చెత్త సేకరణ చేయడంలో సిబ్బంది మరింత శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రీత్యా పారిశుద్ధ్య పనులు నిర్వహణలో ఎటువంటి అలసత్యం వహించకూడ దన్నారు. కార్యక్రమంలో డిపిఆర్ సి ప్రిన్సిపల్ నాగలక్ష్మి, నర్సీపట్నం డిఎల్పిఓ ఎస్ ఎన్ ఎన్ మూర్తి ఈవోపీఆర్డి సీతామహాలక్ష్మి ఆయా పంచాయతీల కార్యదర్శులు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**

గణపర్తి గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం ప్రకృతి వ్యవసాయ విభాగంలో 2025 2026 సంవత్సరం నకు గాను ఖరీఫ్ ప్రణాళికలు తయారు చేయుటకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సీహెచ్ నాయుడు, జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, ఎంపీటీసీ మాజీ సభ్యులు మారిశెట్టి రామ లక్ష్మి రమణ సమక్షంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై హాజరైన రైతులకు అవగాహన కల్పించారు. మరియు రైతులు అందరు కూడా 30 రకాల పి.యం.డి.యస్. విత్తనాలు వేసుకోవాలని తద్వారా భూమి సారవంతం అవుతుందని ప్రధాన పంట వరిలో కలుపు రావడం తగ్గుతుంది భూమిలో వాన పాములు వృద్ధి చెదుతాయి మరియు పశువులకు పచ్చి మేత గా ఉపయోగ పడుతుందని, ఆకు కూరలు, దిగుబడి రావడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అదనపు ఆదాయం కూడా పొందవచ్చును అని రైతులకు తెలియ జేయడం జరిగింది. గ్రామం లో మూడు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న బెస్ట్ రైతులు కర్రి కన్నారావు, కర్రి మల్లేశ్వరరావు, కర్రి దార నాయుడు, ఆడారి దారబాబు, మారిశెట్టి మల్లెపువ్వులు తదితర రైతులకు సర్పంచ్ చేతుల మీదుగా శాలువా తో సన్మానం చేయడం జరిగింది. అనంతరం హాజరైన రైతులు మరియు గ్రామ పెద్దలు అందరితో ప్రకృతి వ్యవసాయ నినాదాలతో గ్రామంలో ర్యాలీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైస్ ప్రెసిడెంట్ ఆడారి కృష్ణ వేణి, సెక్రటరీ సణ్ముఖ్, వి.హెచ్. ఎ. నవ్యశ్రీ, ఆర్. సింహాచలం డివిజన్. సాంబమూర్తి మాజీ సర్పంచ్, ఇంచార్జ్ యూనిట్ ఇంచార్జ్ డి. ఆర్. వి. సతీష్ కె పద్మ, కె దేవి, ఐ సి ఆర్ పి పాల్గొన్నారు.



## ఎండీయు వాహన ఆపరేటర్లతో ప్రభుత్వాలు బంతాట



సాలూరు, మే 23 ప్రభాతవార్త :

గత వైసీపీ ప్రభుత్వం చౌకీదారు రేషన్ డిపోల వద్దకు రాకుండా తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు నేరుగా తమ ఇంటికే రేషన్ పంపించే ఉద్దేశ్యంతో ఎండీయు వాహనాలు ఏర్పాటు చేసి ఆపరేటర్ల ఉద్యోగాలు నియమించింది. అలాగే వీరి ద్వారా బియ్యం పలు రేషన్ సరుకులు అందించడం మొదలెట్టింది కాని గత సర్కార్ ఇక్కడే తప్పులో కాలేసింది. ఈ కొత్త ఐడియా ద్వారా వైసీపీ ప్రభుత్వానికి పెద్దగా ఒరిగిందేమి లేదు కానీ విమర్శలు మూటగట్టుకుంది. ఎందుకంటే లబ్ధిదారులు రేషన్ కోసం వాహనాలు దగ్గర పడిగాపులుపడి విసిగుచెందేవారు. ఇంకా డిపో రైస్ అడ్డగోలుగా పక్కదారిపట్టి అక్రమ రవాణా జోరుగా సాగడంతో పలు విమర్శలు చోటుచేసుకున్నాయి. ఎండీయు వాహన ఆపరేటర్ల ఉద్యోగం ఆ ప్రభుత్వంలో ఇలా కొనసాగింది. కట్ చేస్తే ఇప్పుడు కూటమి సర్కార్ ఈ మధ్యన ఎండీయు ఆపరేటర్లకు తప్పించి నేరుగా ఇంటికి పంపించే గుండెలుగుబేల్మనే వార్తను ప్రకటించింది. అలాగే జూన్ 1 నుండి రేషన్ డిపోల వద్ద తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సరుకులు అందిస్తామని ఇక ఎండీయు వాహనాలు ఉండవని కూటమి ప్రజాప్రతినిధి పెద్దలు ప్రకటించారు. దీనితో ఎండీయు వాహన ఆపరేటర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇదే ఉపాధిగా జీవిస్తున్నామని ఇప్పుడు రోడ్డున పడేయడం అన్యాయమని తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం ఉదయం పట్టణ ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తూ వినతిపత్రం అందించారు. ఎన్.వై.నాయుడు, సంతోష్, కేశవ, రాజేష్,రాబాబు,లక్ష్మణ్, మురళి, సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ మెచ్చిన బడి నుండి పొలంబడికి
### 200 పాఠశాలల్లో మనబడి మనతోట అమలు



గరుగుబిల్లి, మే 23, ప్రభాతవార్త

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ పర్యా వరణ శాఖ నిర్వహించిన బయోడైవ ర్సిటీ సదస్సులో జట్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో బడి నుండి పొలం బడికి కాన్సెప్ట్ మీద ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జట్టు సంస్థ ప్రతినిధులను అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు జరుగుతున్న ఈ కాన్సెప్ట్ తనకు నచ్చిందని దీనిమీద మరింత చర్చించడానికి తన కార్యాలయానికి రావాలని జట్టు ట్రస్ట్ సభ్యులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆహ్వానించారు. మనబడి మనతోట పేరుతో జిల్లా కలెక్టర్ సహకారంతో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు 200 పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం, ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక పుస్తకాలను ప్రచురించి, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగు తోంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆడుతూ పాడుతూ బడి తోటలో కూరగాయలు, పండ్లు, పూలు పండి స్తూ వ్యవసాయం పట్ల అవగాహన చేసుకుంటున్నారని తెలుసుకుని డిప్యూటీ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జట్టు ట్రస్ట్ డిప్యూటీ సీ.ఈ.ఓ.ఎం నూకం నాయుడు, జట్టు ట్రస్ట్ డెవల ప్మెంట్ మేనేజర్ డొల్లు నవజీవన్ లు ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్ర మం గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు.

## దేశం పట్టణ పార్టీ అధ్యక్షుడుగా గవిడి నాగరాజు..



చీపురుపల్లి, మే 23, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గవిడి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ మేరకు శుక్రవారం చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిటి బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా గవిడి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.. తనను చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమించిన ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమిటీ రామ్ మల్లిక్ నాయుడులకు గవిడి నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు. గవిడి మాట్లాడుతూ ఎమ్మెల్యే కళా వెంకట్రావు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా తనకు అప్పచెప్పన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తానని నాగరాజు అన్నారు. చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా తనను రెండోసారి నియమించడం పట్ల తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.. పార్టీ పటిష్టతకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. భవిష్యత్తులో జరగనున్న అన్ని ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీని అగ్రస్థానంలో ఉంచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ప్రకృతి సాగుపై రైతులు ఆసక్తి కనపరచాలి ..



పాచిపెంట, మే 23, ప్రభాతవార్త

రైతులు తమకున్న వ్యవసాయ సాగు భూమిలో కనీసం 15% అయినా సరే ప్రకృతి సాగు చేపట్టాలని మిగతా వ్యవసాయాన్ని ప్రకృతి వ్యవసాయంతో రసాయన వ్యవసాయాన్ని అనుసంధానం చేయాలని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. తాడూరు గ్రామంలో సిఅర్‌పి తిరుపతినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా సమావేశం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రతి రైతు తన కుటుంబ నికి ప్రాధాన్యత నివ్వాలని కనీసం తినే తిండిగింజలు కూరగాయలు తప్పనిసరిగా పురుగుమందులు రసాయన ఎరువులు వినియోగించ కుండా పంటలు పండించాలని కోరారు. ఆరోగ్యం పాడవకుండా ముందుగానే సరి అయిన ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటుగా కుటుంబ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పోటీ తత్వంతో ఎక్కువ రసాయనాలు వినియోగించకుండా చూడాలని కోరారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూమిలో 1% ఉండాల్సిన సారం 0.01% మాత్రమే ఉందని ఒకపక్క ఎరువుల ధరలు పెరగడమే కాకుండా ఎరువుల తయారీకి కావలసిన ఖనిజ నిలవలు తగ్గిపోతున్నాయని కాబట్టి కేవలం రసాయన వ్యవసాయం మీదే ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయాన్ని రసాయన వ్యవసాయంతో అనుసంధానం చేస్తూ నవధాన్య గణ ద్రవ జీవామృతం కషాయాలు వంటి వాటిని అవసరం మేరకు వాడుతుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతుగా దండుపాటి రామను సత్కరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్ ఎల్ వన్ సూర్యారావు ఐసిఆర్ పి కుమార్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మానసాదేవి ఆలయంలో ఏజీపీ పూజలు



చీపురుపల్లి,మే 23, ప్రభాతవార్త

చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల సూర్యనారాయణ కుటుంబ సమేతంగా శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నూతన ఏజీపీ కుటుంబ సమేతంగా శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ధర్మకర్త పిన్నింటి శ్రీనివాసరావు ఆలయ అర్చకులు నూతన ఏజిపి సూర్యనారాయణ కు ఆలయ సాంప్రదాయం ప్రకారము స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని సూర్యనారాయణకు అందజేశారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో యోగ కార్యక్రమం



కురుపాం, మే 23, ప్రభాతవార్త

యోగ మసోత్సవాలు సందర్భంగా కురుపాం ఎంపీడీఓ కార్యాలయంలోయోగ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన యోగ కార్యక్రమంలో ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి, సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు మే21 నుండి జూన్21వరకు యోగ దినోత్సలు జరుగుతాయని, జూన్21 జాతీయ యోగ దినోత్సవంతో ముగుస్తాయిని ఆమె తెలిపారు.

## నాగావళి నదిలో చేపల వేట



కొమరాడ, మే 23, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాగావళి నదికి ఎగువ ప్రాంతం నుంచి కొత్త నీరు వచ్చి చేరింది. దీంతో తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టులో ఉన్న చేపలు నదిలోకి వచ్చి చేరుతున్నాయి. దీంతో చేపలు పట్టేందుకు నాగావళి తీర ప్రాంత గ్రామాల ప్రజలు తండోపతండాలుగా నదిలో దిగి చేపల వేటను చేస్తున్నారు. ఈ సందడితో నాగావళి తీరంలో సంబరాలు జరుగుతున్నాయి అన్న చందంగా జనం కనిపిస్తున్నారు. దుగ్గి, కల్లికోట, గుంప, దలైపేట, గుమడ, టోడుము, కొట్టు, కొమరాడ తదితర గ్రామాలలో ప్రజలు చేపల వేటకు నాగవల్లి తీరప్రాంతానికి వెళ్తున్నారు.

## ఎంఇఓ 2గా జ్ఞాన శంకర్ బాధ్యతలు స్వీకరణ



నెల్లిమర్ల, మే 23, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండల విద్యాశాఖాధికారి-2గా మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.జ్ఞానశంకర్ అదనపు బాధ్యతలు. స్వీకరించారు. ఇంత వరకు స్థానంలో పనిచేసిన ఈ విజయ్కుమార్ ఏప్రిల్ 30వ తేదీన సదవి విరమణ చేయడంతో స్థానం ఖాళీ అయింది. ఎంఓ నగా శుక్రవారం బాధ్యతలు సేకరించిన జ్ఞాన శంకర్, కొండవెలగార పాఠశాల హెచ్ఎం బాధ్యతలు చూస్తూ ఎంఈఓ 2 బాధ్యతలును అదనంగా చేవడతారు. జ్ఞాన శంకరకు ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

## అలంకరణ లేదు ధూపం లేదు భోగం లేదు : పూజారి



సాలూరు, మే 23 ప్రభాతవార్త

సాలూరు గ్రామదేవత శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ నేపథ్యలో సిరిమాను తిరువీధి సంధర్భంగా అమ్మవారికి అపచారం జరిగిందని సిరిమాను అధిరోహించే పూజారి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అందులో వివరాలు ప్రకారం అమ్మవారి సిరిమాను ఊరేగింపు ముందు అమ్మ ప్రతిరూపమైన పూజరికి అలంకరణ చేయలేదని ఇంకా పూలదండ కూడ కనీసం వేయలేదని అలాగే ఎంతో ప్రీతి అయిన ధూపం భోగం లేదని తనతో అమ్మ పలికిస్తుందని పూజరి ధనంజేయరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాగే పూజరికి తెల్లవారి నుండి ఉపవాసంతో ఉంచారని ఇవన్ని ఎవరికి తెలియదా అని కోపం వస్తే అంతమైపోతుందని పూజారి మీదకు వచ్చి అమ్మవారు చెపుతున్నట్టుగా ఉన్న వీడియో పట్టణంలో హల్ చల్ చేస్తుంది.

## గర్భాంలో పారిశుద్ధ్యం పనులు షురూ



మెరకముడిదాం, మే 23 ప్రభాతవార్త

మెరకముడిదాం మండలం గర్భాం మేజర్ పంచాయతీలో జోరుగా పారిశుధ్యం పనులు జరుగు తున్నాయి. శుక్రవారం రాజులు వీధి, కొత్తవీధి, ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వాహనంతో చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. అలాగే వీదులు కాలువల్లో వున్న చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ జల్లటం జరిగింది. తొలగించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి పారిశుధ్యం కార్మికులు తరలించారు. పారిశుధ్యం పనులు గ్రామ కార్యదర్శి విశ్వనాదం పర్యవేక్షణలో జరిగాయి. పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ చందక శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## నిరోపయోగంగా అన్న ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ భవనం పరిశీలించిన ప్రత్యేక అధికారి ఎంపిడిఓ



పాచిపెంట, మే 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట శివారులో దశాబ్దాలు కాలం క్రితం నిర్మించిన ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ భవనమును పాచిపెంట మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బివి జె పాత్రో శుక్రవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ భవన సముదాయాలు పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఆ మేరకు ఆర్టిసి బస్ కాంప్లెక్స్ ను పరిశీలించినట్లు ఎంపీడీవో విలేకరులకు తెలిపారు. కాంప్లెక్స్ భవనం వృధాగా ఉండటం వల్ల పలువురు పాదచారులు బాటసారిలు పర్యవేక్షించిన అధికారులకు కనిపించారు.

## గ్రోత్ సెంటర్ వద్ద కారు అదుపుతప్పి కాలువలో పడింది



బొబ్బిలి, మే23 ప్రభాతవార్త

పట్టణ సమీపంలో రోహిత్ సెంటర్ వద్ద శుక్రవారం ఉదయం విశాఖ నుండి వస్తున్న కారు పార్వతీపురం నుంచి వస్తున్న వాహనాన్ని తప్పించి పోయి ప్రక్కనే ఉన్న కాలువలోకి దూసుకు పోయింది. పట్టణానికి చెందిన తన కుమార్తె వివాహానికి విశాఖ వెళ్లి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కార్‌లో ఉన్న వారికి ఏ అపాయం కలగపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకొని కారులో ఉన్న సాయి కృష్ణ కుటుంబాన్ని బయటికి తీసి సురక్షితంగా ఇంటికి చేర్చారు

## బొండపల్లి సచివాలయం ఆకస్మిక తనిఖీ



బొండపల్లి,మే23 ప్రభాతవార్త

మండలంలోని బొండపల్లి సచివాలయాన్ని మండల పరిషత్ ప్రత్యేక అధికారి సాల్మన్ రాజు , మం డల పరిషత్ అభివృద్ధి అధికారి తులసీనాథ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, రికార్డ్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా సచివాలయ పరిధిలో గల ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ నిర్ణీత కాలంలో అందే విధంగా విధులు నిర్వహించాలని తగు సూచనలు చేశారు.

## ప్రతీ మలేరియా కేసు చికిత్స జరిగేలా చూడాలి : మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాధరావు



కురుపాం, మే23 ప్రభాతవార్త

మన్యంలో ప్రతీ మలేరియా కేసు చికిత్స జరిగేలా చూడాలని మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాధరావు అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా వచ్చిన సందర్భంగా కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీ లించారు. డాక్టర్ మౌనికతో మలేరియా కేసులపై చర్చిం చారు. అందుతున్న సేవలు అడిగి తెలుసు కున్నారు. జిల్లా మలేరియా అధికాణి వై.మణి, సహాయ అధికారి సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సమస్యలను పరిష్కారం చేస్తాం : రైతు విభాగం జిల్లా అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు, మే23 ప్రభాతవార్త

దేశానికి రైతే వెన్నుముక రైతు లేనిది రాజ్యాలు ప్రభుత్వాలు ఏర్పడవని రైతులకు పరిష్కారం చేయడానికే వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రైతు విభాగ జిల్లా అధ్యక్షులుగా నియమించారని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన మహదేవ్ ఫణీంద్ర ఇంటి వద్ద విలేకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యులు రౌతు రాజేశ్వరి వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు మిత్తిరెడ్డి రమేష్ నాయుడు మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడుని సాలువతో సత్కరించారు పార్టీ పెద్దలు వైసీపీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసియ్య ఆశీస్సులతో ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారుఈ సందర్భంగా మంత్రి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ తొలగించిందని రైతులకు రైతు సేవ కేంద్రాల్లో 50% మాత్రమే వరి విత్తనాలు ఉన్నాయన్నారు వైసీపీ ప్రభుత్వంలో రైతుల కోసం ఎప్పుడు విత్తనాలు పురుగుమందులు యంత్ర పరికరాలు రాయితీ ద్వారా రైతులకు అందించేవారని కూటమి ప్రభుత్వంలో రైతులను పట్టించుకోని ఆలోచన లేదు అన్నారు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారుఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు,



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## ఒకరికి మోదం...ఇంకొకరికి ఖేదం
### ఎండియు ఆపరేటర్లలో ఆగని వేదన... డీలర్లలో తొంగి చూస్తున్న ఆనందం

గరివిడి, మే23, ప్రభాతవార్త


ప్రభుత్వం ఎం డి యూ ఆపరేటర్ ల ద్వారా కాకుండా పాత విధానం లొనే రేషన్ షాపు ల ద్వారా రేషన్ పొందే విధానాన్ని అమలు చేయడం తో ఎండియు ఆపరేటర్లలో వేదన చోటు చేసుకుంది. రేషన్ షాపు డీలర్ల లో ఆనందం తొంగి చూస్తోంది. ఒకరికి మోదం,ఇంకొకరి లో ఖేదం అన్న పరిస్థితి ఏర్పడింది. మండలం లో 30 పంచాయతీ ల్లో 46 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ఆపరేటర్లు 13 మంది ఉన్నారు. ఆపరేటర్లు13 మరో 13 మంది సహాయకులు తమకు ఉపాధి పోయిందని వారు తీవ్ర వేదనకు లోనయ్యారు. కాగా డీలర్లు మాత్రం తమకు గతం లో మాదిరిగా కొంత ఆదాయం చేకూరుతుందని వారిలో ఆనందం తొంగిచూస్తో%శీ% ది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం వలన ప్రజాల్లోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.రేషన్ దుకాణాలు వద్ద తమకు అనుకూలమైన సమయంలో రేషన్ పొందవచ్చని కొందరు ఆనందం వ్యక్తం చేస్తుండగా, ఎండియు వాహనాలు వలన తమ ఇంటికే సరకుల వచ్చేయని , అవిధానం లేకుండా పోయిందా అని మరొకొందరు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ విధానం వలన కొందరికి సౌలభ్యం,మరికొందరికి కష్టతరం గా మారింది.అయితే ఆపరేటర్ల కి వాహనం అందించి ఉపాధి కల్పించే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నప్పటికి వారిలో ఆందోళన నెలకొంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి
### ఆర్థిక సాయాన్ని అందించిన మంత్రి కొండపల్లి

బొండపల్లి, మే23, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముందున్నారు. ఎంతోమందిని ఆపత్కాలంలో ఆదుకొని అండగా నిలుస్తున్నారు. సి.ఎం సహాయ నిధి నుంచి, బొండపల్లి మండలం జి.పి అగ్రహారానికి చెందిన లోకవరపు భవానీకి మంజూరైన రూ.1,50,558 విలువైన చెక్కును శుక్రవారం తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి అందజేశారు. విపత్కర సమయంలో తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు మంత్రి శ్రీనివాస్‌కు, ప్రభుత్వానికి ఈ సందర్భంగా భవానీ కృతజ్ఞతలు తెలిపారు. గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



మక్కువ మే 23 ప్రభాతవార్త:

మండలంలోని కొయ్యన్నపేట గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి శ్యామల ఉపాధి హామీ పథకంలో నిర్మించిన పశువుల నేల తొట్టెను, బడే చెరువు పనులను ఆమె శుక్రవారం పరిశీలన చేశారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంకు వెళ్లి హాజరు, పిల్లలకు గర్భిణీలకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వరమ్మ, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైనిక్ ప్రవేశానికి అర్హత సాధించిన గ్లోబల్ విద్యార్థులు



గుర్ల, మే 23 ప్రభాతవార్త:

స్థానిక గ్లోబల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సైనిక్ స్కూల్ ప్రదేశానికి అర్హత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి మురళీధర్ రావు శుక్రవారం తెలిపారు.గూడెం గ్రామానికి చెందిన మజ్జి హర్ష వర్ధన్ 271/300.గుజ్జంగి వలస గ్రామానికి చెందిన అట్టాడకీర్తి ప్రియ 249/300 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గ్లోబల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతూ కోరుకొండ ప్రవేశ పరీక్షానికి ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ నేపథ్యంలో సైనిక్ స్కూల్లో ప్రవేశానికి అర్హత సాధించడంతో కరస్పాండెంట్ రెడ్డి మురళీధర్ రావు అభినందించారు అలాగే విద్యార్థిని తల్లిదండ్రులు తమ పిల్లలకు సైనిక్ స్కూల్లో ప్రవేశానికి అర్హత సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు.హా

## అక్రమాలకు తావు లేకుండా ఎక్సైజ్ గస్తీ ముమ్మరం.. ఎక్సైజ్ సీఏ సిహెచ్ చక్రవర్తి



చీపురుపల్లి,మే 23 ప్రభాతవార్త:

చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎటువంటి అక్రమాలకు తోవు లేకుండా ఎక్సైజ్ సిబ్బంది నిరంతరం గస్తీని ఏర్పాటు చేశామని చీపురుపల్లి ఎక్సైజ్ సిఐ సిహెచ్ చక్రవర్తి అన్నారు.విజయనగరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ విజయనగరం గారి ఆదేశం మేరకు చీపురుపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల 19 ఏ4 మద్యం దుకాణములను రాత్రి గస్తీ తిరిగి పరిశీలించడం జరిగిందన్నారు. ఎటువంటి అవకతవకలు కనుగొనలేదు ప్రతి దినము ఈ గస్తీ కొనసాగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి తెలిపి ఉన్నారు ఈ దాడులను ఎస్ఐ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు తక్షణమే విడుదల చేయాలి
### ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్



రామభద్రపురం, మే 23, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఉద్యోగుల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెండింగ్ డీఏలు తక్షణమే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్ డిమాండ్ చేశారు. మండల ఏపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ యుపీ స్కూల్లో తెలుగు, హింధీ పండిట్లు నియామకం చేపట్టక పోవడంతో తెలుగుపై విద్యార్థులు పట్టుకోల్పోతున్నారని, దీనివలన పిల్లలకు ఎంతో అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పాఠశాలలో తెలుగు, హింధీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఎసీటీ పోస్టులు మ్యాన్యు వల్ కౌన్సిలింగ్లో నిర్వహించాలని, ఎక్కువ మంది ఉపాధ్యాయులు కూడా దీనినే కోరుకు ంటున్నారని తెలిపారు. ఈ విషయమై గతంలో యూనియన్లతో చర్చల్లో ఆమోదం తెలిపిన మేరకు ఈ మ్యాన్యువల్ కౌన్సిలింగ్ జరపాలని కోరారు. ఏపీటీఎఫ్ యూ నియన్ నాయకులు కర్రి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## నీటి తీరువా బకాయిలు రైతులు చెల్లించాలి



దత్తిరాజేరు, మే 23, ప్రభాతవార్త

మండల పరిధిలోగల అన్ని గ్రామాల్లో నీటి తీరువా బకాయలు రైతులు వెంటనే చెల్లించాలని డిప్యూటీ తాసిల్దార్ వరప్రసాద్ అన్నారు మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పత్రిక విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఐదు సంవత్సరాల నుండి కట్టవలసిన బకాయిలు 63 లక్షల రూపాయలు నీటి తీరువా బకాయిలు రైతుల వద్ద వసూలు వసూలు చేయాలని రైతుల సచివాలయం వద్ద ఆన్లైన్ ద్వారా కట్టించు కోవాలన్నారు గ్రామ విఆర్ఓతో పాటు మండల కమిటీలో సభ్యులు ఏఎస్ఓఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ కమిటీనీ నియమించారన్నారు జూన్ 30 నాటికి నీటి తీరువ బకాయలు పూర్తిచేయాలన్నారు.

## కొత్తపేటలో వైసిపి, జనసేన మధ్య కొట్లాట

నెల్లిమర్ల, మే 23, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామంలో చెరువు నుంచి మట్టి తరలింపునుకు ఏర్పాటుచేసిన ట్రాక్టర్ ల విషయంలో వైసిపి, జనసేన వర్గీయుల మధ్య వివాదం జరిగి కొట్లాటకు దారి తీసింది. ఈ కొట్టాటలో వైసిపి కి చెందిన సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావుతో పాటు జనసేనకు చెందిన సువ్వాని రమణ, గురాన గోవింద, కళ్యాణపు లోకేష్, పంచాది రమణలు గాయపడ్డారు. సర్పంచ్ శ్రీను విజయనగరం సర్వజన ఆసుపత్రిలో చేరి చికిత్సపొందుతుండగా, జనసేన వర్గీయులు నెల్లిమర్ల మిమ్స్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇరు వర్గాల వారు ఇచ్చిన పిర్యాదు మేరకు రెండు వర్గాల మీద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. బి గణేష్ తెలిపారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం

కంచిలి, మే 23, ప్రభాతవార్త: కంచిలి మండలం జక్కర గ్రామంలో శ్రీశ్రీశ్రీఅభంజ నేయ స్వామి ఆలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా ఆలయ నిర్మాణం కోసం గ్రామ పెద్దలకు రూ.5016లు బుడ్డెపు కామేష్‌రెడ్డి భూదేవి దంపతులు విరాళంగా అందజేశారు.

## జాడుపూడి గ్రామస్థాయి కెఎపి అవగాహన సదస్సు



కంచిలి, మే 23 ప్రభాతవార్త: కంచిలి మండలంలో గల నిమ్మచలమ్మ వివో లో ఖరీఫ్ ప్రణాళిక మరియు నవధాన్యాలు సాగుపై చిన్నయ్య మాజీ సర్పంచ్ జడుపూడి పంచాయతీలో సెక్రటరీ సిహెచ్.ఈశ్వరావు, విఆర్ఓ అజయ్, వివిఎ వనజాక్షి రైతుల సమక్షంలో మండల యాంకర్ శివానందం నవధాన్యాలు గూర్చి మరియు పలుపంటల విధానం కోసం రైతులకు వివరించటం జరిగింది. అదే విధంగా మార్కెటింగ్ సర్టిఫికేషన్ కోసం నాటు ఆవుల కొనుగోలు కోసం మాట్లాడారు. అలాగే కిచెన్ గార్డెన్ వేసుకోమని చెప్పడం జరిగింది. గ్రామంలోని ఆదర్శ రైతులు దూపాన శేషగిరికి సన్మానం చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం కోసం, పీఎండిఎస్ కోసం మాట్లాడటం జరిగింది. రైతులతో ఖరీఫ్ ప్రణాళిక కోసం మరియు నవధాన్యాలు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించటం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి.శ్రీదేవి, మినా, పుష్ప, రోహిణి, భవానీ, విజయ లక్ష్మి, రేవతి, లీడ్ ఫార్మర్స్ అలాగే రైతులు హాజరయ్యారు.

## సైనిక్ పాఠశాల ప్రవేశ ఫలితాల్లో విజ్ఞాన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



కంచిలి, మే 23 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జాతీయస్థాయి సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కనీ విని ఎరుగని రీతిలో స్థానిక శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న 13 మంది విద్యార్థులు ఆలిండియా సైనిక్ స్కూల్ పాఠశాలకు ఎంపికయ్యారు. రామ్ చరణ్ (కంచిలి), ఎస్.గౌతమ్ కృష్ణ (సాలినపుట్టుగ), ఆర్.రామ్ (కొల్లూరు), ఓ.ఆదిత్య(కొల్లూరు), పి.నగేష్ (కంచిలి), దీప్తి ప్రధాన్(తొత్తిడిపుట్టుగ), జి.స్నేహ (పద్మతుల), కె.రోహిత్ (కొల్లూరు), ఆర్.రాఘవ (మకరాంపురం), ఎస్.ప్రభ (కంచిలి), ఎం.సందీప్ (అంపురం), ఎం.మధు (అంపురం), పి.చాందిని (కంచిలి) ఆలిండియా సైనిక్ స్కూల్‌కి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ ఉమా, సైనిక్ పాఠశాల విద్యార్థులకు తర్ఫీదిస్తున్న పాఠశాల సిబ్బంది మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలుపుతూ ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## గురువుల అడుగు జాడల్లో శిష్యులు

### -మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త: తనతో చదువుకున్న మిత్రుడు జవాన్‌గా దేశానికి సేవలు అందిస్తూ అమరుడైన నేపథ్యంలో ఆ కుటుంబానికి ఆదుకోవడానికి ముందుకొచ్చారు తోటి మిత్రులు. కొత్తపేట విక్టరీ జూనియర్ కాలేజీలో రెండు సంవత్సరాలు (2004-2006) కలసి చదువుకున్న అనుబంధంతో జీవితాంతం ఒకరికొకరు తోడుగా వుండాలని అనుకున్నారు. ఫలితంగా అమరుడైన సంతబొమ్మాళి మండలం వద్దివాడకు చెందిన ఆర్మీలో పనిచేసిన తమ మిత్రుడు రావాడ లక్ష్మణరావు కుటుంబానికి ఆడపిల్లల భవిష్యత్తును అందించాలనే సదుద్దేశంతో దీక్షిత, నందిని పేర్లు మీదుగా 40వేలు రూపాయలు సుకన్య సమృద్ధి యోజన ఖాతా లో జమ చేసారు. అలాగే తమ గురువు షణ్ముఖ మాస్టర్ ఫౌండర్‌గా వ్యవహరిస్తున్న కేపీ స్పందన ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లల చదువుల నిమిత్తం 10వేలు రూపాయలు కేటాయించారు. నిరంతరం సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్న తమ గురువు స్ఫూర్తితో వారు ఇటువంటి మంచి కార్యక్రమాలకు నడుం కట్టామని ఇక ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న వీరు గురువులను ఆదర్శంగా తీసుకోవడంతో పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో షణ్ముఖ మాస్టర్, అశోక్, సుందర్, సోమేష్, మాధవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవికి కేంద్రమంత్రి అభినందనలు




సీతంపేట, మే 23 ప్రభాతవార్త: ఐఐటీ గౌహతీ నుండి పీహెచ్‌డీ పట్టా సాధించిన డాక్టర్ గేదెల రవికి కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభినందనలు తెలిపారు. సీతంపేట మండలం, పెద్దపల్లంకివలస అనే మారుమూల గిరిజన ప్రాంతం నుంచి రావడమే కాకుండా, అంతటి ప్రఖ్యాత విద్యాసంస్థలో డాక్టరేట్ పట్టా సాధించడమంటే పట్టుదల, కృషి, సంకల్పం కలయికను సూచిస్తుందని కొనియాడారు. పరిశోధన పునరుత్పాదక ఇంధన వనరులు మరియు ఆరోగ్యానికి మేలు చేసే సమ్మేళనాల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంది. పారిశ్రామిక స్థాయిలో తక్కువ ఖర్చుతో బయోప్రాసెసింగ్ విధానాల అభివృద్ధికి ఈ పరిశోధన ఫలితాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రొఫెసర్ వెంకట దాసు, వీరంకి ప్రొఫెసర్ కన్నన్ పాక్షిరాజన్ సంయుక్త పర్యవేక్షణలో రోడోటోరుల ముసిలాజినోసా అనే ఒలియేజినస్ ఈస్ట్ ద్వారా లిపిడ్లు, కెరోటినాయిడ్లు బీటా కెరోటిన్ ఉత్పత్తిపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందడం గర్వకారణం అన్నారు.

## దోమల నివారణకు ఐఆర్ఎస్ ఏసిఎం స్ప్రేయింగ్




సీతంపేట, మే 23 ప్రభాతవార్త: సీతంపేట మన్యంలో వర్షాలు కురుస్తుండడంతో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి వీలుగా మురికి కాలువల్లో ఇళ్లల్లో మలేరియా దోమల నివారణకు ఐఆర్ఎస్ ఏసిఎం ఐదు శాతం ద్రావణాన్ని పిచికారి చేయడం జరుగుతుందని ధోనిభాయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భానుప్రతాప్, మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం కిల్లడా రూపాయి గ్రామాల్లో మొదటి రౌండ్ నిర్వహించిన ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ పరిశీలించారు. ఐఆర్ఎస్ ఏసిఎం ద్రావణాన్ని స్ప్రేయింగ్ చేయించుకుంటే మలేరియా దోమల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీని వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరిక సరస్వతి. ఆశ కార్యకర్తలు సచివాలయ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలి



వీరఘట్టం, మే 24 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలని ట్రైబల్ వెల్ఫేర్ డిడి, మండల నోడల్ ఆఫీసర్ ఆర్.కృష్ణవేణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో యోగాంధ్రపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెలరోజుల పాటు నిర్వహించనున్న యోగాంధ్రను అధికారులు అన్ని వర్గాలు ప్రజలు పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. యోగ దినచర్యలో భాగంగా ఒకటిగా ఉండాలని, దీనివలన ఆరోగ్యరీత్యా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెబుతూ పూర్తిస్థాయి ఆరోగ్యం పొందేందుకు వీలుంటుందన్నారు. యోగాంధ్రలో భాగంగా గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించి వారికి ఉత్సహ పరిచేందుకు వీలుగా పల బహుమతులు కూడా ఉంటాయని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పీడీ, పిఈటీలకు యోగా శిక్షకులుగా నియమించడమే కాకుండా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ, తహాశీల్దార్ చందక సత్యనారాయణ, ఎస్సై జి.కళాధర్, పిహెచ్‌సి వైద్యాధికారి జి.ప్రదీప్‌కుమార్, గృహనిర్మాణ శాఖ ఏఈ వినోద్, ఏపీఎం కె.రాము, ఆయుష్ వైద్యాధికారి శిరీష, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## బరంపురం ట్రైన్ వేళలు మార్చండి

ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త: బరంపురం-విశాఖపట్నం మధ్య నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్ వేళలు మార్చాలని వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ లలిత్ బోర్వాకు డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావు కోరారు. బరంపురంలో ఉదయం 5 గంటలకు ట్రైన్ బయలుదేరే విధంగా, అలాగే 9.50 నిమిషాలకు విశాఖపట్నం చేరే విధంగా వేళలు మార్చాలని కోరారు. అలాగే కమర్షియల్ మేనేజర్ కె.సందీప్‌ను కూడా కలిసి భువనేశ్వర్-విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కాకినాడ వరకు పొడిగించాలని కోరారు.



## ట్రైబల్ విద్యాసంస్థల్లో పటిష్ట విద్యా బోధన

### -ట్రైబల్ వెల్ఫేర్ డిడి కృష్ణవేణి వెల్లడి

వీరఘట్టం, మే 24 ప్రభాతవార్త: ట్రైబల్ విద్యా సంస్థల్లో పటిష్టంగా విద్యా బోధనకు అన్ని ప్రణాళికలతో గట్టి చర్యలు చేపడుతున్నట్లు ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఆర్.కృష్ణవేణి వెల్లడించారు. శుక్రవారం వీరఘట్టం విచ్చేసిన సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. తన పరిధిలో 65 ఆశ్రమ పాఠశాలలు, 471 జిపిఎస్ పాఠశాలలు, ఏడు గురుకుల పాఠశాలలు, ఆరు గురుకుల కళాశాలలు, రెండు మినీ గురుకులాలు, ఒక ఏపీఆర్జేసీ, రెండు ఎస్‌డిఈలతో పాటు 12 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయన్నారు. మొత్తం 566 విద్యాసంస్థలు తన పరిధిలో ఉన్నాయని, వీటిల్లో తగినంతగా సిబ్బంది ఉన్నారని చెబుతూ కొంతవరకు ఖాళీగా ఉన్న పోస్టుల్లో డీఎస్సీ ద్వారా భర్తీ కాగలవని ఆమె తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యాసంస్థలను పర్యవేక్షణ చేస్తూ సమర్థవంతమైన విద్యా బోధన పెంచే విధంగా,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించేవిదంగా తగు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

### -అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూన'



ఆముదాలవలస, మే 23 ప్రభాతవార్త: ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, మొదలవలస రమేష్, అన్నెపు రాము, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కీర్తి చక్ర అవార్డు గ్రహీత మేజర్ రామ్‌గోపాల్



సంతబొమ్మాళి, మే 23 ప్రభాతవార: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కీర్తి చక్ర పురస్కారమందుకున్న మేజర్ మల్ల రామ్ గోపాల్ నాయుడు కుటుంబ సభ్యులతో కలసి వెళ్లి శుక్రవారం కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. దేశ రక్షణ కోసం ప్రాణం సైతం లెక్క చేయకుండా పోరాడి నందుకు ఆర్మీ మేజర్ రాంగోపాల్‌కు కీర్తి చక్ర అవార్డుకు భారత మంత్రిత్వశాఖ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఆ అవార్డును భారత ప్రభుత్వం తరపున రాష్ట్రపతి ప్రధాన మంత్రి సమక్షంలో గురువారం అందించారు. దేశ సరిహద్దు వద్ద రాంగోపాల్ నాయుడు ప్రదర్శించిన పరాక్రమం, ఉగ్రవాదులను అంతమొందించిన తీరు దేశం పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. దేశభక్తి, అంకిత భావం, త్యాగం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని మంత్రి రామ్మోహన్‌నాయుడు కొనియాడి మేజర్‌కు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలతో టీడీపీ మహానాడు



ఆముదాలవలస, మే 23, ప్రభాతవార్త: ఆముదాలవలసలో టీడీపీ నిర్వహిం చిన మినీ మహానాడుకు వచ్చిన ప్రజలంతా ఉపాధిహామీ కూలీలని, వారికి మస్టర్లు వేసి మహానాడుకు తరలించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాల వలస పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నిర్వహించిన మహానాడుకు స్వచ్ఛందంగా వచ్చిన వారు చాలా తక్కువని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక వైకాపాను తిట్టడమే మహానాడు ప్రధాన అజెండాగా సాగుతుందని అన్నారు. సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, టీడీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పలేక బెదిరింపులకు పాల్పడి, అక్రమ కేసులు బనాయించి డివెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ, రాష్ట్ర సంపదను మొత్తం అమరావతిలో పెడుతున్నారని అన్నారు. మినీ మహానాడు కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటుందని అబద్దాలు చెప్పారని, శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ హయాంలోనే జరిగాయని, దీనిపై వాళ్లకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని రవికుమార్ సవాల్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, బెవర మల్లేశ్వరరావు,పొడుగు శ్రీనివాసరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లలో పైనాఫిల్ అమ్మకాలకు అనుమతి



సీతంపేట, మే 23 ప్రభాతవార్త: సీతంపేట మన్యంలో గిరిజనులు సాగు చేస్తున్న పైనాపిల్ రైతు బజార్లలో అమ్మ కాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ సీతంపేట ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు సీతంపేట ఐటీడీఏ పరిధిలో పైనాపిల్ సింహాచలం రకం పండిస్తున్నటువంటి రైతులకు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలో ఉన్నటువంటి రైతు బజార్లో పైనాపిల్ అమ్ముకొనుటకు అవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన రైతులు, సంఘాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు రైతు బజార్లలో అమ్ముకొనుటకు అనుమతి కొరకు ఐటీడీఏ ఉద్యాన శాఖను సంప్రదించగలరని తెలిపారు.

## కీర్తి చక్ర అవార్డు గ్రహీత మేజర్ రామ్‌గోపాల్‌కు మంత్రి ప్రశంసలు

### దేశ రక్షణలో అరుదైన గౌరవం దక్కడం జిల్లాకే గర్వకారణం



సంతబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త: దేశ రక్షణ బాధ్యతల్లో అత్యంత కీలకంగా ఉంటూ ఉగ్రవాదుల దాడులు సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మేజర్ మల్ల రాంగోపాల్ నాయుడుకు కీర్తి చక్ర అవార్డు దక్కడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శుక్రవారం ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఆయనకు గౌరవ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. మేజర్ రామ్‌గోపాల్ నాయుడు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామంలో జన్మించిన ఆయనకు ఇంత గౌరవం దక్కడం జిల్లాకు గర్వకారణమని మంత్రి అన్నారు.

## కీర్తి చక్ర అవార్డు మేజర్‌కు అభినందనలు వెల్లువ

సంతబొమ్మాళి, మే 23 ప్రభాతవార్త: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా కీర్తి చక్ర అవార్డు అందుకున్న మేజర్ మల్ల రామ్ గోపాల్ నాయుడుకు సంతబొమ్మాళి మండలంకు చెందిన పలువురు అభినందనలు తెలిపారు. మండల కేంద్రం సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న నగిరిపెంట గ్రామానికి చెందిన మేజర్ రామ్ గోపాల్ నాయుడు ఈ అరుదైన గౌరవం దక్కడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన తల్లిదండ్రులు అప్పలనాయుడు, హేమమాలిని, మల్ల గోవిందరాజులు మాస్టారు అన్నారు. అలాగే కుటుంబం స్నేహితులు తంగి రమణమూర్తి, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణారావు, చల్ల జగ్గారావు, పిరియా చంద్రశేఖర్, అల్లు రమేష్, కొండాల వెంకటరమణమాస్టర్, ముద్దపు లచ్చన్న, సనపల లచ్చన్న, నడుపూరి చిన్నబాబు మాస్టారు, డోల గోవిందరావు అభినందనలు తెలిపారు.

## సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే



కవిటి, మే 23 ప్రభాతవార్త: సమగ్ర శిక్ష ద్వారా 0 నుంచి 18 సంవత్సరాలు వయసు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వేలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ ఎల్.కృష్ణారావు, జె.అరుణ్‌కుమార్ కవిటి మండలంలోని అన్ని గ్రామాలలో తిరిగి ఇప్పటివరకు 10మంది దివ్యాంగ విద్యార్థులను కొత్తగా గుర్తించడం జరిగింది. ఈ సర్వే జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతుందని ఎవరైనా తమ తమ గ్రామాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అనగా దృష్టి లోపం, వినికిడి లోపం, మాట్లాడలేకపోవడం, నడవలేకపోవడం లాంటి ఏవైనా సమస్యలు ఉంటే వారిని 82473 93043, 9391164018 నెంబర్లలో సంప్రదించి నమోదు చేయించడం ద్వారా ప్రభుత్వం ద్వారా వచ్చే అలవెన్సులు, ఉచిత ఉపకరణాలు అందజేయబడతాయని రిసోర్స్‌పర్సన్స్ తెలియజేయడం జరిగింది. కావున గ్రామస్తులు, అంగన్వాడీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పైన తెలిపిన నెంబర్లలో సంప్రదించినచో పిల్లల ఇంటి వద్దకు వచ్చి వారి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన



జలుమూరు, మే 23 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి వ్యవసాయ రంగంలో 15 శాతం వృద్ధి రేటు పెంచడానికి గాను గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించారు. శుక్రవారం జలుమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉద్యాన పంటలు అయిన ఆయిల్ పామ్, జీడిమామిడి విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వినియోగించి తక్కువ నీటితో మొక్కలు ఎరువులు సక్రమంగా వినియోగించుకొని నాణ్యమైన అధిక దిగుబడులు పొందేటట్లు రైతులకు ప్రోత్సహించాలని కోరడం జరిగినది. వరి పంట నుండి ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, డ్రోన్ ద్వారా పురుగు మందులు స్ప్రేయింగ్ చేసే రైతులను గుర్తించాలని, పురుగు తెగుళ్లను గుర్తించడానికి వీలుగా ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను రైతులు డౌన్‌లోడ్ చేసి ఉపయోగించే విధంగా చేయాలని సూచించడం జరిగినది. కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డ్స్ ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరడం జరిగినది. ఫారం పాండ్స్ ప్రతి ఆర్ఎస్‌కె పరిధిలో 20 చొప్పున చేయడానికి గాను రైతులను గుర్తించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని వీఏఏలను కోరడం జరిగినది. ఈ సమావేశం లో ఎంపీడీఓ అప్పలనాయుడు, వ్యవసాయ అధికారి సురేష్, ఉద్యాన శాఖ అధికారిణి మంగమ్మ, వీఏఏలు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై అవగాహన ర్యాలీ




నరసన్నపేట, మే 23 ప్రభాతవార్త: నరసన్నపేట మండలం మాకివలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో యోగాంధ్ర 2025లో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ ర్యాలీలో భాగంగా ఆయుష్ వైద్యాధికారిణి సీతామహాలక్ష్మి మడపాం పంచాయతీలో ఇంటింటికి వెళ్లి యోగా పట్ల అవగాహన కల్పించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి కలుగుతుందని దీనిపై అవగాహన పరుచు కోవాలని పిలుపునిచ్చారు. వైద్య సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శిజావేద్ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేయండి

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూన'



ఆమదాలవలస, మే 23 ప్రభాతవార్త: నియోజవర్గంలో ఇరిగేషన్ పనులను గుర్తించి వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు, సాగునీటి ప్రాజెక్టుల సంఘం అధ్యక్షులకు ఆదేశించారు. శుక్రవారం ఇరిగేషన్ అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నియోజవర్గంలో ఎక్కడెక్కడ పనులు చేపట్టాలో గుర్తించి వాటిని వెంటనే చేపట్టాలని రానున్న ఖరీఫ్ సీజన్‌కు పనులు చేపట్టి సాగునీరుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు చూడవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. పనులకు నిధులు ఉన్నాయని వెంటనే పనులు చేపట్టి రైతులకు సకాలంలో నీరు అందించాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఈఈ పొన్నాడ సుధాకర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ రవికుమార్, ఏఈ కే.రాంబాబు, కింజరాపు దాలయ్య, పి.ఆర్ శివాజీ, నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, నియోజవర్గంలో ఉన్న నీటి సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం



ఇచ్ఛాపురం, మే 23 ప్రభాతవార్త: మండలం తులసిగాం గ్రామానికి చెందిన విఆర్ఏ భాగీరథి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. గత నాలుగు దశాబ్దాలుగా గ్రామంలో దండోరా వేస్తూ గ్రామసేవకునికి సేవలందిస్తున్నారు. ఆ కుటుంబానికి తులసిగాం యువసేన ఫౌండేషన్, గ్రామ యువత 28,100 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## సిర్తలి కర్రగట్టు చెరువులో అక్రమ కంకర తవ్వకాలు

### -పట్టించుకోని అధికారులు




కంచిలి, మే 23 ప్రభాతవార్త: కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ సిర్తలి కర్రగట్టు చెరువులో అక్రమ కంకర తవ్వకాలు జోరుగా సాగాయి. శుక్రవారం సాయంత్రం జెసిబి, ట్రాక్టర్లతో కంకరను భారీగా తరలిం చుకుపోయారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలా నికి చేరుకొని జెసిబి, ట్రాక్టర్ తాళాలు తీసుకుని వెళ్లిపోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. కొంతకాలంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో గల చెరువుల్లో కంకరను తీసుకుపోవడంతో చెరువులో గొయ్యిలు ఏర్పడి ప్రమాద సంఘటనలు జరుగుతున్నాయి. గతంలో అనేక చెరువుల్లో స్నానాలకు దిగి కంకర గోయ్యిల్లో పడి మృతి చెందారు. ఇంత జరుగుతున్న స్థానిక రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వ్యాపారులకు ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. రెవిన్యూ నిబంధనల ప్రకారం చెరువుల్లో కంకర తవ్వకాలు జరపకూడదన్న విషయాన్ని తెలిసినప్పటికీ, కంకర వ్యాపారస్తులు ఇవి ఏమి పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా రాత్రి సమయాల్లో ఈ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని స్థానిక రెవిన్యూ అధికారులకు ఫోన్‌లో సంప్రదించి నప్పటికీ ఎటువంటి స్పందన లేదు.

## ఎండిఓ ఆపరేటర్లను తక్షణం విధుల్లో తీసుకోవాలి




రాజాం, మే 23 ప్రభాతవార్త: గత నాలుగేళ్లుగా పిడిఎస్ రైస్ ఇంటింటికి డోర్ డెలివరీ ఎండిఓ ఆపరేటర్‌లుగా పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం వచ్చాక మా వ్యవస్థని రద్దు చేశారు. మాకు ఇంకా 2027 జనవరి వరకు టైం ఉంది కాబట్టి మమ్మల్ని కొనసాగించాలని లేదంటే ఉద్యోగ భద్రత కల్పించాలని, 9200 మంది ఎండియు ఆపరేటర్లు, అలాగే మాకు తోడుగా మరో తొమ్మిది వేలు మంది హెల్పర్లు దాదాపు 18,000 మంది దీని మీద ఆధారపడి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని, మమ్మల్ని రోడ్డు మీద పడకుండా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## రైతుల ఉత్పత్తులకు ఎగుమతి గిరాకీ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది



ఆమదాలవలస, మే 23, ప్రభాతవార్త: ప్రకృతి సహజ వనరులు పుష్కలంగా ఉన్న శ్రీకాకుళం జిల్లాలో ఉద్యానవనంగా పిలవబడే ఉద్దానంలో నేడు రైతులు, రైతు కూలీలు ప్రజలు పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులు జలాశయాలు ఏర్పాటు చేశామని ధీమా వ్యక్తం చేయటం కాదని, రైతులు ఉత్పత్తులకు ఎగుమతి గిరాకీ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అఖిలభారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సిపాన గుణవతి గుర్తు చేశారు. ఆమె ఈ విషయంపై శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, కంచిలి, మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాలు ఉన్నాయని ఈ ప్రాంతంలో అత్యధికంగా దిగుమతి ఉత్పత్తి చేస్తున్న మామిడి, జీడి, పనస, జామి, కొబ్బరి, మిర్చి పంటలకు గిరాకీ కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని అన్నారు. పంటల ఉత్పత్తుల అభివృద్ధికి అవసరమైన వనరులు కల్పిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వాల అధినేతలు వారి జీవనాధారమైన ప్రధాన ఉత్పత్తులైన జీడి, మామిడి పనస, కొబ్బరి ఉత్పత్తులకు విదేశాలకు ఎగుమతి చేసే, ప్రభుత్వాలు అభివృద్ధి ఫలాలను రైతులకు అందించడంలో ఎందుకు విఫలం అవుతున్నాయని ఆమె ప్రశ్నించారు, ఈ ఏడాది ఆశా జానకంగా ఉత్పత్తి అయిన మామిడి, పనస ఉత్పత్తులు గిరాకి లేక దళారుల పాలు అవుతున్నాయని, రైతుల ఉత్పత్తులను నిలువ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ ప్లాంటును ఏర్పాటు చేయాలని ఆలోచన కూడా ప్రభుత్వం పరిశీలించకపోవడం విచారకరమని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం కూడా ప్రకృతి పరంగా సంక్రమించే తేమ, ఇతర కీటకాల ప్రభావం పడి పంటలు ధ్వంసం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ప్రాంతంలో పంటలకు విదేశాల్లోనూ మన దేశ మెట్రోపాలిటీ సిటీలైన హైదరాబాద్, చెన్నై కలకత్తా, బెంగళూరు, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు ఎగుమతి చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రతిపాదనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు.ఈ ప్రాంతంలో ప్రజలకు వ్యాప్తి చెందుతున్న కిడ్నీ వ్యాధులు శాశ్వత పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉందని డాక్టర్ గుణవతి అన్నారు.

# ముక్కు మీద నలుపు పోయేదెలా?



చర్మ సమస్యలలో బ్లాక్ హెడ్స్ సర్వసాధారణం. అయితే, వీటిని తొలగించుకోకపోతే ముఖం కాంతి విహీనంగా కనిపిస్తుంది. చర్మరంధ్రాల్లో నూనె, మృతకణాలు, ధూళి చేరడం వల్ల ఇవి ఏర్పడతాయి. మరి వీటిని తొలగించుకోవడమెలానో చూద్దామా!

**స్టీమ్ ట్రీట్మెంట్:** బ్లాక్ హెడ్స్ తొలగించడానికి సులువైన మార్గాల్లో ఆవిరిపట్టడం ఒకటి. కనీసం ఐదు నుంచి పదినిమిషాల పాటు ఇలా చేయాలి. ఆపై తడి వస్త్రంతో మృదువుగా తుడిస్తే సరి. బ్లాక్ హెడ్స్ బయటకు వస్తాయి. లేదా వీటిని తొలగించడానికి ప్రత్యేకమైన సాధనం ఉంటుంది. దాన్ని ఉపయోగించి కూడా వీటిని తీయొచ్చు.

**తేనె స్క్రాబ్:** తేనెకు సహజంగా బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువ. దీన్ని ఒక టీస్పూన్ తీసుకుని అందులో కాస్త చక్కెర కలిపి ముఖానికి రాయండి. ఇప్పుడు వేళ్లను తడుపుతూ మృదువుగా స్క్రాబ్ చేసి 10 నిమిషాల తర్వాత కడిగేస్తే సరి. ఇది చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు... బ్లాక్డ్స్‌నై తగ్గుతుంది.

**బేకింగ్ సోడా పేస్ట్:** బేకింగ్ సోడా చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్ చేయండి. దీన్ని బ్లాకెడ్స్ ఉన్న చోట రాసి 5 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే సరి. అయితే, దీన్ని వారానికి ఒకసారి మాత్రమే చేయాలి. ఇలా కొన్నాళ్లు చేస్తే సహజం మస్య దూరమవుతుంది.

**గ్రీన్ టీ మాస్క్:** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయి. వాడేసిన ఈ టీ పొడిని ముఖానికి రాసి 15 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై చల్లని నీటితో కడగండి. ఈ మాస్క్ బ్లాక్‌హెడ్స్ తగ్గించడంతో పాటు చర్మానికి తాజాదనం ఇస్తుంది. అయితే, ఇవేవీ పనిచేయనప్పుడు సాలిసిలిక్ యాసిడ్ ఫేస్ వాష్‌ని ఎంచుకోవచ్చు. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి బ్లాక్‌హెడ్స్ తొలగిస్తుంది. గ్లైకాలిక్ యాసిడ్ క్లెన్సర్. చర్మ రంధ్రాల్లో నూనె, దుమ్ము పేరుకోకుండా అడ్డుకుంటుంది. నోస్ స్ట్రిప్స్ మార్కెట్లో దొరుకుతాయి. దాన్ని ముక్కుపై వేసి పదినిమిషాల తర్వాత తీసేస్తే అవి సులువుగా వచ్చేస్తాయి. అప్పటికీ సమస్య తీవ్రంగా ఉంటే సొంతవైద్యం వదిలి చర్మ వైద్యులను సంప్రదించండి. □

# మహిళలే భాగస్వామ్యమైతే..

**ఇంటిని నడిపే ఇల్లాలి చేతికి స్టీరింగ్ ఇస్తే... వ్యవసాయం జీవనాధారంగా బతుకుతున్న వారికి సాంకేతికత పరిచయం చేస్తే... దానిలోనూ మహిళలే భాగస్వామ్యమైతే... ఇలాంటి వినూత్న ఆలోచనలకు వేదికైంది సంగారెడ్డి జిల్లా. క్షేత్ర స్థాయిలో వీటన్నింటినీ ముందుండి నడిపిస్తున్నారు అక్కడి పాలనాధికారి క్రాంతి, కార్యసాధనకోసం ఆమె అనుసరిస్తోన్న ప్రణాళికలు ఆమె మాటల్లోనే...**



"చిన్నప్పట్నుంచీ ఏ పని ప్రారంభించినా... పూర్తయ్యేదాకా వదిలిపెట్టేదాన్ని కాదు. అదే ఈ స్థాయి అధికారిగా నాకు పాలన తెచ్చిపెట్టింది. అయితే, ఈ రంగంలోకి రావడం... అమ్మానాన్నల కోరికతో పాటూ నా అభిలాష కూడా. అమ్మ లక్ష్మి ..., నాన్నారెడ్డి. ఇద్దరు డాక్టర్లే. అక్క కూడా ఈ వృత్తిలోనే ఉంది. మాది కర్నూలు. నేను నాలుగో తరగతి చదువుతున్నప్పుడు అమ్మ నాకో మాట చెప్పింది. మహిళగా మనం మంచి స్థానంలో ఉన్నప్పుడే అట్టడుగు స్థాయి వాళ్లకి సాయం చేయగలం అని. నాన్న మాటల్లో ఐఎఎస్ గురించి తెలుసుకున్నా. సివిల్స్ సాధించాలన్న లక్ష్యం అప్పుడు ఏర్పడిందే. అందుకే మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా.. రెండుసార్లు ఓటమి ఎదురైనా.. మూడో ప్రయత్నంలో 65వ ర్యాంకు9 సాధించా. ఈ పట్టుదలకు అమ్మే నా స్ఫూర్తి. ఆమె ఎండి చేయాలనుకున్నారు. దానికోసం రాత్రుళ్లు రెండు, మూడు వరకూ చదివింది. లక్ష్యసాధన కోసం కష్టపడటం ఆమె నుంచే నేర్చుకున్నా.

**ప్రోత్సహిస్తే చాలు..** మహిళలు ఏ రంగంలో రాణించాలన్నా.. వాళ్లకి కాస్త ప్రోత్సహం ఇస్తే చాలు. దేనిలో తీసిపోరని నిరూపించుకుంటారు. మహిళా అధికారిణిగా నేనే వాళ్లకు చేయూత అందించకపోతే.. ఇంకెవరు ఇస్తారు. అందుకే నేను పనిచేసే చోట మహిళలు, యువత ఆర్థిక స్వావలంబన కోసం.. మార్గాల్ని వెతుకుతుంటా. ఆడవాళ్లు బయటికి వస్తే చాలు. తిరిగి ఇంటికి వెళ్లేదాకా వాళ్లు ఎలా ఉన్నారో అన్న బెంగే. అందుకే క్యాబ్ డ్రైవర్లుగా ఆడవాళ్లే ఉంటే.. రక్షణ కల్పించొచ్చు అనిపించింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా.. 34 మంది మహిళలకు ఇందులో శిక్షణ ఇపించాం. లబ్ధిదారుల ఎంపిక నుంచి.. శిక్షణ, రుణాల మంజూరు, ఉపాధి వరకూ అన్నీ జిల్లా యంత్రాంగమే చూసుకుంది. క్షేత్రస్థాయిలో సమావేశాలు, పంచాయతీ అధికారులు, శిక్షణ కోసం టీచర్లు.. ఇలా ప్రతిదీ సవాలే. అన్నింట కోసం పరుగులు పెట్టాల్సిందే. అప్పుడే ప్రతిఫలాన్ని అందుకోగలం. ఏదైనా పని చేయాలా? వద్దా? అన్న ధర్మసంకటంలో పడితే.. వెంటనే నా భర్త ఆశిష్ సలహా తీసుకుంటా. తనే నా మొదటి గైడ్. ఆయినా కలెక్టరే. కామారెడ్డిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఎప్పుడైనా ఒత్తిడి అనిపించినా.. ఏకాగ్రత లోపించినా.. ఇష్టమైన పనుల వైపు మనసు మళ్లించుకుంటా. ఇప్పటికీ వారానికోసారైనా టెన్నిస్ ఆడతా.



**డ్రోన్ ఆపరేటర్లుగా...** పంటకు పట్టే చీడపీడల్ని తొలగించడానికి రసాయనాలు పిచికారీ చేయాలి. ఇలా చేయడానికి ఆధునిక పద్ధతులేమీ అందుబాటులో లేవు. ఉన్నా, అన్నీ ఆర్థికభారంతో కూడుకున్నవే. వీటన్నింటికి పరిష్కారంగా సాంకేతికతను పరిచయం చేయాలనుకున్నాం. 'నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా రాష్ట్రంలోనే తొలిసారి.. మహిళా సంఘాల సభ్యులకు డ్రోన్ ఆపరేటర్లుగా తర్ఫీదు నిప్పించాం. 54 మంది మహిళలకు 9 రోజులు ఈ శిక్షణ కొనసాగింది. క్షేత్రస్థాయిలో ఈ పథకం అందుబాటులోకి వస్తే.. సంప్రదాయ పద్ధతుల్లో రోజంతా చేసే పనిని.. డ్రోన్లు గంటల్లో పూర్తిచేస్తాయి. దీని కొనుగోలుకు రూ.10 లక్షల దాకా ఖర్చవుతుంది. ఇప్పటికే ఆరుగురికి 80 శాతం రాయితీతో కూడిన రుణం అందించాం. మిగతా వారికి గ్రామైక్య సంఘం, మండల సమాఖ్యల ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు ఇప్పించేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నాం. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులతోపాటు సమయం కూడా ఆదా కానుంది. □

# వేసవిలో సౌకర్యంగా ..





అసలే బయట ఎండలు పెరుగుతున్నాయి. ఆఫీసు నుంచి ఇంటికొచ్చి , పనంతా చేసేస్తాం. ఆపై స్నానం చేసి రిలాక్స్ అవుతాం. అందుకు మనం ఎంచుకునేది సాధారనంగా నైటీయే అవుతుంది కదా! కేవలం నిద్రపోయే ముందే కాదు, కొందరు తల్లులు కూడా సౌకర్యంగా ఉంటాయని రోజంతా అవే వేసుకోవాలనుకుంటారు. అలాంటప్పుడు అనుకోకుండా బయటకు వెళ్లాలన్నా, పిల్లల్ని అలా బస్‌దాకా వెళ్లి ఎక్కించి వద్దామన్నా లేదా ఇంటి ముందు మార్కెట్‌కి వెళ్లి అత్యవసరమైన వస్తువుల ఏదైనా తీసుకొద్దామన్నా ఈ నైటీతో బయటకి వెళ్లడానికి సంకోచం. అలా అని ప్రతిసారీ అవసరం వచ్చినప్పుడు డ్రెస్ మార్చుకోవాలంటే సమయం వృథానే కదా. పైగా సాధారణ నైటీలతో వచ్చే చిక్కేంటంటే పైనుంచి కిందకి ఒకేలా ఉండి చూడడానికి కొంచెం ఎబ్బెట్టుగా ఉంటాయి. ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా త్రీ ఫోర్త్, అంతకంటే తక్కువ లెంత్‌లో కూడా చూడడానికి గౌనులా ఉండే నైట్‌వేర్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చేశాయి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఓ లెగ్గింగ్ వేసుకోవచ్చు. క్రేప్, కాటన్, శాటిన్, సిల్క్, రేయాన్. లాంటి ఎన్నో రకాల్లో అందుబాటులో ఉంటుంన్నాయి. తక్కువ బరువుతో, అచ్చం డ్రెస్సుల్లానే ఉండే ఈ నైట్‌వేర్‌లు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. సౌకర్యంగా ఉండడంతోపాటు మంచి లుక్‌నీ ఇస్తాయివి. నాచ్చయా ఆన్‌లైన్లో వెతికేయండి.









# మేలు చేసే మల్బరీ



మల్బరీ పండ్లు.. వీటినే బొంతపండ్లు అనికూడా అంటారు. ఇవి నలుపు, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఫైటోన్యూట్రియంట్లు ఎక్కువ. అలానే, విటమిన్లు బి 1,2,3, సి,ఇ,కెతో పాటు పొటాషియం, జింక్ దీన్నుంచి తగినంతగా శరీరానికి అందుతాయి.

- వీటిలో జీర్ణక్రియను మెరుగుపరిచే పీచు సమృద్ధిగా ఉంటుంది. ఇది పేగు కదలికను సులభతరం చేస్తుంది. జీర్ణసంబంధిత వ్యాధులతో బాధపడే వారు రోజువారీ ఆహారంలో నీటిని చేర్చుకుంటే ఉపశమనం ఉంటుంది.
- మల్బరీల్లో ఉండే పీచు బరువుని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నిర్మూలించే ఆంతో సైనిన్‌లు ఇందులో పుష్కలంగా ఉండి పెద్దపేగు, చర్మ, ప్రొస్టేట్ క్యాన్సర్లను దరిచేరనివ్వవు.
- ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల పనితీరుని మెరుగు పరుస్తాయి. దీంతో గుండె, ఇతర శరీర భాగాలకి రక్తప్రసరణ సరిగ్గా జరిగి రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి.
- రోగనిరోధకశక్తిని మెరుగు పరచడంలోనూ మల్బరీలు ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయదు.
- విటమిన్-కె, కాల్షియం, ఐరన్ పోషకాలు ఎముకలు గుల్లబారకుండా కాపాడతాయి. □

**చెలి చిట్కా**

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విటమిన్లు పెరుగుతాయి. □

# మిలియరీ టి.బి

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది క్షయవ్యాధి యొక్క ఒక రూపం. ఇది ప్రాణాంతకమైన క్షయవ్యాధి. ఇది ప్రెమరీ ఇన్ఫెక్షన్ సోకిన కొన్నివారాలకి వస్తుంది. పెద్ద సంఖ్యలో బ్యాక్టీరియా రక్తంలో, లింఫ్ ద్వారా ప్రయాణించి శరీరమంతటా వ్యాపించినపుడు వస్తుంది. ఇది అనేక అవయవాల్ని ప్రభావితం చేయడం వల్ల దీన్ని డిసెమినేటెడ్ టి.బి. అని అంటారు. ఇది జనరలైజ్డ్ మాసివ్ ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది అన్ కంట్రోలబుల్ ట్యూబర్క్యులోసిస్. ఇది ఊపిరితిత్తులోని అల్వియోలార్ కణాలు దెబ్బతినడం వల్ల మాక్రోఫేజ్‌లతో చుట్టబడి గ్రాన్యులోమాని ఏర్పరుస్తాయి. ఇవి చిన్నచిన్న మిల్లెట్ గింజల మాదిరి ఉండడం వల్ల దీనికి మిలియరీ ట్యూబర్క్యులోసిస్ అని పేరు వచ్చింది. ఇది లాటిన్ పదం మిలియారియస్ నుండి వచ్చింది. 1700లో జాన్ జాకబ్ మాంగెటనఅనే శాస్త్రవేత్త మెదట దీన్ని గుర్తించడమైనది. ఇది అంటువ్యాధి అని చెప్పవచున ఇవి ఆక్టివ్, విసరల్, కేషియస్ ట్యూబర్కుల్స్ లేదా నోడ్యుల్స్ అని చెప్పవచ్చు. ఇది లివర్ (40%), లంగ్స్ (70%), ప్లీహం (15%) క్లోమం (5%) కిడ్నీ, ఎడ్రినల్ గ్రంథులు, ఎముక యజ్జ, పెరికార్డి యం, కండ్లు, కేంద్రీయ నాడీ మండలం, లింఫాటిక్ సిస్టమ్ వంటి అవయవాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. దీన్నే క్షయవ్యాధి క్యూటిస్, అక్యుటా జెనరలిసాటా, క్షయవ్యాధి క్యుటిస్ డిస్సెమినాటా అని కూడా అంటారు. ఇది పల్మోనరీ కేసుల్లో 2%, ఎక్స్‌ట్రా పల్మోనరీ కేసుల్లో 20% వ్యాప్తి చెందిన క్షయవ్యాధి ఇది 10-30% పెద్దలు, 20-40% పిల్లల్లో వస్తుంది.

**కారణాలు :** హెచ్ఐవి పోషకాహారలోపం, అపరిశుభ్రత. రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయని వ్యక్తుల్లో ఇది సర్వసాధారణం దీన్నే 'ఇమ్యూనోకాంప్రమైజ్' అంటారు. రక్తం, లింఫ్‌లో వేల సంఖ్యలో ట్యూబర్కుల్ బాసిల్లై గ్రాన్యులోమాటస్ రియాక్షన్‌ను కల్గి ఉంటాయి. దీనివల్ల ఊపిరితిత్తుల గాయాలు గ్రాన్యులోమాటస్ లోని మాక్రోఫాజ్‌లు మరియు లింఫోసైట్స్ కేసియస్ నెక్రోసిస్‌తో లేదా లేకుండా ఉంటాయి. ఇది టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది. ఇది స్త్రీలలోకన్నా పురుషుల్లోనే ఎక్కువగా వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** నీరసం, ఆయాసం, జ్వరం, రాత్రిళ్ళు చెమలు కారడం, కడుపునొప్పి, రక్తంతో కఫం రావడం తలనొప్పి ఆకలి తగ్గడం, లింఫ్ గ్రంథుల వాపు, జలోదరం, ప్లూరల్ ఎఫ్యూజన్. జ్వరం ఉదయాన ఎక్కువగా రావడం ఉంటుంది. వ్యక్తిత్వంలో మార్పు, మెంటల్ ఛేంజ్స్ రావడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. రక్తహీనతతో పాలిపోయి ఉంటారు.



**పిల్లలు :** విరేచనాలు, వాంతులు, ఫిట్స్, తలనొప్పి, జాండీస్, మెడ బిగదీయడం, వెలుతుర్ని చూడలేక పోవడం లివర్, స్ప్లీన్ వాపు రావడం, పోషకాహారలోపం, బరువు తగ్గడం, దగ్గు, ఆయాసం జ్వరం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. కొందరిలో జ్వరం ఉండదు. కాని శరీరం శుషించిపోయి మెటస్టాటిక్ కార్సినోమాలాగా ఉంటుంది. దీన్ని క్రిప్టిక్ మిలియరీ టి.బి. అని అంటారు. ఇది ముసలివారిలోలో ఎక్కువగా కన్పిస్తుంది. క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలుగా ఉంటుంది. □

# శని త్రయోదశి



భూమిపై, అక్కడ నివసించే జీవజాలం పై నవగ్రహాల ప్రభావం ఎప్పుడూ వుంటుంది. అన్ని గ్రహాలలోకీ ముఖ్యంగా శనిగ్రహానికి భయపడని మనిషి వుండరు. ఎందుకంటే శని యొక్క ప్రతికూల దృష్టికి వున్న శక్తి అటువంటిది కనుక.సూర్యభగవానుడు, ఛాయాదేవికి కలిగిన పుత్రుడే శని. యమధర్మరాజు, యమునలకు అగ్రజుడు. వారములలో శనివారం ఏడవది కనుక ఆయనకు ఏడు సంఖ్య అంటే ప్రీతి. ఆయన వాహనం కాకి. శని వల మాత్రమే కాక, మనిషికి కర్మానుసారంగా కూడా కష్టాలు ప్రాప్తిస్తాయి. దానిని ధర్మబద్ధంగా అమలుచేసే వాడు ఆయన. ప్రకోపిస్తే నానా యాతనల పాలుచేయటమేకాక, కరుణించిన వాళ్ళను అందలమెక్కించే శ్రేయోభిలాషి కూడా అవుతాడని చెప్తాయి. నువ్వులు, నల్లవస్త్రం, నీలం, ఇనుము, బద్దకం, అపతిశుభ్రత అన్నవి శనికి నిలయాలు. శని మహాత్మంలో బృహస్పతి, దేవతలు, ఋషులు శని ప్రభావం వల్ల పడిన ఇబ్బందుల గురించీ వర్ణింపబడింది. పార్వతీదేవి నలుగు పిండికి ప్రాణంపోసి వినాయకోద్భవం జరిగినపుడు సకల దేవతలూ ఆశీర్వదించగా, శనిదేవుడు తల ఎత్తి చూడలేదని ఆమె కోపగించుకుంది. విధిలేక ఆయన చూసినందువల్లే మానవ రూపంలోని తలను కోల్పోవలసి వచ్చిందని 'బ్రహ్మవైవర్త పురాణం'లో చెప్పబడింది. విక్రమాదిత్య మహారాజుకూడా శనిగ్రహ పీడితుడే.అయితే, ఇందరిపై ప్రభావాన్ని నిరాటంకంగా చూపగలిగిన శని హనుమంతుని విషయంలో వెనుకడుగు వేయక తప్పలేదు. యధాప్రకారం ఆయననూ పట్టి పీడించాలని ప్రయత్నించగా ఆయన అమాంతంగా పెరిగిపోయి విదిలించి కొట్టాడట. సూర్యదేవుడు అదిచూసి హనుమంతుని భక్తితో పూజించిన వారికి శనిబాధలుండవనీ దీవించాడట. శనేశ్వరుడు స్వయంభుగా వెలసిన క్షేత్రం శని శింగణాపూర్. అహమద్ నగర్ జిల్లాలో వుంది. ఈ స్థల పురాణం ప్రకారం ఒకరోజు గొర్రెలకాపరి నేలను త్రవ్వుతుండగా ఆ ఇనుపచువ్వ ఒక రాయికి తగిలి రక్తం వచ్చిందట. అతని కలలోనే శనిదేవుడు కనిపించి తానే అక్కడ వెలసానని, నిత్యపూజలు, శనివారం తైలాభిషేకం చేయించాలని చెప్పారట. అంతే కాకుండా, తనకు ఎలాంటి గుడులూ కట్టకుండా అలా బహిరంగ దేశంలోనే వుంచమని చెప్పి, ఆ ఊళ్ళో దొంగతనాలు, దోపిడీలు జరగకుండా చూస్తానని వరం ప్రసాదించాడట. అందుకే, ఇప్పటికీ అక్క ఎవరింటికీ, షాపులకీ, కార్యాలయాలకూ తలుపులు వుండవు. శనేశ్వరునికున్న అతికొద్ది క్షేత్రాలలో ముంబైలోని దేవనార్, కర్ణాటక రాష్ట్రంలోని పావగడ మరియు తూర్పు గోదావరి జిల్లాలోని మందపల్లి ముఖ్యమైనవి. శని త్రయోదశి రోజున నువ్వులనూనె, బొగ్గులు, నల్ల వస్త్రం, ఇనుము, నవధాన్యాలు ఒక నల్లటి బట్టలో కట్టి దానమివ్వాలి. లేదా పారే నీటిలో వదలాలి. కాకికి ఆహారం పెట్టడం, పేదవారికి నల్లని వస్త్రదానం చేయటం మంచిది. శనివారం రోజున ఎటువంటి నూనెలుగానీ, తోలు సంబంధ వస్తువులు, గొడుగు, నవధాన్యాలను గానీ కొనకపోవటం చేయాలి. ఏ రాశి వాళ్ళయినా శని ప్రతికూలంగా వుంటే, లేదా ఏలినాటి శని దశ నడుస్తుంటే అష్టకష్టాలు పడతారు. కాబట్టి, శని యొక్క అనుకూల దృష్టికోసం శని త్రయోదశీ పూజ వలన శనిదేవుని ప్రసన్నం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఉపవాసంతో 108 సార్లు శనేశ్వర మంత్రాన్ని జపించి శుభానుగ్రహం పొందగలరు.

**- దేగల అనితాసూరి,**

ఆధ్యాత్మికం

# పని సులువు చేసే గ్లిజరిన్ !

గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో మాత్రం తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందామా !



- మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబార న్విదు.
- పనిచేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచుకోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలిపోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమైపోయినట్లే.
- గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది.
- తాళంచెవి సరిగా పనిచేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడం సహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నించండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపోతుందో చూడండి.
- పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# సెలవుల్లో సరదాగా..

వేసవి సెలవులు మొదలైన నాటి నుంచి జరిగే ప్రతి విషయమూ పిల్లలకెంతో నచ్చుతుంది. ఎన్నో మధుర అనుభూతుల్ని అందిస్తుంది. వాటిని పదిలంగా భద్రపర్చుకునే అవకాశం ఇవ్వండి. వారికి నచ్చేవన్నీ పొందుపరుస్తూ ఓ చక్కని స్క్రాప్ బుక్ తయారు చేసుకోనివ్వండి. కెమెరాలో నచ్చిన ప్రదేశాలూ, వస్తువులూ, వ్యక్తులను బంధించి.. వాటి కాపీలను అందులో జత చేస్తూ మనసు చెప్పినట్లు రాయనివ్వండి. ఎంత ఉత్సాహంగా చేస్తారో మీరే చూడొచ్చు. ఈ పని వారి సమయాన్ని చక్కగా సద్వినియోగం చేస్తుంది. చిన్నారుల ఊహలకూ, ఆలోచనలకూ ఊతం ఇస్తుంది. బంధాలనూ, చక్కగా వ్యక్తపరిచేందుకు తోడ్పడుతుంది. □



24-5-25 TERA PAGE 8.qxd:24-5-25 TERA PAGE 8.qxd 1/1/02 5:56 AM Page 1



## హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఘటికాచలం'

**నిఖిల్ దేవా దుల** హీరోగా నటిస్తున్న సినిమా 'ఘటికాచలం. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. 'ఘటికాచలం చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ సినిమాను మాస్ మూవీ మేకర్స్ పై ప్రముఖ దర్శకుడు మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 31 "ఘటికాచలం సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు రంగధామ్ మాట్లాడుతూ, 'ఘటికాచలం చిత్రంలో నేను చిన్న రోల్ చేశాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మా చిత్రాన్ని మారుతి, ఎస్ కేఎన్ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది అన్నారు.నటుడు జోగి నాయుడు మాట్లాడుతూ, 'ఘటికాచలం మంచి కంటెంట్ ఉన్న సినిమా. కంటెంట్ బాగున్న చిత్రాలను తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. ఈ చిత్రంలో నేనొక చిన్న రోల్ చేశాను. ఈ నెల 31న థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న 'ఘటికాచలం చిత్రాన్ని మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు షాన్ మాట్లాడుతూ, 'ఘటికాచలం సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ



సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. అన్నారు. డైరెక్టర్ అమర్ కామేపల్లి మాట్లాడుతూ హారర్ మూవీస్ ఇష్టం లేదనే సరైన హారర్ మూవీ చూడలేదని అనుకుంటాను. 'ఘటికా చలం సినిమా టెక్నికల్‌గా హై క్వాలిటీతో ఉంటుంది. ప్రొడ్యూసర్ రాజుగారు ఇచ్చిన కథలో మంచి నావెల్టీఉంది. ఆ నావెల్టీనే టెక్నికల్‌గా హై క్వాలిటీతో మూవీచేసేందుకు స్ఫూర్తినిచ్చింది. డీవోపీ మనోజ్, ఇటాలియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఫ్లేవియో..ఇలా మా టెక్నీషియన్స్ అందరూ సినిమాను ఎంతో క్రియేటివ్‌గా తీర్చిదిద్దారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌కు మా చిత్రాన్ని పంపించాలని ప్రయత్నించాం. అయితే ముందు మన ఆడియెన్స్‌కు రీచ్ చేస్తే బాగుంటుంది అనిపించింది. ప్రొడ్యూసర్ ఎస్ కేన్ గారు, డైరెక్టర్ మారుతి ద్వారా "ఘటికాచలం సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కు వస్తుండటం సంతోషంగాఉంది. 'ఘటికాచలం సినిమాను ప్రేక్షకులు తప్ప కుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం అన్నారు.

హీరో నిఖిల్ దేవాదుల మాట్లాడుతూ నేను చైల్డ్ ఆర్టిస్టుగా 70 సినిమాల వరకు చేశాను. ఇది హీరోగా నా మొదటి మూవీ.ఈ క్యారెక్టర్ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. మా మూవీ టీజర్‌ను లైక్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. "ఘటికాచలం సినిమాను ఈ నెల 31న థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లా డుతూ "ఘటికాచలం సినిమాను మారుతి చూసి బాగుందని చెబితే నేనూ చూశాను. ఈ సినిమాకు ప్రొడ్యూసర్ రాజు గారు మంచి స్టోరీ ఇచ్చారు. 31న "ఘటికా చలం థియేటర్స్ లోకివస్తోంది. అన్నారు.

## 'థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది: కమల్

**ఈ సంవత్సరం** భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'థగ్ లైఫ్' ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్



నేషనల్ వైడ్‌గా సెన్‌సేషన్ క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు.

మీడియా మీట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ, ఒక దర్శకుడిగా మణిరత్నం 'నాయకుడు' సినిమాతో ఎలా అయితే అందరినీ సర్ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్‌తో కూడ ఆయన ఆడియన్స్‌ని సర్ప్రైజ్ చేయబోతున్నారు.నేను మణిరత్నం సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ ఆల్రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం.ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం అన్నారు.

డైరెక్టర్ మణిరత్నం మాట్లాడుతూ, కమలహాసన్‌తో ఫస్ట్ టైం కలిసి నాయకుడు సినిమా చేశాను. మౌనరాగం సినిమా పూర్తయిన తర్వాత నిర్మాత ముక్తా శ్రీనివాసన్ వచ్చి ఒక క్యాసెట్ చేతిలో పెట్టారు. అది ఒక హిందీ సినిమా. ఆ సినిమాని తమిళ్లో చేయాలని చెప్పారు. నాకు రీమేక్ చేసే ఉద్దేశంలేదు. అయితే ఇదే మాట కమలహాసన్ గారితో చెప్పమన్నారు. నేను వెళ్లి ఆయనకు అదే చెప్పాను. అయితే నువ్వేం చేయాలనుకుంటున్నావో ఆ సినిమా చేద్దామన్న అని చెప్పారు. అలా నాయకుడు సినిమా వచ్చింది. ఈ సినిమా కూడా అలానే జరిగింది. కాల్ చేసి ఇద్దరం కలిసి ఒక సినిమా చేద్దామని చెప్పారు. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది అన్నారు.

హీరో శింబు మాట్లాడుతూ, తెలుగు ఆడియన్స్ నాకు చాలా స్పెషల్. నా బిగినింగ్ కెరియర్లో మన్మథ సినిమాకి తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ మర్చిపోలేను. ఒజి సాంగ్ కూడా త్వరలో రాబోతుంది.థాంక్యూ సోమచ్ మణిరత్నం ఆయన క్రమ శిక్షణ, టైమింగ్ అద్భుతం. కమల్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్ అన్నారు. సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ, ద బెస్ట్‌టాలెంట్ కలిసి ఒక సినిమాతో మీ ముందుకు వస్తున్నారు. ప్రేక్షకుల మీద చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. ఆడియన్స్ కూడా అంత గొప్పగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. సినిమాలో అందరూ అదరగొట్టేసారు. ఈ సినిమా కోసం మీలానే జూన్ ఫిఫ్త్ కోసం ఒక ఆడియన్ లాగా ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ త్రిష మాట్లాడుతూ, నాకు హైదరాబాద్ సెకండ్ హోమ్ ఇక్కడికి ఎప్పుడువచ్చినా చాలా ఆనందంగా ఉంటుంది. మణిరత్నం, కమలహాసన్‌తో కలిసి వర్క్ చేసే అవకాశంరావడం గొప్పఅదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది అన్నారు.

## 'ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జూన్‌లో ప్రారంభం

**మోస్ట్ సక్సెస్ ఫుల్** కాంబినేషన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్ జూన్ నుంచి రెగ్యులర్ షూట్ ప్రారంభం కానుంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది కంప్లీట్ రీలోడెడ్, రీ ఇమాజిన్డ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి కమర్షియల్ మాస్ అవతార్‌లో అలరించబోతున్నారు. ఇది



అభిమానులకే కాదు, యావత్ ప్రేక్షకులకు హైఓక్టేన్ కథనంతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆశుతోష్ రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నాగ మహేశ్, టెంపర్ వంశీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు, యంగ్ డైనమైట్ ఉజ్వల్ కుల్కర్ణి ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫ్ చేస్తున్నారు.

## 'వార్ 2' టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే ఎంతో ఆనందంగా ఉంది: ఎన్టీఆర్

**మ్యాన్ ఆఫ్ మాసెస్** ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన 'వార్ 2 టీజర్‌కు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. 'వార్ 2 స్పై యూనివర్స్ ఫ్రాంచైజ్‌లో రానున్న 'వార్ 2 ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్‌గా మారింది. 'వార్ 2 టీజర్ మీద ప్రేక్షకులు కురిపిస్తున్న ప్రేమకు ఎన్టీఆర్ ఉప్పొంగిపోయారు.

ఈ మేరకు ఎన్టీఆర్ స్పందిస్తూ ప్రజల నుండి వస్తున్న ప్రేమ, ప్రశంసలను చూస్తుంటే నేను నటుడిని అయినందుకు చాలా సంతోషంగా అనిపిస్తోంది. మీరు చూపించే ఈ ప్రేమ నాకు చాలావిలువైనది. 'వార్ 2 మీద మీరు చూపిస్తున్న ప్రేమకు థాంక్స్. వైఆర్‌ఎఫ్ స్పై యూని వర్స్ చిత్రంలో నన్ను పూర్తిగా కొత్తగా చూపించారు. ఈ మూవీ కోసం మేం అంతా కూడా ఎంతో సరదాగా కలిసి పని



చేశాం. దేశంలోని ప్రతి మూల నుంచి వస్తున్న ప్రేమను చూసి నేను ఉప్పొంగిపోయాను. ఈ పాత్ర నాకు చాలా ప్రత్యేకమైనది. 'వార్ 2 కోసం ఇంతలా ఎదురు చూస్తున్నారు.. థియేటర్లో మీ స్పందన చూడటం నాకు మరింత ఆనందంగా, ఉత్సాహంగా ఉంటుంది. వైఆర్‌ఎఫ్ యూనివర్స్ ఎల్లప్పుడూ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తుంది. వైఆర్‌ఎఫ్ యూనివర్స్ బాక్సాఫీస్ బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తుంది. మా 'వార్ 2 ఒక్క టీజర్‌తోనే ఇంతటి ప్రభావం చూపించడం, ఆడియెన్స్‌పై ముద్ర వేయడం చూసి నేను నిజంగా సంతోషంగా ఉన్నాను. ఆగస్టు 14 నుండి థియేటర్లలో అభిమానుల సందడి చూసేందుకు నేను ఎంతగానో ఎదురు చూస్తున్నాను అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన 'వార్ 2 లో కియారా అద్వానీ కథానాయిక.

## 'థాంక్యూ డియర్ ఫస్ట్ లుక్ లాంచ్!

**టాలీవుడ్‌లో యువ కథానాయకుడు** ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్ చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్ తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్



లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లైన్ నిర్మాత పుణీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం యువతని కచ్చితంగా ఆకట్టుకొని విజయవంత మవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'పెద్ది హైదరాబాద్ షెడ్యూల్ ప్రారంభం

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్** హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్న పెద్ది, లెన్తీ క్రూషియల్ షెడ్యూల్ హైదరాబాద్‌లోని మ్యాసీవ్ విలేజ్ సెట్‌లో ప్రారంభమోతోంది.

'పెద్ది లోని రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్, మూలకథను ప్రతిబింబించేలా, ప్రేక్షకులకు ఓ ప్రత్యేక అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో టీం అద్భుతమైన వర్క్ చేస్తోంది. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా నేతృత్వంలో మ్యాసీవ్ విలేజ్ సెట్ ని నిర్మించారు. ఇక్కడ భారీ యాక్షన్ సీక్వెన్స్, టాకీ పోర్షన్ ని చిత్రీకరించనున్నారు. ఇప్పటికే 30 షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ప్రారంభమైన ఈ షెడ్యూల్ ద్వారా సినిమా ఓ కీలక దశను చేరుకోనుంది. 'ఉప్పెన్న విజయం తర్వాత బుచ్చిబాబు సానా మరింత ప్రెస్టిజియస్ గా, ప్రతి విభాగాన్ని చాలా కేర్ తీసుకుంటూ గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ రస్టిక్ అండ్ రగ్గడ్ లుక్ లో కనిపించనున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.






## 'విశ్వంభర్ణ ఎపిక్ బుక్ లాంచ్


**మెగాస్టార్ చిరంజీవి** మోస్ట్ అవైటెడ్ సోషియోఫాంటసీ మూవీ 'విశ్వంభర్ణ ఇప్పటికే నేషనల్ లెవల్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేసింది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్, ఇతర ప్రమోషనల్ మేటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మెగామాస్ ఇప్పుడు సరిహద్దులు దాటి గ్లోబల్‌గా మారింది. నిర్మాత విక్రమ్‌రెడ్డి విశ్వంభరను అంతర్జాతీయ వేదిక అయిన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు తీసుకెళ్లారు. అక్కడ విశ్వంభర ఎక్స్‌క్లూజివ్ బుక్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ఆయన సినిమా కథ, భారతీయ పురాణాల ప్రాధాన్యత, బుక్ విశేషాలు గురించి వివరించారు. అలాగే సినిమా స్థాయి, విఎఫ్‌ఎక్స్ స్టూడియోల సహకారం గురించి కూడా చెప్పారు. టాప్ హాలీవుడ్ స్టూడియోల భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్,పనులు ఇప్పటికే 90 పూర్తయ్యాయి. మిగతా పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు పూర్తయ్యాక, మేకర్స్ సినిమా విడుదల తేదీని భారీ ప్రమోషన్‌లతో ప్రకటించనున్నారు. అయితే అనేది ఇప్పుడు అందరి మనసుల్లో మెదులుతున్న ప్రశ్న. ఈ చిత్రంలో త్రిషాకృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, ఆశికారంగనాథ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కునాల్‌కపూర్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నాడు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించగా, పాటలు అద్భుతంగా వచ్చాయి.

## 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే షూటింగ్ ప్రారంభం

**యంగ్ టాలెంటెడ్ హీరో** కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్ అనగనగా ఫేమ్ కాజల్‌చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి, రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (కెఎన్‌ఆర్), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామా నాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా, హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్‌కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. అనంతరం దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూ, ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్ గానూ ఈ చిత్రం



ఉంటుంది. 1980లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కార్తిక్ రాజు, కాజల్ చౌదరితో ఈ సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. మానిర్మాత గాలి కృష్ణ సహకారం ఎప్పటికీ మర్చి పోలేను. ఈరోజు మాకోసం వచ్చిన సురేష్ బాబు, తమ్మారెడ్డి, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, చైతన్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఇది వరకు దర్శకుడు రాజా దుస్సా హన్సికతో 105 మినిట్స్ అనే ఓ ప్రయోగాత్మక చిత్రాన్ని తీసి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. హీరో కార్తిక్ రాజు మాట్లాడుతూ,80వ దశకంలో జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. కాజల్ చౌదరి ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఆమెతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కథను నాకు ఇచ్చిన మా దర్శకుడు రాజా దుస్సా, నిర్మాత గాలి కృష్ణకి థాంక్స్. ముమ్ముందు మా సినిమా నుంచి మరిన్ని అప్డేట్‌లు వస్తాయని అన్నారు. కాజల్‌చౌదరి మాట్లాడుతూ,ఈ చిత్రంలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. కథ చాలా బాగుంటుంది. ఇదొక యూనిక్ స్టోరీ. మంచి టీంతో పని చేస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం నా మీద ఎంతో ప్రేమనుకురిపిస్తున్నారు. ఈచిత్రంతోనూ నన్ను ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.

24-5pg10.qxd:24-5pg10.qxd 1/1/02 6:07 AM Page 1



# ఐపిఎల్‌లో అత్యధికంగా.. చెన్నై, ముంబైకే టైటిల్స్

## ప్లే ఆఫ్స్‌కు 12 సార్లు సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18కి సంబంధించి లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఐపీఎల్ సీజన్లలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో





గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా ఐపీఎల్ 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టుగా ముంబై ఇండియన్స్ గుర్తింపు తెచ్చుకుంది. 10 సార్లు ప్లే ఆఫ్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

# కొరియా ఓపెన్‌లో మెరిసిన సంధు

**న్యూఢిల్లీ:** కోలోన్ కొరియా ఓపెన్‌లో కఠినమైన పోటీ మధ్య యువరాజ్ సంధు మెరిశాడు. ఆసియా టూర్‌లో భాగంగా కోలోన్ కొరియా ఓపెన్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయుడిగా యువరాజ్ సంధు నిలిచాడు. సంధు 2వ ఓవర్ 73తో ముగించి 48వ స్థానంలో నిలిచాడు. కొరియాకు చెందిన యుజున్ జంగ్ సవాలుతో కూడిన మొదటి రౌండ్‌ను నడిపించాడు.

సంధు 10వ హోల్ నుండి ఆట ప్రారంభించి, బర్డీతో ఓపెనింగ్ చేశాడు, మరో రెండు బర్డీలు మరియు రెండు బోగీలను సాధించి మొదటి తొమ్మిదిలో వన్ అండర్‌గా నిలిచాడు. అయితే, వెనుక తొమ్మిదిలో మూడు బోగీలను పడగొట్టడం వలన అతని స్కోరు 73కి చేరుకుంది. ఇక ఇంతలో, జీవ్ మిల్కా సింగ్ మరియు ఎస్ఎస్‌పి చౌరాసియా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సింగ్ 6 ఓవర్లలో 77 పరుగులు చేసి 110వ స్థానంలో నిలిచాడు, చౌరాసియా 10 ఓవర్లలో 81 పరుగులు చేసి 137వ స్థానంలో నిలిచింది.






## జూ. ప్రపంచ కప్ షూటింగ్‌లో
# కనక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ ఖాతాలో తొలి బంగారు పతకం చేరింది. భారత్ షూటర్ కనక్ పసిడి పతకంతో మెరిసింది. జర్మనీలోని సుహ్ల్‌లో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ కప్‌లో భాగంగా శుక్రవారం షూటర్ కనక్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత కనక్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో 239 పాయింట్లు సాధించి పసుపు లోహాన్ని కైవసం చేసుకుంది. ఆమె రెండుసార్లు ఒలింపియన్ మరియు ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్ అయిన మోల్డోవాకు చెందిన అన్నా దుల్సేను 1.7 పాయింట్ల తేడాతో అధిగమించింది. చైనీస్ తైపీకి చెందిన చెన్ యెన్‌చింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అదే సమయంలో, మరో భారత షూటర్ ప్రాచి ఐదవ స్థానంలో నిలిచింది. ఇతర ఈవెంట్లలో, భారత్‌కే చెందిన వంశిక తివారీ, యశస్వి రాథోడ్ మరియు మోహికా సిసోడియా వరుసగా 15వ, 19వ, 28వ స్థానాల్లో నిలిచారు. పురుషుల స్కీట్ విభా గంలో, హర్మెహర్ సింగ్ లల్లీ తృటిలో ఫైనల్స్‌కు దూరమ య్యాడు. 117 పాయింట్లతో క్వాలిఫయర్స్‌లో ఏడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు అడ్రియన్ కర్మాకర్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రజతంతో భారత్ పతక ఖాతాను తెరిచింది. స్కీట్ షూటర్ రైజా ధిల్లాన్ అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకాన్ని సాధించింది. 21ఏళ్ల ధిల్లాన్ ఫైనల్స్‌లో తన 60 షాట్‌లలో 51 షాట్‌లను బద్దలుకొట్టింది, అలాగే 53షాట్‌లతో స్వర్ణం సాధించిన గ్రేట్ బ్రిటన్‌కు చెందిన ఫోబ్ బోడ్లీస్కాట్ తర్వాత రెండవ స్థానంలోనిలిచింది. ఈ ఈవెంట్‌లో ప్రస్తుత స్టాండింగ్స్ ప్రకారం భారత్ మొత్తం మూడు పతకాలతో ముందంజలో ఉంది.

# చెలరేగిన ఇంగ్లాండ్

## జింబాబ్వేపై 498 పరుగుల భారీ స్కోర్



**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. నాటింగ్ హామ్ వేదికగా ట్రెంట్ బ్రిడ్జ్ లో ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజే భారీ స్కోర్ చేయడం విశేషం. పసికూన జింబాబ్వేపై ఇంగ్లాండ్ ప్రతాపం చూపించారు. ఆడుతుంది టెస్ట్ అయినప్పటికీ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థికి చుక్కలు చూపించారు. దీంతో తొలి రోజే ఇంగ్లాండ్ 88 ఓవర్లలో 498 పరుగుల భారీ స్కోర్ చేయడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్ కు ఏకంగా 231 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని మాధవీర విడగొట్టాడు. హిట్టింగ్ తో 134 బంతుల్లోనే 140 పరుగులు చేసిన బెన్ డకెట్ ఔటయ్యాడు. ఈ దశలో క్రాలీ, ఓలీ పోప్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు వీరిద్దరూ 137 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. ఈ క్రమంలో సెంచరీ చేసిన క్రాలీ 124 పరుగుల వద్ద సికిందర్ రాజా బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. ఆ తర్వాత పోప్, రూట్ కలిసి మరో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. రూట్ 34 పరుగులు చేసి ఔటైనా పోప్ 170 పరుగులు చేసి జెయంగా నిలిచాడు. టాపార్డర్ లో ముగ్గురు సెంచరీలతో అదరగొట్టడంతో తొలి రోజు అట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. క్రీజ్ లో పోప్ (169), హ్యారీ బ్రూక్ (9) ఉన్నారు. జింబాబ్వే బౌలర్లలో మధవీర,సికిందర్ రాజా, ముజరభని తలో వికెట్ పడగొట్టారు.

# యూరప్‌లో జూన్ 7 నుండి హాకీ లీగ్

## భారత్ పురుషుల జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ హాకీ ప్రొ లీగ్‌కు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జూన్ 7వ తేదీ నుండి యూరప్‌లోని అమ్‌స్టెల్‌వీన్, నెదర్లాండ్స్, అంట్వెర్ప్, బెల్జియంలో భారత్ పురుషుల హాకీ జట్టు పర్యటించనుంది. 7, 9వ తేదీల్లో నెదర్లాండ్స్‌తోను, 11, 12 తేదీల్లో అర్జెంటీనాతో భారత్ జట్టు తలపడనుంది. తదుపరి 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియాతోను, 21, 22 తేదీల్లో బెల్జియంతో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నేపథ్యంలో 24 మందితో కూడిన భారత్ జట్టును భారత్ హాకీ సమాఖ్య ప్రకటించింది. అనుభవజ్ఞులు, యువ ప్లేయర్లతో భారత్ హాకీ జట్టును సమతూకంగా ఏర్పాటు చేశారు. హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో ప్రతీ పాయింట్




కీలకం కావడంతో అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించేందుకు పట్టుదలతో జట్టును నిర్మించింది. ఇక భారత్ పురుషుల హాకీ జట్టులో గోల్ కీపర్స్‌గా కృషన్ బహదూర్ పాఠక్, సూరజ్, డిఫెండర్లుగా సుమిత్, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సంగ్, నీలమ్ సంజీవ్, హర్మన్ ప్రీత్ సింగ్, జర్మన్ ప్రీత్ సింగ్, సంజయ్, యశ్ దీప్ సివాచ్, మిడ్ ఫిల్డర్లుగా రాజ్‌కుమార్ షాల్, నీలకంఠ శర్మ, హార్తిక సింగ్, రాజిందర్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రాద్, శంషేర్ సింగ్, ఫార్వర్డ్స్‌గా గుర్జాంత్ సింగ్, అభిషేక్, శైలానంద్ లక్రా, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్ ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్ ఉన్నారు.

# వాణిజ్యం

# స్టాక్స్ వర్సెస్ బాండ్లు..

**ముంబై, మే 23:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది కాస్త రిస్క్‌తో కూడిన వ్యవహారం అయినప్పటికీ, అధ్యయనం అదేవిధంగా మార్కెట్ పట్ల అవగాహన పెంచుకొని, నిపుణుల సలహాలు పాటిస్తూ ముందుకు వెళితే దీర్ఘకాలికంగా మంచి రిటర్న్ పొందే అవకాశం ఉంటుంది. అయితే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు అనేవి రిస్క్ వ్యవహారం అని చెప్పవచ్చు. ముఖ్యంగా అంతర్జాతీయ జాతీయ పరిణామాలు వీటిని ప్రభావితం చేస్తూ ఉంటాయి. దీంతో పాటు స్టాక్ మార్కెట్‌కు బదులుగా బాండ్ మార్కెట్ కూడా ఉంటుంది. వీటిని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థలు కూడా విడుదల చేస్తూ ఉంటాయి. ఈ బాండ్ల విలువ అనేది ఆ సంస్థల పెర్ఫార్మన్స్‌ను బట్టి ఉంటుంది. ఇండియన్ బాండ్ మార్కెట్లో కూడా కనిపిస్తోంది. కార్పొరేట్ బాండ్ మార్కెట్ 2.69 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని అధిగమించింది. ముఖ్యంగా సెబి రూల్స్ మార్చడంలో ఈ సారి బాండ్ మార్కెట్లో చక్కటి పెర్ఫార్మెన్స్ కనిపిస్తోంది. ముఖ్యంగా కార్పొరేట్ బాండ్ల ఫేస్ వాల్యూను రూ.10 లక్షల నుంచి రూ.10వేలకి తగ్గించడం ద్వారా చిన్న పెట్టుబడి దారులు కూడా బాండ్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం సులభంగా మారింది. మరోవైపు గ్లోబల్ బాండ్ ఇండెక్స్‌లో భారత్ ఎంట్రీ ఇవ్వడం జెపిమోర్గాన్, బ్లూమ్‌బర్గ్, ఎఫ్‌టిఎస్ఇ రుసేల్ వంటి గ్లోబల్ ఇండెక్స్‌లలో భారత్ బాండ్ మార్కెట్లో విదేశీ పెట్టుబడుల పెద్ద ఎత్తున రావడం ప్రారంభించాయి. అయితే ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించినట్లయితే మాత్రం బాండ్లపై వడ్డీ ధర తగ్గుతుంది. తద్వారా తక్కువ ఆదాయం లభిస్తుంది. ఆదాయాన్ని బట్టి బేరీజు వేసుకున్నట్లయితే బాండ్లు స్థిరమైన ఆదాయం అందిస్తాయి. ఎఎ రేటింగ్ ఉన్న బాండ్లు ఏడు నుంచి ఎనిమిది శాతం రాబడి అందిస్తాయి. అదే స్టాక్ మార్కెట్లో అయితే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అధిక రాబడి కూడా లభించే అవకాశం ఉంటుంది. సాధారణంగా బాండ్లు మూడు రకాలుగా ఉంటాయి. షార్ట్ టెర్మ్: వీటిలో ప్రధానంగా ఎఎ షార్ట్ టెర్మ్ బాండ్లు ముఖ్యమైనవి. అలాగే రెండోది మిడ్ టెర్మ్: బాండ్లు, స్టాక్స్ మిక్స్ అయి ఉంటాయి. లాంగ్ టెర్మ్ 7 సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం ఉంటాయి.




# ఈ యేడాదిలో అత్యధిక స్కూటర్ విక్రయాలు ఇవే..

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీవీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ 'ఇవి' ఔట్‌లుక్2025లో తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచ వ్యాప్తంగా త్రీవీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీ ణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహ నాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీవీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ వీలర్ అమ్మ కాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారత దేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికిపైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి. 2024లోవిద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57శాతం వాటాను కలిగిఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడుశాతం ఎక్కువ. కొత్తపిఎంఇ- డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈపెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈపథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది. చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024లో ఈ వాహనాల ప్రపంచఅమ్మకాలలో 80 శాతంవాటాను కలిగి ఉన్నాయని ఐఇఎ తెలిపింది.



# ఇపిఎఫ్‌ఒలో అమలైన ఐదు కీలక మార్పులు

**ముంబై, మే 23:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అను కూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం. ఇప్పుడు ఇపిఎఫ్‌ఒలో మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017కి ముందుగేతివి సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది. గతంలోఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి ఇపిఎఫ్‌ఒ దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరంఉండదు. మీ యుఎఎన్ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది. జనవరి 1, 2025 నుండి ఇపిఎఫ్‌ఒ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ఎన్‌పిసిఐ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌ని ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త పిపిఓని యుఎఎన్‌తో లింక్ చేయడం తప్పనిసరి. అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ఇపిఎఫ్‌ఒ స్పష్టంచేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగిజీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా ఇపిఎఫ్‌ఒ నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈనియమం పెన్షన్‌మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది. జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ (జెడి) ప్రక్రియను సులభతరం చేయడానికి ఇపిఎఫ్‌ఒ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది.




# టాటా ఏస్ వాహనాల కోసం ప్రత్యేక కిట్

**ముంబై, మే 23:** ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంత యువత కొంత మంది వస్తు రవాణాకు అనుగుణంగా ఉండే టాటా ఏస్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారికి టాటా ఏస్ నిర్వహణ ఖర్చు ముఖ్యంగా డీజిల్ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ ఖర్చును తగ్గించుకునేలా ఓ కంపెనీ 'ఇవి' కిట్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ ఐసీఈ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి రూపొందించిన రెట్రోఫిట్ కిట్‌ను సన్ మొబిలిటీ బ్లూవీల్ భాగస్వామ్యంతో విడుదల చేసింది. ఈ కొత్త ఈవీల భారీ ధర లేకుండా ఫ్లీట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడాన్ని సులభతరం చేస్తుందని ఆ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. సన్ మొబిలిటీకు సంబంధించిన బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని సమగ్రపరచడం ద్వారా ఈ కిట్లు టాటా ఏస్ వాహనాలను మార్చుకోదగిన బ్యాటరీలతో ఎలక్ట్రిక్ యూనిట్లుగా పనిచేయడానికి వీలు కల్పిస్తాయి. తద్వారా గణనీయమైన ఖర్చు ఆదాతో పాటు కార్యాచరణ ప్రయోజనాలను పొందవచ్చు. రెట్రోఫిట్ కిట్లు మొదట ఎన్‌సీఆర్ ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. 'ఇవి' రెట్రోఫిట్టింగ్ అంటే పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్‌జీ వాహనాన్ని ఎలక్ట్రిక్ వాహనంగా మార్చే ప్రక్రియ. అంతర్గత దహన యంత్రాన్ని ఎలక్ట్రిక్ మోటారుతో భర్తీ చేసి బ్యాటరీ ప్యాక్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ మార్పిడిలో వాహన అసలు నిర్మాణం, డిజైన్‌ను అలానే ఉంచుతూ మోటారు, బ్యాటరీ, తరచుగా కొత్త నియంత్రణ వ్యవస్థ వంటి కొత్త భాగాలను అమరుస్తారు. ఈ విధానం బ్రాండ్‌న్యూ 'ఇవి'ని కొనుగోలు చేయకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడానికి ఖర్చుతో కూడుకున్న మార్గాన్ని అందిస్తుంది. సీఎన్‌జీ వాహనాల నుండి మారుతున్న ఫ్లీట్ ఆపరేటర్లు నెలవారీ ఖర్చులో దాదాపు 30 శాతం తగ్గింపును ఆశించవచ్చు. డీజిల్ నుండి మారుతున్న వారు 40 శాతం వరకు ఆదా పొందుతారు. ఈ మార్పిడి ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా ఇప్పటికే ఉన్న వాహనాల జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చు. కొత్త రెట్రోఫిట్ సొల్యూషన్ ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వైపు ప్రభుత్వ ప్రోత్సాహానికి అనుగుణంగా ఉంటుంది. బ్రాండ్‌న్యూ వాహనాల్లో పెట్టుబడి పెట్టకుండా నియంత్రణ ప్రమాణాలను పాటించడానికి టాటా ఏస్ వాహనదారులకు ఆచరణాత్మక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.



# ఎగుమతుల్లో భారత్ భేష్

**ముంబై, మే 23:** ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్ ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తిసంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.




మేక్ ఇన్ ఇండియా సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్‌ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.